# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

★★★★★

శనివారము, 26 ఆగస్టు, 2000

వాల్యూం –V నంబరు –6

శకసంవత్సరము – 1922, భాద్రం – 4

SATURDAY, THE 26th AUGUST, 2000

VOL -V, NO. -6

4 - BHADRA, 1922 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT

PUBLIC GARDENS

HYDERABAD

500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( మూడవ సమావేశము ః పన్నెండవ రోజు )

శనివారము, 26 ఆగష్టు, 2000

సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
4. 2000 – 2001 సం .నకు వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) గ్రాంట్ల కొరకు అభ్యర్థన
5. ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

రాష్ట్రంలో వరద పరిస్థితి గురించి

--------

## సభా కార్యక్రమము

డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్):- మేడమ్ స్పీకర్, ఈరోజు మన రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి మీద సభలో చర్చిస్తే బాగుంటుందని నా అభిప్రాయం . ఎందుకంటే ఈ ఫ్లడ్స్ వల్ల కోట్లాది రూపాయల నష్టం జరిగింది. వందల మంది చనిపోయారు. చాలామంది నిరాశ్రయులైనారు . వారికోసం సహాయక చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. కావున ఈరోజు క్వశ్చన్ అవర్‌ను క్యాన్సిల్ చేసి ఈ ప్రస్తుత సమస్య మీద మనం చర్చిస్తే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దాంట్లో యథార్థం వుంది. ఫ్లడ్స్ మీద మొన్ననే డిస్‌కషన్ చేయడం జరిగింది. ఇప్పటికే చాలా క్వశ్చన్స్ పోస్టుపోన్ అయ్యాయి . చాలామంది మినిష్టర్స్‌కూడా రిలీఫ్ మెజర్స్ టేకప్ చేసే పనిలో వున్నారు. ఈరోజు మనకు మూడు, నాలుగు క్వశ్చన్స్ మాత్రమే ఉన్నాయి, అవి అయిపోయిన తర్వాత గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ప్రస్తుత సమస్య మీద డిస్‌కషన్‌ను టేకప్ చేయవచ్చు.

MADAM SPEAKER:- Let us finish these four Questions.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ఎన్. హెచ్. ఎఫ్.డి.సి. ద్వారా వికలాంగుల రుణాల మంజూరు

ప్రశ్న నెం . 101 (1068)

సర్వశ్రీ జి.బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి), గద్దె బాబూరావు(చీపురుపల్లి), ఎస్ .చంద్రమోహన్‌రెడ్డి(సర్వేపల్లి), కె.కోటేశ్వరరావు(మధిర), సి.ముత్యంరెడ్డి(దొమ్మాట), పి.రఘునాథరెడ్డి(నల్లమడ) రాథోడ్ రమేష్ (ఖానాపూర్)మరియు శ్రీమతి పి .వరలక్ష్మి (విశాఖపట్నం-2)

గౌరవనీయులైన గిరిజన సంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) వికలాంగులకు మద్దతు నిచ్చి, వాటిలో స్వయం ఉపాధిని ప్రోత్సహించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ వికలాంగుల ఆర్థిక సహాయ అభివృద్ధి సంస్థ(ఎన్.హెచ్.ఎఫ్.డి.సి.) నుండి వికలాంగులైన వేలాది మంది స్త్రీ, పురుషులు వారి వారి సొంత వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకోవడం కోసం వారికి రుణాలు మంజూరు చేయని మాట నిజమేనా?

బి) అన్ని ఋణ దరఖాస్తులను మూడు మాసాల లోపల పరిష్కరించాల్సి ఉంటుందన్న మాట కూడా నిజమేనా?

సి) అయితే, వారు సొంత వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకోవడం కోసం ఋణాలను మంజూరు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**గిరిజన సంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి(శ్రీమతి ఎం .మణికుమారి):**

ఎ) అది వాస్తవం కాదు. రూ.1,61,02,145 లు విలువ చేసే జాతీయ వికలాంగుల ఆర్థిక సహాయ అభివృద్ధి సంస్థ ఋణాలను ఇంతవరకు దాదాపు 183 మంది లబ్ధిదారులకు మంజూరు చేయడమయింది. ఈ రుణం దేశంలోనే అధికమైనది.

బి) ఇది కూడా వాస్తవం కాదండీ . జాతీయ వికలాంగుల ఆర్థిక సహాయ, అభివృద్ధి సంస్థ(ఎన్.హెచ్.ఎఫ్.డి.సి.) మార్గదర్శక సూత్రాల ప్రకారం, జిల్లా కార్యాలయాల నుండి అందిన దరఖాస్తులను పరిష్కరించడం కోసం ఎటువంటి గడువును నిర్ణయించడం జరుగలేదు.

సి) ఇంతవరకు 3872 దరఖాస్తులు అందాయి. వీటిలో నుండి 3050 దరఖాస్తులను సి.ఎల్.ఎస్.సి., ఎస్.ఎల్.ఎస్.సి.(రాష్ట్రస్థాయి స్క్రీనింగు కమిటి) ముందు ఉంచడమైంది. ఆ కమిటీలు 2327 దరఖాస్తులను కొత్త ఢిల్లీలోని జాతీయ వికలాంగుల ఆర్థిక సహాయ అభివృద్ధి సంస్థకు సిఫారసు చేశాయి.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి:- మేడమ్ స్పీకర్, రాష్ట్రంలో లక్షలాది మంది వికలాంగుల సరైన ఆదరణ లేక కష్టాలపాలవుతున్నారనే విషయం మీదృష్టిలో వుందా? గత 8 నెలలుగా వికలాంగులకు ఇవ్వవలసిన నెలవారీ పెన్షన్లు ఇప్పటికీ కూడా ఇవ్వని విషయం మీ దృష్టికి వచ్చిందా? ఈ పెన్షన్లు ఇవ్వడానికి ఎన్ని రోజుల్లో కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తారు? మూడు వేల మందికి తమరు ఋణాలు ఇచ్చామని చెబుతున్నారు, రాష్ట్రంలో లక్షలాది మంది వికలాంగులున్నారు, ఎలాంటి ఆదరణలేక, వారిని కనికరించే నాధుడే లేడు. ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలకు ఏవిధంగా ఫైనాన్స్ కమిషన్స్ వున్నాయో,

అదేవిధంగా వికలాంగులకు ఉన్నటువంటి సంస్థనే పటిష్ఠం చేసి, అదే పద్ధతిలో వారికి ఆర్థిక సహాయం చేయవలసిన అవసరం వుంది. వారికి సంబంధించిన పథకాలు సరిగా  అమలు కావడం లేదు.   జాతీయ వికలాంగుల ఆర్థిక సహాయ, అభివృద్ధి సంస్థ నుంచి మొదటిసారిగా 10శాతం మ్యాచింగ్ గ్రాంటు క్రింద విడుదల అయ్యే విధానం వాస్తవమా?    ఎన్ని రోజుల్లో కేంద్రం నుంచి నిధులు రాబట్టడానికి  చర్యలు తీసుకుంటారు?  దయచేసి మంత్రిగారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎం .మణికుమారి:–  రాష్ట్రంలో చాలామంది వికలాంగులకు పెన్షన్ రావడం లేదని, వారు కష్టాలు పడుతున్నారని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. కాని జన్మభూమిలో వచ్చినటువంటి దరఖాస్తులన్నింటినీ క్లియర్ చేయడం జరిగింది. ఎన్.హెచ్ .ఎఫ్ .డి .సి. లోన్లకు సంబంధించి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసి 183 మందికి ఇవ్వడం జరిగింది.  కొంతమంది సర్టిఫికేట్స్ గాని, లేక ఫోటోలు సబ్‌మిట్ చేయనందున వారికి ఇవ్వడం జరుగలేదు, వారు సర్టిఫికేట్స్, ఫోటోలు సబ్‌మిట్ చేసిన వెంటనే  వారికి కూడా ఋణాలు  ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.  ఇంతకుముందే కొన్ని దరఖాస్తులను క్లియర్ చేశాము, 2327 దరఖాస్తులను కొత్త ఢిల్లీలోని జాతీయ వికలాంగుల ఆర్థిక సహాయ, అభివృద్ధి సంస్థకు పంపించడం జరిగింది, వారు వచ్చే నెలలో వాటిని క్లియర్ చేసే అవకాశం వుంది.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి:–  ఆల్‌రెడీ శాంక్షన్  అయిన వారికి నెలసరి పెన్షన్ రావడం లేదు.   ఇటీవల జరిగిన జన్మభూమిలో, గత  జన్మభూమిలో కూడా దరఖాస్తులు ఇవ్వడం జరిగింది, దయచేసి వాటి గురించి చెప్పడం జరిగింది.

శ్రీమతి ఎం . మణికుమారి:–  అధ్యక్షా, వికలాంగుల పెన్షన్‌కు సంబంధించి పెండింగ్ ఏమీ లేదు, ఎప్పటికపుడు క్లియర్ చేయడం జరుగుతోంది.

శ్రీ గద్దె బాబూరావు:–  అధ్యక్షా, రాష్ట్రంలో వున్న వేలాది మంది వికలాంగుల సంక్షేమం కోసం జాతీయ వికలాంగుల ఆర్థిక సహాయం, అభివృద్ధి సంస్థనుంచి నిధుల రాబట్టే అవకాశం ఏమైనా వుందా?  ఆవిధంగా నిధులు రాబట్టడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారా?   మరొక విషయం ఏమంటే, రూ.10 కోట్లు రాష్ట్రప్రభుత్వం  కేపిటల్ షేర్ కింద ఇస్తే, రూ.200 కోట్లు జాతీయ వికలాంగుల ఆర్థిక సహాయం, అభివృద్ధి సంస్థ నుంచి వచ్చే అవకాశం వుందన్నారు, అది వాస్తవమా?  అవకాశం వుంటే మీరు ఆ దిశలో ప్రయత్నం చేస్తారా?

జన్మభూమిలోగాని, వాలంటరీగా గాని రాష్ట్రంలో ఎంతమంది వికలాంగులు ( స్త్రీలు గాని పురుషులు గాని) లోన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు, ఇంతవరకు ఎన్ని దరఖాస్తులను ఫైనలైజ్ చేశారు?  ఇపుడు పెండింగులో వున్న దరఖాస్తులను మూడు మాసాల్లో క్లియర్ చేస్తామని అంటున్నారు, అది వాస్తవమా?  ఋణ సహాయం చేసే కమిటీలలో  వికలాంగులను మెంబర్స్‌గా వేసే అవకాశం వుందా?  ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలకు ఏవిధంగా విధానాలున్నాయో, వాటిని వికలాంగులకు కూడా వర్తింపజేస్తారా?  ఋణాల మంజూరుకు సంబంధించి కొత్తగా ప్రతిపాదనలు ఏవైనా చేశారా?  చేస్తే అవి ఏమిటో దయచేసి మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎం .మణికుమారి:–  అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడిగారు.  3872 దరఖాస్తులు ఇప్పటివరకు మాకు అందాయి . వీటిలో 3050 దరఖాస్తులను మేము పరిశీలించి, అందులో 2327 దరఖాస్తులను కొత్త ఢిల్లీలోని జాతీయ వికలాంగుల ఆర్థిక సహాయం, అభివృద్ధి సంస్థకు పంపించడం జరిగింది, వాటిని త్వరలోనే క్లియర్  చేస్తారు .  వికలాంగులకు అన్ని రకాలుగా సహాయం చేసి, వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో

మాడిపార్టుమెంట్ ముందుకు పోతోంది. ప్రతి కార్యక్రమంలో కూడా వికలాంగులకు ప్రత్యేక స్థాయిని కల్పించాలనే ఉద్దేశ్యంతో మా డిపార్టుమెంటు కృషిచేస్తోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ గద్దె బాబూరావు:- అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్న మొదట్లోనే వుంది. జాతీయ వికలాంగుల ఆర్థిక సహాయం, అభివృద్ధి సంస్థ నుంచి ఈ వికలాంగులకు ఆర్థిక సహాయం చేయడానికి, లేదా వ్యాపారం చేయడానికి ఋణాలు మంజూరు చేసే అవకాశం వుందా? లేదా? అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రూ .10కోట్లు యిస్తే, జాతీయ వికలాంగుల ఆర్థిక సహాయం, అభివృద్ధి సంస్థ నుంచి రూ.200 కోట్లు వచ్చే అవకాశం వుందా? దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎం .మణికుమారి:- అధ్యక్షా, జాతీయ వికలాంగుల ఆర్థిక సహాయం, అభివృద్ధి సంస్థ నుంచి డబ్బు రావడమన్నది వాస్తవం . రూ.50 వేలు, రూ .25 వేలను కూడా రుణాల క్రింద ఇవ్వడం జరుగుతోంది. మార్జిన్ మనీ లక్ష రూపాయలవరకు కట్టే అవకాశం వుంటుంది. రూ.5 లక్షలు నుంచి రూ.10 లక్షల వరకు 5 శాతం మార్జిన్ మనీ, రూ.10 లక్షల నుంచి 25 లక్షల వరకు తీసుకున్నవారికి 10శాతం మార్జిన్ మనీ ఇవ్వడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్.చంద్రమోహన్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు సమాధానం చెబుతూ, మొత్తం పెండింగ్ అప్లికేషన్స్ మూడువేల పైచిలుకు వున్నాయని చెప్పారు. జిల్లాకు 150 మంది చొప్పున వికలాంగులు లోన్ల కోసం అప్లై చేసుకున్నట్లు అర్థం అవుతోంది.

ఉ. 8.40

అధ్యక్షా నేనేమి అడుగుతున్నానంటే, ఈ రాష్ట్రంలో అర్హులైన పేద వికలాంగులకు ఎంతమందికి సర్టిఫికెట్సు ఇచ్చారు. వారెంతమంది ఉన్నట్టు గుర్తించారు? కేంద్రప్రభుత్వం ఎంతమందికి రుణ సహాయం చేస్తుంది? రాష్ట్ర ప్రభుత్వం ఎంతమందికి రుణ సహాయం చేస్తుంది? ఇప్పటి వరకు ఎంతమందికి రుణ సహాయం అందించారు? వీరికి ఆర్‌టిసి బస్ పాస్‌లు ఇస్తున్నారు కదా. జన్మభూమిలో ధరఖాస్తులు పెట్టుకున్న వారందరికి బస్‌పాస్‌లు ఇచ్చారా? వాటిలో ఇంకా ఏమైనా పెండింగులో ఉన్నాయా? రాష్ట్ర ప్రభుత్వం వాటా ఇస్తే , కేంద్రప్రభుత్వం మిగతా డబ్బు ఎంత ఇస్తుంది?

శ్రీమతి ఎం. మణికుమారిః అధ్యక్షా, రాష్ట్రంలో సుమారు 45 లక్షల మంది వికలాంగులున్నారు. వారికి పూర్తి స్థాయిలో సహాయం చేయలేకపోయినా, పెన్షన్‌లు అందరికీ ఇవ్వడం జరుగుతుంది. బస్‌పాస్‌లు పెట్టుకున్న ప్రతి ఒక్కరికీ ఇవ్వడం జరుగుతుంది. యాభై శాతం వారు కడుతున్నారు. పెండింగులో ఉన్న వాటిలో సంవత్సరానికి 200 అప్లికేషన్సు మాత్రమే క్లియర్ చేయడం జరుగుతున్నదని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ కె. కోటేశ్వరరావుః మేడమ్ స్పీకర్, మంత్రిగారు మాట్లాడుతూ వికలాంగులకు ఇచ్చే రుణాల ద్వారా ప్రభుత్వం వారికి వ్యాపారం చేసుకునే సౌకర్యం కల్పిస్తున్నదని అన్నారు. వికలాంగులకు ప్రభుత్వం తరపున ఇచ్చిన రుణాలు మంజూరైన తరువాత, ప్రభుత్వం ఇచ్చే మార్జిన్ మనీ, సబ్సిడీ తీసుకున్న తరువాత దానికి కావలసిన రుణాల కోసం బ్యాంకుకు అప్రోచ్ అయినప్పుడు వారు త్రిప్పి పంపడం జరుగుతుంది. ఎందుకంటే, మీరు కిరాణా వ్యాపారం పెట్టుకుంటే వయబుల్ కాదని, మేము చెప్పే వ్యాపారం పెట్టుకుంటేనే రుణాలు ఇస్తామని బ్యాంకు వారు చెప్పడం జరుగుతుంది. అటువంటివి మీ దృష్టికి వచ్చాయా? అలాంటి సందర్భాలలో బ్యాంకర్సును మోటివేట్ చేసి, వారికి రుణాలు ఇప్పించడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీమతి ఎమ్. మణికుమారిః అటువంటి సమస్యలు ఉన్నమాట వాస్తవమే. అవి పూర్తి స్థాయిలో బ్యాంకుకు కావలసిన అప్లికేషన్సు , ఏవైనా ఇతర వివరాలు బ్యాంకులకు హామీ ఇవ్వడం జరుగుతుంది. లేని పక్షంలో వాటిని త్రిప్పి పంపడం జరుగుతుంది. అన్నీ సక్రమంగా ఉన్న వారికి త్రిప్పి పంపడం జరగడం లేదు.

శ్రీ రెడ్డి సత్యనారాయణ(మాడుగుల)ః అధ్యక్షా రాష్ట్రంలో ఎంతమంది వికలాంగులున్నారో సమగ్రమైన సర్వే జరిగిందా? వికలాంగులు సర్టిఫికెట్సు తెచ్చుకోవాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు. అందుకోసం సంబందిత డాక్టర్లను మండల్ హెడ్ క్వార్టర్సుకు పంపి సర్టిఫికెట్సు ఇవ్వటం జరుగుతుందా? లేదా వికలాంగులను సంబందిత హాస్పిటల్‌కు తీసుకువెళ్లి సర్టిఫికెట్సు ఇవ్వటం జరుగుతుందా? అందువల్ల చాలామంది వికలాంగులు సర్టిఫికెట్సు తెచ్చుకోలేక పోతున్నారు. దాని గురించి ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీమతి ఎమ్. మణికుమారిః అధ్యక్షా, వికలాంగులకు జన్మభూమి ద్వారా మెడికల్ క్యాంపులు పెట్టి ఎంపిక చేయడం జరుగుతుంది. వారికోసం ప్రత్యేకంగా చేయూత కార్యక్రమం పెట్టి అన్ని రకాల సదుపాయాలు అందే విధంగా ఏర్పాటు చేస్తున్నామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

మేడమ్ స్పీకర్ః 102 ( 607) వ ప్రశ్నను సభ్యుల కోరిక మేరకు పోస్ట్‌పోన్ చేయడమైనది.

## శిధిలావస్థలో వంతెనలు

ప్రశ్న నెంబరుః 103 (69)

సర్వశ్రీ కోడెల శివప్రసాదరావు(నర్సరావుపేట), పి.రఘునాధరెడ్డి, డి.నరేంద్రకుమార్(పొన్నూరు), శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి(ఆళ్లగడ్డ), సర్వశ్రీ ఎం .అనంతవర్మ(బాపట్ల), వై.వి.ఆంజనేయులు(సత్తెనపల్లి): గౌరవనీయులైన రోడ్లు , భవనాల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాం తెలియచేస్తారా?

ఎ.రాష్ట్రంలోని ముఖ్యమైన రహదారులపై గల పెక్కు వంతెనలు శిధిలావస్థలో ఉన్న విషయం వాస్తవమేనా?

బి. ఆ వంతెనలను పునర్నిర్మించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? ఆ వంతెనలు ఎప్పటికల్లా పూర్తి అవుతాయి?

**రోడ్లు భవనాల శాఖా మంత్రి (శ్రీ కె.విజయరామారావు )**

ఎ.అవునండీ. కొన్ని వంతెనలు శిధిలావస్థలో ఉన్నాయి.

బి. ఈ వంతెనల పునర్నిర్మాణాన్ని దశల వారీగా చేపట్టడమవుతుంది.

డా. కోడెల శివప్రసాదరావుః అధ్యక్షా, ఈ ప్రశ్న ముఖ్యమైనది. రాష్ట్రంలో తుఫాను, వరదల పరిస్థితి వల్ల ఈ ప్రశ్న ఇంకా ప్రాధాన్యతను సంతరించుకున్నది. మంత్రిగారు శిధిలావస్థలో ఉన్నాయని చెప్పారు. నేషనల్ హై-వేలో, రాష్ట్ర హై-వేలో ఎన్ని వంతెనలు శిధిలావస్థలో ఉన్నాయి? హై లెవెల్ ప్రాజెక్టు అలా ఉంచితే ఎలా? రాష్ట్రంలో చాలా కల్‌వర్ట్స్, కాజ్‌వేస్ కొన్ని దశాబ్దాల నాటివి శిధిలావస్థకు చేరుకున్నమాట నిజమేనా? వెంట్సులో, తూములలో చెత్త చేరి, పూడుకుపోయి, తూములలో నుండి

పోవలసిన నీరు ఓవర్ ఫ్లో అయి రవాణాకు అంతరాయం కలుగుతున్న మాట నిజమేనా? ఓవర్‌ఫ్లో అవుతున్నపుడు ప్రయాణికులు దాటాలని చూస్తున్నారు . అక్కడ ఎంత నీరు ఉందో తెలియక పోవడం వల్ల కొట్టుకుపోయిన సందర్భాలు చాలా ఉన్నాయి. చాలా మంది వరద ప్రవాహంలో కొట్టుకుపోతున్నారు. అక్కడ కొలబద్దలు లేకపోవడం వల్ల ఇలా జరుగుతుంది. అక్కడ కొలబద్దలు ఏర్పాటు చేస్తారా?ఈ కల్వర్ట్‌లకు రెయిలింగ్సు లేకపోవడం వల్ల వాగులోకి వెళుతున్నామని తెలియక, చాలా మంది కొట్టుకుపోయిన సందర్భాలు చాలా ఉన్నాయి. పోయిన రెయిలింగ్సును పెడతారా, లేదా? చాలా పట్టణాలలో తుఫాను, వరదల కారణంగా రోడ్లు అస్తవ్యస్తంగా అయ్యాయి. కల్‌వర్ట్సును దశలవారీగా చేస్తామంటే , అప్పటివరకు ప్రమాదం రాకుండా ఆగదు. జననష్టం జరుగకుండా వెంటనే చర్య తీసుకుంటారా? వాటిని బాగు చేయటం కాని, కొత్త నిర్మాణం కాని వెంటనే చేయాలి.

శ్రీ కె.విజయరామారావుః గౌరవ సభ్యులు మొత్తం ఎన్ని శిధిలావస్థలో ఉన్నాయి? ఎన్ని నారోగా ఉన్నాయని అడిగారు . నేషనల్ హై వేస్‌లో ఇప్పటి వరకు 32 చాలా వీక్‌గా, నారోగా ఉన్నాయి. అలాగే స్టేట్ హైవేస్‌లో 324 బ్రిడ్జిలు చాలా వీక్ బ్రిడ్జెస్‌గా మేజర్ డిస్ట్రిక్ట్స్‌లో గుర్తించడమైనది. స్టేట్ హైవేస్‌లో 75 ఉన్నాయి. మొత్తం కలిపి 399 అంటే సుమారు 400 వరకు వెడల్పు చేయడం కాని, రిపెయిర్ చేయడం కాని, మేజర్ రిపెయిర్స్ కాని, రీప్లేస్ చేయడం కాని ఉన్నాయి. వీటికి రు.164.29కోట్లు ఎస్టిమేట్సు తయారుచేయడం జరిగింది. ఈ ప్రాజెక్ట్సును దశల వారీగా ఎందుకన్నానంటే, పరిమితమైన వనరుల మూలంగా వాటిని తగు విధంగా మెయింటెయిన్ చేయడం కొరకు అలా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఉ.8.50

అంతేకాకుండా, ఈ 32 నేషనల్ హైవేస్‌లో వున్న వాటికి త్వరలోనే పూర్తి చేయడానికి శాంక్షన్ కూడా ఇవ్వడం జరిగింది . చాలా చోట్ల వేర్లు రావడం, చెట్లు మొలవడం , తూములు మూసుకుపోవడం దీని వల్ల కూడా నష్టం జరుగుతున్నది . వాటిని ఇన్‌స్పెక్టు చేయాల్సిన అవసరం వుంది దానికి సరైన ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది . సూపర్‌విజన్ కూడా సరిగా లేకపోవడం వల్ల అక్కడక్కడ ఇటువంటి అంతరాయం కలుగుతున్నది . ఇందుకు కఠినమైన చర్యలు తీసుకోవడం జరిగింది . అన్ని బ్రిడ్జిలకు కనపడడానికి , ఎడ్జ్‌లకు కలర్ గాని, ట్రాఫిక్ కలర్ వేయించడం జరుగుతుంది . మర్రి ఊడలు , రాగిచెట్లు వుండకుండా చూడడం జరుగుతుంది . శిథిలావస్థలో వుంటె రిపేర్ చేయడం జరుగుతుంది . ప్రతి బ్రిడ్జిని ఇన్‌స్పెక్టు చేసి ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతా వుంది . ఏదైనా ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా డైవర్షన్ ఏర్పాట్లు చేయాల్సి వుంటె చేస్తున్నాము . ఓవర్ ఫ్లో గురించి వారు చెప్పిన మాట వాస్తవం . దాటడానికి ప్రయత్నం చేసినప్పుడు ఎడ్జెస్ అక్కడ వున్నాయో తెలియక లారీలుగాని, కార్లు గాని పడిపోయే ఇన్‌స్టెన్సెస్ వున్నాయి . ప్రక్కన గేట్లు వుండాలి – కాని కొన్ని చోట్ల లేని మాట వాస్తవం . సైడ్స్ లేకపోవడం వల్ల కొన్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి . వీటికి కొలమానం పెట్టడం, బ్రిడ్జియొక్క స్ట్రెంత్ ఎంత? ఎప్పుడు కట్టింది? ఎంత లోడ్ తీసుకోవాలి, ఇవన్నీ తెలిసే విధంగా వుంచడం జరుగుతుంది . కనపడడానికి తగిన ఎడ్జెస్ కాని ఏర్పాటు చేయడం జరుగుతుంది . ఇపుడు ఉన్న బ్రిడ్జెస్‌కు ఈపనులు చేపట్టడం జరుగుతుంది . ఇవి దశలవారీగా చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను .

శ్రీ కె . హరిబాబు(విశాఖపట్నం):– ఈ రాష్ట్రంలో ముఖ్యమైన రహదారుల మీద శిథిలావస్థలోవున్న వంతెనలు వున్నాయి . ఇరుకైన వంతెనలు ఃవున్నాయి –– వాటి వల్ల అనేకసార్లు, రవాణా పూర్తిగా స్తంబించే పరిస్థితిని మనం చూస్తున్నాము . వెడల్పు చేసే వంతెనల గురించి, శిథిలావస్థలి వున్న వంతెనల గురించి నిర్మాణం చేయడానికి దశలవారిగా కార్యక్రమం చేపడతామని చెప్పారు . నిధుల యొక్క లేమి కూడా కొంత వున్నట్లు సభాదృష్టికి తీసుకువిచ్చారు . ఇరుకైన, శిథిలావస్థ లో వున్న బ్రిడ్జిలను గుర్తించి పునఃనిర్మాణం చేయడానికి కొత్త వంతెనలు నిర్మించడానికి, బిల్డు– ఆపరేట్ –– లీజ్ –– ట్రాన్సుఫర్ – విధానంలో నిర్మాణం చేసే ప్రతిపాదనలు ఏమైనా ప్రభుత్వం దగ్గర వున్నాయా?

ఏచర్యలు తీసుకున్నారు? ఎంతమంది ముందుకు వచ్చారు ఆ స్కీములో? . .. ఆ విధంగా చేసినట్లయితే, ఈ బ్రిడ్జిలు కొత్తగా నిర్మించవచ్చు – ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించిందా అని అడుగుతున్నాను .

శ్రీ కె . విజయరామారావు :– గౌరవ సభ్యులు చెప్పినట్లు రోడ్లు, బ్రిడ్జెస్, రోడ్ల నిర్మాణంలో బివొటి . విధానం అమలులో వుంది . నేషనల్ హైవేసులో ఇప్పటికే 18 బ్రిడ్జెస్ కన్‌స్ట్రక్షన్ లో వున్నాయి . ఇవి,కేంద్రప్రభుత్వ నిధులతో జరుగుతున్నాయి . బివొటి స్కీమ్‌లో 6 బ్రిడ్జెస్ రు 50 కోట్లతో – ఎస్టిమేటెడ్ ఎక్సుపెండిచరుతో అమలులో ఉన్నాయి . స్టేట్ పరిధిలో 3 మేజర్ బ్రిడ్జెస్ బివొటి స్కీమ్ కింద ప్రొగ్రెస్‌లో వున్నాయి . ఇవి కాకుండా, ఇంకా 2 మేజర్ బ్రిడ్జెస్‌కు బివొటి టెండర్సు, పిలువడం జరిగింది . ఇందులో ఒక వషయం మిద్వారా సభా దృష్టికి తెస్తున్నాను చాలా వాటిని బివొటి క్రింద అడ్వర్టయిజ్‌మెంటు చేయడం జరిగింది . కొన్నిటికి మటుకు సరైన రెస్పాన్సు వస్తున్నది కొన్నిటికి సరిగా రెస్పాన్సు సరిగా రావడం లేదు . రానట్లయితే అటువంటివి అర్జెన్సి వుంటే , గవర్నమెంటు టేకప్ చేయడం జరుగుతోంది . బివొటి విధానంలో రోడ్ల విస్తరణ కార్యక్రమంలోగాని, ఈ పాత బ్రిడ్జిలను పునర్నిర్మించడంలో కొత్త బ్రిడ్జెస్‌యొక్క ఏరియాస్‌ను కనెక్టు చేయడంగాని, చాలా చురుకుగా జరుగుతున్నది .

శ్రీ రమేష్ రాథోడ్ :– గతంలో స్వాతంత్ర్యం వచ్చిన రోజు నుంచి ఈనాటివరకు అదిలాబాదు జిల్లాలో బాదన్‌పూర్తి, ఖానాపూర్ నియోజకవర్గంలో ఒక గ్రామం వుంది . ఈరోజు వరకు ఆ గ్రామానికి వెళ్లడాన్తికి ఎలాంటి దారి లేదు . అక్కడ వంతెన మంజూరు చేస్తామని గతంలో ఎందరో నాయకులు – ప్రభుత్వం చెప్పడం జరిగింది . గత సంవత్సరం గౌరవ ముఖ్యమంత్రిగారు ఖానాపూర్ వచ్చినప్పుడు మంజూరు చేస్తామని ఆరోజు ప్రజలకు తెలియచేయడం జరిగింది . ఇది మంజూరు చేయడానికి ఏమైనా ప్రతిపాదన వుందా? వుంటె, ఎప్పుడు పని ప్రారంభిస్తారని మిద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుచున్నాను . అంతేకాకుండా ఖానాపూర్ నియోజకవర్గంలో, జైనూర్, సిర్‌పూర్ అనే మండలాలున్నాయి . బస్సు కూడా పోలేని ప రిస్థితుల్లో రోడ్సు ఉన్నాయి . 1998లో గౌరవ ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు వరల్డుబ్యాంకు స్కీమ్‌లో ఆ రోడ్డును మంజూరు చేశామని, చెప్పడం జరిగింది . కేర్‌వార్, మామిడపల్లి రోడ్డు అది కూడా ఇప్పటివరకు పని ప్రారంభించలేదు . ఎప్పటిలోగా పని ప్రారంభిస్తారని అడుగుచున్నాను . అ ది కాకుండా, మా ప్రాంతంలో 2 సంవత్సరాల క్రితం పంచాయతిరాజ్ రోడ్సును ఆర్ అండ్ బి రోడ్సుగా మార్చడం జరిగింది ఈ రోజు వరకు ఎలాంటి రిపేర్స్ అయినా ప్రారంభించలేది . ఎప్పటివరకు ప్రారంభిస్తారని అడుగుచున్నాను .

శ్రీ టి . వెంకటరమణా రెడ్డి (మెట్‌పల్లి) :– అధ్యక్షా, మెట్‌పల్లి – ఖానాపూర్ వంతెన ఇంతకు ముందు శాంక్షన్ అయిందనిచెప్పారు . అదిలాబాదు ఎంపి . గారు చెప్పడం జరిగింది . ఈ వంతెన కోసం కేంద్ర సహాయ మంత్రిగారు శ్రీ సిహెచ్ . విద్యాసాగరరావుగారు –– చెప్పారు . నేను మొట్టమొదటిసారిగా శాసనసభలో అడుగుపెట్టిన తరువాత ముఖ్యమంత్రిగారిని కలిసి అఆడిగితే, తప్పకుండా చేస్తామని చెప్పడం జరిగింది . ప్రజలు ఈ వంతెనను ఎప్పుడు స్టార్టు చేస్తారని అడుగుచున్నారు . ఇంకొక విషయం ఏమిటంటె, నేషనల్ హైవేస్‌లో ' సోన్ ' వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వం ఏవిధమైన చర్యలు చేపడుతుందో చెప్పలేదు . నేషనల్ హైవేస్ గురించి మొన్న 250 కోట్లు వచ్చాయి . టెండర్సు క్యాన్సిల్ చేయడంలాంటి జాప్యంతో నేషనల్ హైవేస్ వెనుకబడి పోతున్నాయి .
ఉ.9.00

శ్రీ కె. అచ్చంనాయుడు(హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, నేషనల్ హైవే పైన కానీ స్టేట్ హైవేల మీద కానీ సుమారు 100 బ్రిడ్జిలు సన్నగా ఉండి, ఇబ్బందులకు గురి అవుతున్నట్లు మంత్రిగారు సమాధానంలో చెప్పారు. వాటిని క్రమబద్ధీకరించడానికి

ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కూడా చెప్పారు. కొద్ది రోజులలో పడిపోయే బ్రిడ్జిలు చాలా ఉన్నాయి. రాష్ట్రంలో అటువంటివి ఎన్ని ఉన్నాయి? క్రమేణా వాటిని క్రమబద్ధీకరించడం వల్ల, ఈ లోగానే కొన్ని పడిపోయి, రాకపోకలకు అంతరాయం కలుగుతుంది కనుక అత్యవసరంగా ఎన్నిటిని గుర్తించారు? వాటిని ఎప్పటిలోగా టేకప్ చేస్తారు? అధ్యక్షా, తమరి నియోజక వర్గంలో విశాఖపట్నం నుంచి భువనేశ్వర్‌కు పోయే కందివలస గడ్డ మీద – ఎన్.హెచ్. 5 మీద ఒక బ్రిడ్జి ఉంది. అది కొద్ది రోజులలోనే పడిపోయే ప్రమాదం ఉంది. అది పోతే, మనకీ, భువనేశ్వర్‌కీ రవాణా సౌకర్యం స్థంభించిపోయే పరిస్థితి వస్తుంది. కనుక దానికి ప్రాధాన్యత ఇచ్చి, వెంటనే దాని స్థానంలో క్రొత్త బ్రిడ్జిని నిర్మిస్తారా?

శ్రీ ఎం .ధర్మారావు(హనుమకొండ): రాష్ట్రంలో ప్రధాన రహదారుల మీద నిర్మాణమైన బ్రిడ్జిల వద్ద టోల్‌ట్యాక్స్‌ను సంవత్సరాల తరబడి వసూలు చేస్తున్నారు. ప్రధానంగా హైదరాబాదు నుంచి వరంగల్‌కు పోయే రహదారి మధ్యన బీబీనగర్ ప్రాంతంలో గల బ్రిడ్జి వద్ద సుమారుగా కొన్ని సంవత్సరాల నుంచీ విచ్చలవిడిగా టోల్‌ట్యాక్స్‌ను కలెక్ట్ చేస్తున్నారు. గూండాల కంటే ఎక్కువగా ప్రవర్తిస్తూ, వచ్చే పోయే కార్లను పడగొట్టిన సందర్భాలు ఉంటున్నాయి. ఇంకా అక్కడ ఎన్ని సంవత్సరాలు కలెక్ట్ చేస్తారు?

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి: నేషనల్ హైవేల మీద కానీ, స్టేట్ హైవేల మీద కానీ రోడ్లు వెడల్పుగా ఉన్నాయి కానీ వంతెనలు ఇరుకుగా ఉండడం వల్ల వాహనాల వారు ఒకే స్పీడుతో రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కనుక రోడ్లకు తగిన వెడల్పుతో వంతెనలు కూడా వెడల్పు చేసే వరకూ, అవసరమయితే రెడ్ మార్క్స్ పెట్టి, ప్రమాదాలు జరగకుండా చూడాలి. ఆళ్లగడ్డ నుండి అహోబిలం వెళ్లే రోడ్డులో ప్రధానమైన వంతెన ఒకటి ఉంది. సుమారు 30 గ్రామాలకు ఆ వంతెన ద్వారా మాత్రమే మార్గం ఉంది. అది పూర్తిగా శిథిలావస్థలో ఉంది. ప్రతిపాదనలు వచ్చాయన్నారు. అవి ప్రభుత్వం వద్ద ఉన్నాయా? ఉంటే ఎప్పటిలోగా ఆ పనులను చేపడతారు?

శ్రీ ఆర్.పి. భాంజ్‌దేవ్(సాలూరు): ఎన్.హెచ్. 43 రహదారిపై మానాపురం వద్ద ఏడొప్పుల గడ్డపైన బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల లోపం వల్ల, పనులు ఆగినట్లుగా చెబుతున్నారు. అది వాస్తవమేనా? అయితే ఆ బ్రిడ్జి పని తిరిగి ఎప్పుడు ప్రారంభిస్తారు?

శ్రీ ఎం .ఎస్. పార్థసారథి(కదిరి): రోడ్ల మెయిన్‌టెనెన్స్‌కు ఇచ్చే గ్రాంట్లను సరిగ్గా ఖర్చు చెయ్యకపోవడం వల్ల చిన్న గుంతలు పడినా, ఫిలప్ చెయ్యలేకపోతున్నారు. దీనికి ప్రత్యేకమైన పద్ధతి రూపొందించి, గ్రాంట్లను ఖచ్చితంగా ఖర్చు చేసే ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. రాములు(అచ్చంపేట): హైదరాబాదు–శ్రీశైలం రోడ్డును దాదాపు రు. 18 కోట్లు ఖర్చు చేసి ఈ మధ్యనే డబుల్ రోడ్డుగా చేశారు. దిండి ప్రాజెక్టు వద్ద గతంలో నిజాం కాలంలో నిర్మించిన లోలెవెల్ బ్రిడ్జి ఉంది. చాలా ఇబ్బందిగా ఉంది. చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. దిండి ఓవర్ ఫ్లో అయితే 10,15 రోజుల వరకూ రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. మంత్రిగారు ఈ మధ్యనే చూశారు. దానిని హైలెవెల్ బ్రిడ్జిగా నిర్మించడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ జి. రామకృష్ణారెడ్డి(పెద్దపల్లి): కరీంనగర్–లక్సెట్టిపేట రోడ్డు – ఎన్.హెచ్ 16లో గలది రాయపట్నం వద్ద గల బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థలో ఉంది. నేను మొన్న పేపర్‌లో చూశాను. అక్కడ రవాణా సౌకర్యం పూర్తిగా స్థంభించిపోతున్నది. ఇది ప్రధానమైన రహదారి . వెంటనే దానిని రిపైర్ చేయించాలి. పెద్దపల్లి–మూలాసాగర్ మీద హుస్సేన్‌మియా వాగు మీద బ్రిడ్జిని కూడా నిర్మించాలి. రోడ్డు మాత్రమే పూర్తిచేశారు.

శ్రీ కె. జయరాం(సింగనమల)ః అనంతపూర్ జిల్లాలో ఎన్.హెచ్.7 మీద బాట్లకొత్తపల్లి అనే గ్రామం ఉంది. అక్కడ. చాలా వీక్‌గా ఉన్న బ్రిడ్జి ఒకటి ఉంది. వీక్ బ్రిడ్జి అని బోర్డు కూడా పెట్టారు. దానిని రిపైర్ చెయ్యడానికి డీవియేషన్ రోడ్డు కూడా నిర్మించారు. 2 సంవత్సరాలయింది. వర్క్ ఇంకా ప్రారంభం కాలేదు. చెయ్యాలి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః పట్టణ ప్రాంతాలలోను, ఆర్ అండ్ బి శాఖ పరిధిలో మీడియం, మేజర్ కల్వర్ట్స్ ఉన్నాయి. మిగతా వంతెనల నిర్మాణం అయిన తరువాత అవన్నీ అవుట్ డేట్ అయినాయి. నీరు వెళ్లని పరిస్థితి మంత్రిగారి దృష్టికి వచ్చిందా? రోడ్లను ఫార్మ్ చేసిన తరువాత కల్వర్ట్స్‌ను ఫార్మ్ చెయ్యకపోతే బాటిల్‌నెక్ ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ కల్వర్ట్‌ను వెడల్పు చెయ్యడానికి, దెబ్బతిన్న వాటిని సరిచెయ్యడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

శ్రీ డి.వి.బాలవర్ధన రావు(గన్నవరం)ః ఈతకోట–గన్నవరం కెనాల్ ఆర్ అండ్ బి రోడ్డు ఉంది. అక్కడ నాలుగు కల్వర్ట్స్ క్రొత్తగా నిర్మించాలి. ఈ మధ్యనే ప్రయివేటు అంబాసిడర్ కారు కెనాల్‌లోకి పోయి తెనాలి వద్ద ముగ్గురు ప్రాణాలు పోగొట్టుకున్నారు. అత్యవసరంగా కల్వర్ట్స్ నిర్మించడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. విజయరామారావుః గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా బ్రిడ్జెస్ గురించి చెప్పారు. వాటి విషయంలో చాలా వరకూ ఇప్పటికే చర్యలు తీసుకుంటున్నాము. కొన్ని జనరల్ విషయాలు కూడా చెప్పారు. ముందు వాటికి సమాధానం చెబుతాను. శోభానాగిరెడ్డిగారు, బుచ్చయ్యచౌదరి గారు మాట్లాడుతూ, రోడ్డు వేసేటప్పుడు, దానికి సమానంగా కల్వర్టు కానీ బ్రిడ్జి కానీ వెడల్పు చెయ్యాలని లేకపోతే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఇది వాస్తవం . దాని కోసం స్టేట్ హైవేస్ కానీ నేషనల్ హైవేస్‌లో కానీ ఉండే బ్రిడ్జిలను వెడల్పు చేసే కార్యక్రమం కూడా పెట్టి, చాలా చోట్ల ఆ పథకం క్రింద ఏర్పాటు చేశాము. కొన్ని చోట్ల అది జరగలేదు. జరగని చోట్ల రాష్ట్ర ప్రభుత్వం సొంత డబ్బుతో, ఆ ప్రాజెక్టు వ్యయానికి సంబంధం లేకపోయినా, ఖర్చు చేసి, వెడల్పు చేసే కార్యక్రమం చేయడం జరుగుతోంది. అటువంటివి ఇంకా ఉంటే వాటిని కూడా యుద్ధ ప్రాతిపదిక మీద చేపట్టడం జరుగుతుంది . వనరులు లేని మాట ప్రక్కకు ఉంచి, సేఫ్టీ కోసం వాటిని చేపట్టడం జరుగుతుంది. టౌన్స్‌లో కూడా కల్వర్ట్స్ చాలా వరకూ చేస్తున్నాము. ముఖ్యంగా హైదరాబాదులోను, ఇతర పట్టణాలలోను చేస్తున్నాము. రోడ్లు వెడల్పు చేస్తున్నా కానీ క్రింద కొన్ని కల్వర్ట్స్ ఉన్నాయి. పైప్స్ కల్వర్ట్స్ కూడా ఉన్నాయి. వీటి వల్ల నీరు ఎక్కువగా పోకపోవడంతో రోడ్లు పాడవుతున్నాయి. ఎన్.హెచ్‌లున్నా లేదా స్టేట్ రోడ్స్ అయినా వెడల్పు చేయడం జరుగుతోంది. వాటికి తగిన ప్రాధాన్యత ప్రభుత్వం ఇస్తుందని మనవి చేస్తున్నాను. కొన్ని స్పెసిఫిక్ ప్రాజెక్టులున్నాయి. వాటి గురించి అడిగారు. ధర్మారావుగారు, రాథోడ్‌గారు, అచ్చంనాయుడు గారు, జయరాం గారు, రాములు గారు, భాంజ్‌దేవ్‌గారు, రామకృష్ణారెడ్డిగారు అడిగారు. వారు చెప్పిన చాలా ప్రాజెక్టుల విషయంలో ప్రపోజల్స్ ఉన్నాయి.

ఉ.9.10

ఆదిలాబాద్ జిల్లాలోని ఖానాపూర్ విషయం చెప్పారు. వారు చెప్పిన రెండు బ్రిడ్జిలు కూడ గోదావరి నదిపై ఉన్నాయి. ఖానాపూర్ బ్రిడ్జిని బిఓటి కింద చేపట్టడం జరిగింది. లక్సెట్టిపేట దగ్గర ఉన్న బ్రిడ్జికి దగ్గరగా ఈ ఖానాపూర్ బ్రిడ్జి ఉంది. దానిని కూడ బిఓటి క్రింద నిర్మాణం చేపట్టేందుకు టెండర్లు పిలవడం జరిగింది. అయితే రూ.18 కోట్ల వ్యయం గల ఈ బ్రిడ్జి నిర్మాణానికి గాను రెస్పాన్స్ రాలేదు. ఇందాక చెప్పినట్లుగా, మళ్లీ టెండర్లు పిలిచేందుకు తప్పకుండా ప్రయత్నం చేయడం

జరుగుతుంది. ఈ రెండు బ్రిడ్జిల నిర్మాణం గురించి ముఖ్యమంత్రి గారు అనౌన్స్ చేసిన మాట నిజమే. తప్పకుండా మరోసారి టెండర్సు పిలిచేందుకు ప్రయత్నం చేసి, తప్పకుండా కన్‌స్ట్రక్షన్ చేపడతామని వారికి మనవి చేస్తున్నాను.

అంతేకాకుండా, లక్సెట్టిపేటలో కట్టిన బ్రిడ్జి లో లెవల్ కాజ్ వే. ముఖ్యంగా వర్షాకాలంలో గోదావరి నది పొంగే సమయంలో, ఆ కాజ్ వే పై నుండి అటు, ఇటు దాటడానికి ప్రజలకు కష్టంగా ఉంటుంది . కాబట్టి, దానిని పక్కా ( బ్రిడ్జిగా నిర్మించుకోవలసిన అవసరం ఉంది. త్వరలోనే ఈ విషయమై కూడ పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

తరువాత సోనో బ్రిడ్జి గురించి చెప్పారు. అది పర్కిట్--నిర్మల్ రహదారిలో ఉంది. అది మినిస్ట్రీ ఆఫ్ సర్ఫేస్ ట్రాన్స్‌పోర్టు కింద, నేషనల్ హై వేస్ పర్యవేక్షణలో ఉంది. దాని నిర్మాణ విషయం వారి పరిశీలనలో ఉంది. బహుశా, వారు ఈ సంవత్సరం క్లియర్ చేసే అవకాశం ఉంది. అట్లాగే, లక్సెట్టిపేట పైన కందివలస దగ్గర ఉన్న బ్రిడ్జి చాల వీక్ బ్రిడ్జి. దానిని ఫోర్ లేన్ చేస్తున్నారు. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా కంట్రోల్‌లో ఉంది. ప్రపోజల్‌లో ఉంది. త్వరలోనే పనులు మొదలుపెడతారు.

ఇకపోతే బీబీనగర్ బ్రిడ్జి దగ్గర టోల్ వసూలు గురించి చెప్పారు. దానికి సంబంధించిన ప్రశ్న బహుశా రెండు, మూడు రోజుల్లో రాబోతున్నది. అప్పుడు వివరంగా చెపుతాను. మీరు చెప్పమంటే, ఇప్పుడే చెపుతాను. బీబీనగర్ బ్రిడ్జి దగ్గర బలవంతంగా టోల్ వసూలు చేస్తున్నారని చెప్పారు. దాని కొరకు అయిన ఖర్చు అంతా వచ్చిన తరువాత కూడ వసూలు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటి వరకు ఉన్న పాలసీ ప్రకారం అయితే, బ్రిడ్జి కాస్ట్ రికవరీ అయ్యాక, టోల్ వసూలు చేయడం లేదు అయితే కాస్ట్ రికవరీ అయ్యాక కూడ టోల్ వసూలు చేయవచ్చునని ఇప్పుడు మనం చట్టాన్ని ప్రతిపాదించి ఉన్నాం కాబట్టి, నేషనల్ పాలసీకనుగుణంగా కాస్ట్ రికవరీ అయ్యాక కూడ టోల్ వసూలు చేస్తున్నాం. అందులో భాగంగానే బీబీనగర్ బ్రిడ్జి దగ్గర టోల్ వసూలు చేస్తున్నారు. అయితే టోల్ వసూలు చేయడంలో అక్కడ ఏదయినా అరాచకం జరిగితే, తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అదే విధంగా డిండి ప్రాజెక్టు గురించి రాములుగారు చెప్పారు. వారు చెప్పిన మాట నిజమే. మనం హైదరాబాద్ నుండి శ్రీశైలం వరకు రోడ్డును వెడల్పు చేసుకున్నాం . అయితే మధ్యలో అక్కడ లో లెవల్ బ్రిడ్జి ఒకటి ఉంది. అది కూడ చాల వంకర,టింకరుగా ఉంది. ఫ్లడ్ రానప్పుడు కూడ అక్కడ ట్రాఫిక్ అంతరాయం కల్గడం, యాక్సిడెంట్స్ జరగడం అవుతున్నది. దానిని హై లెవల్ బ్రిడ్జిగా కట్టవలసిన అవసరం తప్పకుండా ఉంది. దిస్ ఈజ్ అండర్ ది యాక్టివ్ కన్సిడరేషన్ ఆఫ్ ది గవర్నమెంట్.

శ్రీమతి బి .శోభానాగిరెడ్డి : మా ఆళ్లగడ్డ గురించి మంత్రిగారు సమాధానం చెప్పలేదు.

శ్రీ కె.విజయరామారావు: అధ్యక్షా, వారు చెప్పిన 30 విలేజెస్‌ను కనెక్టు చేసే బ్రిడ్జి గురించి గాని, తరువాత హుస్సేనీ మియా బ్రిడ్జి గురించి కాని వివరాలు తెప్పించుకొని, వారికి తప్పకుండా తెలియచేస్తాను.

MADAM SPEAKER: Question No. 104 (794) is postponed at the request of the Member. Question No. 105 (733) is postponed at the request of the Minister.

## అనంతంసరం జిల్లాలో గొట్టపు బావులను తవ్వుట

క్వ.నం .106 (615)

సర్వశ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి (తాడిపత్రి), ఎన్.రఘువీరారెడ్డి(మడకసిరి), పి.వేణుగోపాల్‌రెడ్డి(రాయదుర్గ్), వై.జి .శివరామ రెడ్డి(ఉరవకొండ), కె.సూర్యప్రతాపరెడ్డి(ధర్మవరం)ః
గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) అనంతపురం జిల్లాలో వ్యవసాయ అవసరాల నిమిత్తం కొత్తగా బోరుబావులను త్రవ్వడం కోసం జిల్లా కలెక్టరు అనుమతి అవసరం ఉన్న మాట నిజమేనా?

(బి) అయితే, ఇది ఎప్పుడు నుండి అమలులోకి వచ్చింది?

చిన్నతరహా సాగునీటి మంత్రి(శ్రీ కె.ఇ .ప్రభాకర్):

(ఎ) సాగునీటి బావుల నిమిత్తం ఎటువంటి భూగర్భ జల శాసనాన్ని చేయనందున, రాష్ట్రంలో వ్యవసాయ అవసరాల నిమిత్తం కొత్తగా బోరు బావులను త్రవ్వడానికి ఎటువంటి అనుమతి అవసరం లేదు .

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి .అప్పలసూర్యనారాయణ(శ్రీకాకుళం): అధ్యక్షా, గతంలో గ్రామీణ ప్రాంతాల్లో మంచి నీరు ఇవ్వడానికి చెప్పి గ్రౌండ్ వాటర్ ఎక్స్‌ప్లాయిటేషన్ విషయంలో ఒక ఎనాక్ట్‌మెంట్ పాస్ చేసుకోవడం జరిగింది. అది ఆటోమేటిక్‌గా సేద్యపునీటి అవసరాల కొరకు త్రవ్వుకొనే బావులకుగాని, బోర్స్‌కు గాని వర్తిస్తుందా? దానికి క్లారిఫికేషన్ ఇవ్వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్: మేడమ్ స్పీకర్, గతంలో ఒక యాక్ట్‌ను పాస్ చేయడం జరిగింది. దాని నంబరు 7 ఆఫ్ 96. దాంట్లో మంచినీళ్లకు సంబంధించి 5వ పేజీలో పేరా నంబర్ 2లో ఈ విధంగా ఉంది. "Any person who intends to sink a well for the purpose of irrigation or for any other purpose, within a distance of 200 Metres or as the case may be 500 Metres from public drinking water source, shall apply for permission to the appropriate authority in such manner on payment of such fees as may be prescribed." కాబట్టి సభ్యులడిగిన దానికి ఈ క్లారిఫికేషన్ సరిపోతుందనుకుంటున్నాను.

డా.ఆర్.రవీంద్రనాథ్‌రెడ్డి(అలంపూర్): అధ్యక్షా, బోర్స్ ద్వారా అధిక మొత్తంలో నీటిని డ్రా చేయడంతో గ్రౌండ్ వాటర్ అంతా డిప్లీట్ అవుతున్నది. దాని వల్ల గతంలో 80,120 అడుగుల్లో లభించే నీరు ఇప్పుడు 300,400 అడుగుల వరకు వెళ్లితే కాని దొరకడం లేదు. తత్ఫలితంగా మా జిల్లాలో చాలవరకు డార్క్ ఏరియా ఏర్పడి, డార్క్ మండలాలుగా డిక్లేర్ చేయవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. అటువంటి పరిస్థితుల్లో ఇన్‌డిస్‌క్రిమినేట్‌గా ఎవరికి వారు, వారికి తోచిన విధంగా బోర్స్ వేసుకుంటూ పోతే, రాబోయే ప్రమాదం ఏమిటో మీ అందరికీ తెలుసు . ఈ మధ్య కాలంలో సైంటిస్టులు కూడ చెపుతున్నారు. ఎక్కువ బోర్స్ దగ్గర దగ్గరగా వేయడం వల్ల భూమిలో ట్రెమర్స్ వస్తున్నాయని. కాబట్టి ఒక బోర్‌కు మరో బోర్‌కు మధ్య స్పెసిఫిక్ డిస్టెన్స్

ఉండేటట్లు చర్యలు చేపట్టడానికి ఏదైన చట్టం తీసుకొనిరాబోతున్నారా? అటువంటి ప్రపోజల్ ఏదైన మీ దగ్గర ఉందా మంత్రిగారు సెలవు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్: ఆల్‌రెడీ ఒక చట్టం ఉంది. ఇపుడే చదివి వినిపించాను. అది 7 ఆఫ్ 96 యాక్ట్. అయితే,అటు మంచినీళ్ల కోసం, ఇటు సేద్యపు నీటి కోసం వేసే బోర్స్ గురించి సంయుక్తంగా ఒక చట్టాన్ని తీసుకొనిరావాలనే ఆలోచన ప్రభుత్వ దృష్టిలో ఉంది. దాని గురించి 8-7-2000న మరియు 22-7-2000వ తేదీన ఒక వర్క్‌షాప్ నిర్వహించడం జరిగింది. గౌరవ ఫైనాన్స్ మినిసర్ గారి అధ్యక్షతన త్వరలోనే చట్టాన్ని తీసుకొనిరావాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని గౌరవ సభ్యులకు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ కె.జయరాం : మేడమ్ మంత్రిగారు సమాధానం చెపుతూ, దగ్గర దగ్గర బోర్సు వేయడాన్ని నిషేధిస్తూ చట్టం ఉందని చెప్పారు. అయితే ఆ చట్టం కింద ఎన్ని ఇన్సిడెంట్స్ ప్రభుత్వ దృష్టికి వచ్చాయి, వాటిపైన తీసుకున్న చర్యలేమిటి? ఈ చట్టం వల్ల గ్రామాల్లో చాల వివాదాలు చెలరేగుతున్నాయి. ఒక రైతు బోరు వేసుకుంటే, ప్రక్కనే ఉన్న రైతు దానిని చూసి మరో బోర్ వేసుకోవడం జరుగుతున్నది. ఒక పది, ఇరవై అడుగుల దూరంలోనే బోర్సు వేసుకుంటున్నారు. దీనివల్ల స్థానిక రైతుల మధ్య వివాదాలేర్పడటం, ఒక్కొక్కసారి అవి క్రిమినల్ కేసులుగా మారే ప్రమాదాలు జరుగుతున్నాయి, కాబట్టి వాటిని నివారించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది?
ఉ. 9-20

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- అధ్యక్షా, ఈ బోర్లు వేసే దానిలొ ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో అనేక రకాలుగా సమస్యలు తలెత్తుతున్నాయి. వీటి మధ్య దూరం 10 అడుగులు, 20 అడుగులు మించి వుండడం వలన భూగర్భ జలాలు అడుగంటిపోతున్న మాట వాస్తవమే. ఇప్పుడు వాటర్ టేబుల్ చట్టాన్ని తీసుకురాబోతున్నాము. అనేక మండలాలను ఈ రోజు గ్రే మండలాలుగా, డార్క్ మండలాలుగా ప్రకటించుకోవడం జరిగింది. 85 శాతం వినియోగిస్తే డార్క్ మండలాలుగా ప్రకటించుకుంటున్నాము. అదే విధంగా 60 నుంచి 85 శాతం వరకు వినియోగిస్తున్న మండలాలను గ్రే మండలాలుగా మనం ప్రకటించుకుంటున్నాము. రాష్ట్రంలో 36 వరకు గ్రే మండలాలు, 5 డార్క్ మండలాలు వుండడం జరిగింది. ఈ చట్టాన్ని ఈ అసెంబ్లీ సమావేశంలోనే తీసుకువస్తే బాగుంటుందని ప్రభుత్వం భావిస్తున్నది. త్వరలోనే ఈ చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తాము.

## నిజాం నగలను 'మ్యూజియం'లో ఉంచుట

ప్రశ్న నెం. 107(740 )

సర్వశ్రీ ఎన్. ఆంజనేయులు(ఎల్లారెడ్డి), గద్దె బాబురావు, శ్రీమతి పి. వరలక్ష్మి, సర్వశ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు(ఎల్లవరం), కె. కోటేశ్వరరావు, డి. ఉమామహేశ్వరరావు(నందిగామ): గౌరవనీయులైన పర్యాటక, చక్కెరశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(ఎ) కొత్త ఢిల్లీలో వున్నాయని చెబుతున్న నిజాం నగల కోసం క్లెయిం చేయవలసిందిగా ప్రిన్స్ ముకరంజా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని కోరిన మాట వాస్తవమేనా?

(బి) నిజాం నుండి సేకరించిన పురాతన నగలు, వజ్రాలు వెలకట్టలేనివన్న మాట కూడా వాస్తవమేనా?

(సి) హైదరాబాదులోని నిజాం మ్యూజియంలో సదరు నగలను ఉంచడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేంటి?

పర్యాటక శాఖా మంత్రి (శ్రీ ఇ. పెద్దిరెడ్డి)

(ఎ) అవునండీ

(బి) అవునండీ.

(సి) దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులకు ప్రదర్శించడానికి గాను నిజాం నగలను తగిన మ్యూజియంలో ఉంచడానికై వాటిని హైదరాబాదుకు బదిలీ చేయడానికి ఉత్తరువులు జారీ చేయవలసిందిగా గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు గౌరవనీయులైన ప్రధానమంత్రికి 23-4-1998 తేదీ గల నెం.698/ఎన్/సి.ఎం.పి/98 లేఖ ద్వారా కోరారు. 19-2-2000 తేదీన రిమైండు చేయడమయింది. సమాధానం రావలసి వున్నది.

శ్రీ గద్దె బాబురావు:- అధక్షా, నిజాం నగలపై హక్కులను కోరవలసిన విషయంలో ఒరిజనల్‌గా వున్న ప్రశ్నాపత్రంలోని దానికి తరువాత అందజేసిన దానికి కొంత వ్యత్యాసం వున్నది. ఈ నిజాం నగలను కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి తీసుకురావడానికి దాని మీద హక్కును కోరవలసినదిగా ముఖ్యమంత్రిగారిని ప్రిన్స్ అడిగారా, లేదా? రెండవ ప్రశ్నలో ఈ వజ్రాలు వెలకట్టలేనివన్న మాట వాస్తవమేనా అంటే అవునండీ అన్నారు. ఈ నగలు 1937వ సంవత్సరంలో నిజాం పరిపాలన 25 సంవత్సరాలు ప్రిన్స్ పూర్తి చేసిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ జరిగినప్పుడు దేశ , విదేశాల నుంచి అతి విలువైన నగలు కానుకగా ఆయనకు వచ్చాయి. భద్రాచలం, పాల్వంచ, మైసూరు, సౌదీ అరేబియా మహారాజులంతా వివిధ రకాలైన వస్తువులు ఇచ్చారు. దీనిలో భోజనంలోని విష పధార్ధాలను గుర్తించే పాయిజన్ డిటెక్టివ్ చైనా ప్లేటు ఒకటి వున్నది. అది చాలా ఖరీదు అయినది. ఇంచుమించు వంద కోట్ల రూపాయల విలువ వున్నది. తరువాత బంగారపు సింహాసనం, ఆ తరువాత ఏడవ నిజాం చిత్ర పటాల్లో అతని కళ్లల్లో ఇద్దరి కొడుకులను ముత్యాలతో చిత్రీకరించారు. నిజాం ధరించిన కిరీటంలో అతని వంశీయుల ఫోటోలు పెట్టారు. అయితే 1995వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం వాటిని రెండు వందల కోట్ల రూపాయలుగా గుర్తించారు. ఇది వాస్తవమేనా? అయితే వేలం పాట పాడే వ్యాపారులు పండ్రెండు వందల కోట్ల రూపాయలుగా గుర్తించారు. ఆ రేటుకు తీసుకోడానికి సిద్ధపడిన మాట వాస్తవమేనా? ఇక్కడున్న వస్తువులతో ఇప్పుడున్న నిజాం ప్రిన్స్ ముఖ్యమంత్రిగారితో ఒక మ్యూజియంను ప్రారంభోత్సవం చేసిన మాట వాస్తవమా? దానికి వంద రూపాయల టికెట్ పెట్టి ధనవంతులకే పరిమితం చేసి పేద వారు చూడడానికి అవకాశం లేకుడా చేసిన మాట వాస్తవమేనా? ఆ టికెట్ ధరలను తగ్గించి అందరికి అందుబాటులో ఆ మ్యూజియం వుండేటట్లు ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఇ. పెద్దిరెడ్డి:- గౌరవ సభ్యులు గద్దె బాబూరావుగారు చెప్పినది చాలా వరకు వాస్తవాలు . కొన్ని మాత్రం వాస్తవాలకు సమీపంలో వున్నాయి. ఏడవ ప్రిన్స్ ఉస్మాన్ అలీ ఖాన్‌గారు వారి జీవిత కాలంలో ప్రపంచంలోనే ఒక శ్రీమంతుడిగా , ఉన్నతమైన విలువలు వున్న వ్యక్తిగా పేరు ప్రఖ్యాతులుగాంచారు. వారు ప్రపంచమంతటా వున్న నిపుణుల ద్వారా 173 అపురూపమైన, వెలగట్టలేనటువంటి విలువైన వజ్రాలు సమీకరించుకోవడం జరిగింది. అలాంటి వజ్రాలపైన హక్కు కొరకు ముజంషా బహదూర్ సెకెండ్ ప్రిన్స్ కూతురు ఫాతిమా ఫౌజియా కోర్టును ఆశ్రయించారు. 18 సంవత్సరాలు సుధీర్ఘమైన హియరింగ్ తరువాత వాటిపైన పూర్తి హక్కు కేంద్ర ప్రభుత్వానికి సంక్రమింప చేస్తూ నిజాం జ్యువలరీ ట్రస్ట్‌కు రెండు వందల పదునెనిమిది కోట్ల రూపాయలు జమ చేయవలసినదిగా మరియు ఆ వజ్రాలనన్నిటిని కేంద్రప్రభుత్వ ఆధీనంలో వుంచవలసినదిగా 31-12-1995న ఆదేశించడం జరిగింది. ఆ తరువాత మన ప్రాంతానికి సంబంధించిన మన నిజాం ప్రాపర్టీగా గుర్తించి ఈనాడు కేంద్రప్రభుత్వ

ప్రాపర్టీ అయినప్పటికి  ప్రపంచం నుంచి తెచ్చిన అతి విలువైన వస్తువులు గనుక పర్యాటకులు చూడడానికి అనువుగా ఒక మ్యూజియం ద్వారా వాటిని ఇక్కడకు తరలించడం బాగుంటుందనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారిని కోరడం జరిగింది. రెండవసారి రిమైండర్  కూడా ఇవ్వడం జరిగింది. అది పరిశీలనలో వున్నది. ఈ మ్యూజియంలోనే వుంచవలెనా, లేకపోతే దానికి ప్రత్యేకంగా కేంద్రప్రభుత్వ ఆధీనంలోగల ఒక మ్యూజియంను నిర్మాణం చేసి అందులో వుంచవలెనా అనే అంశం మీద ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలనే ఆలోచన సూచన ప్రాయంగా  కేంద్ర ప్రభుత్వంలో వున్నట్లుగా తెలిసింది. కానీ లిఖిత పూర్వకమైన సమాధానం మాత్రం ఇంతవరకు రాలేదు. ప్రభుత్వం  ప్రయత్నం చేస్తున్నది. అందులో విలువైన వస్తువులు వున్నాయని గౌరవ సభ్యులు చెప్పార్లు  ఇవన్నీ కూడా కేంద్రప్రభుత్వ ఆధీనంలో రిజిష్టరై వున్నాయి. వాటినన్నిటిని సురక్షితంగా భద్రపరచడం జరిగింది. అందులో సభ్యులు కోరినవి వున్నవా, లేవా అనేది  మనం వాటిని బదిలీ చేసుకునేటప్పుడు ఆ లిస్ట్‌లో తెలిసే అవకాశం వుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వెల కట్టలేనివి అన్న మాట నిజం.ఈ రోజున వాటిని ఇంటర్నేషనల్ లెవల్‌లో యాక్షన్ వేసి అమ్మగలిగితే  రెండు వేల కోట్ల రూపాయల నుంచి మూడు వేల కోట్ల రూపాయల విలువ చేస్తాయనే అంచనలు వున్నాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.  ఈ విధంగా మనం వాటిని సంపాదించుకోవడం జరుగుతుంది. వీటి వలన ఆ మ్యూజియం అరుదైన పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని, దానిని సాధించుకోవడం కోసం పూర్తిగా ప్రభుత్వపరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ గద్దె బాబూరావు:-  అధ్యక్షా,  రెండు వేల అయిదు వందల కోట్ల రూపాయల నుంచి మూడు వేల కోట్ల రూపాయల వరకు విలువ గలిగినవని వారే చెప్పారు. దాని కోసం 1998వ సంవత్సరంలో ఒక లెటర్  వ్రాశారని మరల ఇప్పుడు రెండు సంవత్సరాల తరువాత ఒక లెటర్  వ్రాశారని చెప్పారు. విలువగల వస్తువుల విషయంలో ఉత్తరాల ద్వారా గాకుండా స్వయంగా వెళ్లి కేంద్రానికి నచ్చచెప్పి తీసుకువస్తారా?  నేను చెప్పిన దానిలో కొన్ని వాస్తవాలు, కొన్ని అవాస్తవాలు వున్నాయని మంత్రిగారు అన్నారు. దీనిలో నేను చెప్పినవన్నీ వాస్తవాలే. అన్ని పేపర్లలో కూడా వచ్చింది . ఆయన చెప్పినట్లు మూడు వేల కొట్ల రూపాయలు గాకుండా ఇంకా పైబడి వుండవచ్చు. పండ్రెండు వందల కోట్ల రూపాయలతో కొనడానికి నిపుణులు రడీగా వున్నారు. అందుచేత ఇంత విలువైన వస్తువులను స్వయంగా వారే వెళ్లి తీసుకువచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఇ. పెద్దిరెడ్డి:-  అధ్యక్షా, నేను అవాస్తవాలు అనలేదు. వాస్తవాలకు సమీపంలో వున్నాయని చెప్పడం జరిగింది. ప్రభుత్వం రెండు వందల కోట్ల రూపాయల వరకు వెల కట్టిందని  చెప్పే బదులు రెండు వందల పదునెనిమిది కోట్ల రూపాయలు దగ్గర, దగ్గర రెండు వందల ఎనభై కోట్ల రూపాయలు అని చెప్పారు గనుక సమీపంలో వున్నాయని  మాత్రమే చెప్పాను. వాటిని ముఖ్యమంత్రిగారు పర్యవేక్షిస్తున్నారు. ఢిల్లీ వెళ్లినప్పుడు ప్రధానమంత్రిగారితో ఈ విషయాలు చెప్పడం జరుగుతూ వున్నది. వారిపైన మనకు పూర్తి విశ్వాసం వున్నది. తప్పకుండా అది సాధించుకోవడం జరుగుతుందనే నమ్మకం వున్నది. ఆ ప్రయత్నంలోనే కృషి చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ. 9.30

MADAM SPEAKER: Q.No. 108 (673) is postponed at the request of the Member. Q.No. 109 (1297) is also postponed at the request of the Member.Q.No. 110 (785) is postponed at the request of the Minister.

The matters under Rule 304 are postponed.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

## ( అనుబంధము – 1)

## 2000 – 2001 సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక ( బడ్జెటు )
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన

1. SRI CH. AYYANNAPATRUDU: (Deputising The Minister for Agriculture) Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.400,43,94,000/- under Demand No.XXXI-Agriculture."

2. SRI CH. AYYANNAPATRUDU: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.237,82,72,000 under Demand No.XXXIV-Forests."

3. SRI KADIAM SRIHARI:(Deputising The Minister for Civil Supplies ) Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1098,84,26,000/- under Demand No.XLVIII-Civil Supplies Administration."

4. SRI CH. RAMACHANDRA RAO: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.112,03,02,000/- under Demand No.XXXV-Co-operation."

5.SRI Y. RAMAKRISHNUDU:(Deputising The Minister for Animal Husbandry) Madam, I beg to move:

"That the Government be granted a sum not exeeding Rs.166,58,68,000/- under Demand No.XXXII-Animal Husbndry and Dairy Development."

6.SRI C.KRISHNA YADAV:(Deputising The Minister for Fisheties) Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.24,32,69,000/- Under Demand No.XXXIII-Fisheries."

MADAM SPEAKER: Demands moved. Cut-Motions from No.28 to 58 are deemed to have been moved.

MADAM SPEAKER: Now, Statement by the Hon'ble Chief Minister.

## ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్
## రాష్ట్రంలో వరద పరిస్థితి గురించి

శ్రీ ఎన్.,చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నోట్స్ మరో 10 నిమిషాల్లో వస్తాయి. ఎందుకంటే ఫిగర్స్ ఇప్పుడిప్పుడే వస్తున్నాయి.

అధ్యక్షా, వరద పరిస్థితి గురించి మొన్న హౌజ్‌లో డిస్‌కషన్ చేసుకొన్న తరువాత, రెండు రోజులపాటు అన్ని నియోజకవర్గాలు వెళ్లి వాస్తవ పరిస్థితులను చూసి, ప్రజలను పరామర్శించి, అదే విధంగా ఏమేమి చేయాలో, ఇంతవరకు ఏమేమి చేశాం అనే దానిపైన మళ్లీ ఒకసారి చర్చించుకొని, ప్రజల దగ్గరకు వెళ్లే ఉద్దేశ్యంతో ఈ యొక్క స్టేట్‌మెంట్ ఇస్తున్నాను.

అధ్యక్షా, మీ అందరికీ తెలుసు. ఈ సంవత్సరం సౌత్--వెస్ట్ మాన్‌సూన్స్ అడ్వాన్స్‌గా వచ్చాయి. ఆ విధంగా రాయలసీమలో గాని మొత్తం అన్ని ప్రాంతాల్లోనూ కరెక్టు టైమ్‌లో వచ్చాయి. దానిని చూసి మనమంతా ఆనందపడ్డాం . బాగా వర్షాలు పడుతున్నాయని , ఆ విధంగా వర్షాలు పడితే సకాలంలో పంటలు పండుతాయి అని ఆనందపడ్డాం . ఆ విధంగా జూన్, జూలై నెలల్లో, చిత్తూరు, కడప జిల్లాలోని కొన్ని ప్రాంతాలు మినహాయిస్తే, రాష్ట్రమంతటా మంచి వర్షాలు పడ్డాయి. ఆ విధంగా వర్షాలు పడిన తరువాత, జూలై నెలలో 15 రోజుల పాటు లాంగ్ డ్రై స్పెల్ వచ్చింది. దానివల్ల పంటలు పోతాయని భయపడే పరిస్థితి నుండి తప్పించుకుని, ఈ రోజు ఉధృతంగా వర్షాలు పడటం వల్ల దాని ప్రభావంతో రాష్ట్రమంతటా వరదలు వచ్చాయి. అయితే ఇప్పటికీ శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్యాచ్‌మెంట్ ఏరియాలు తప్పం, రాష్ట్రమంతటా విపరీతంగా వర్షాలు పడ్డాయి అని మీకు తెలియచేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈనెల 22, 23వ తేదీల్లో బే ఆఫ్ బెంగాల్‌లో డిప్రెషన్ ఏర్పడి, దాని ప్రభావం వల్ల కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, నల్గొండ, జిల్లాల్లో బాగా రేయిన్స్ పడటం, అదే విధంగా 24వ తేదీన వాయుగుండం తీరాన్ని దాటుతున్నప్పుడు , హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, ఖమ్మం, వరంగల్, జిల్లాలో హెవీ రెయిన్స్ పడటం జరిగిందని మీకు తెలియచేసుకొంటున్నాను.

అధ్యక్షా, ఎవరు ఊహించని విధంగా హైదరాబాద్‌లో 24 గంటల్లో 24 సెం .మీ .ల వర్షపాతం రావడం జరిగింది. అదే విధంగా నల్లమల అడవుల్లో 45 గంటల్లో 50 సెం .మీ .ల వర్షం కురవడం వల్ల కుందూ నది పొంగి పొర్లి నంద్యాల పట్టణాన్ని ముంచెత్తింది. సగం టౌన్ వరకు నీటమునిగింది. ఎక్కడికక్కడ జనజీవనాన్ని స్థంబింప చేసిందని మీకు తెలియచేసుకొంటున్నాను.

అదే మాదిరిగా నిన్న నేను గుంటూరు జిల్లా కారంపూడికి వెళ్లాను. అక్కడ కూడ రెండు రోజుల్లో 45 సెం .మీ .ల వర్షపాతం పడింది . అదే విధంగా మిర్యాలగూడలో 22 సెం .మీ.ల వర్షాపాతం పడింది. దానితో అక్కడ ఉన్న చెరువులు ఓవర్ ఫ్లో కావడం జరిగింది . ఈ విధంగా ఈ వర్షాల వల్ల లో లెవెల్ ప్రాంతాలన్నీ నీట మునగడం జరిగిందని మీకు తెలియచేసుకుంటున్నాను.

అదే మాదిరిగా, గుంటూరు జిల్లా పల్నాడు ఏరియాల్లో చాల వరకు కల్వర్ట్సు ఉన్నాయి. వర్షం ఆగకుండా కురవడం వల్ల ఆ కల్వర్టుల మీదుగా ఎంత వర్షపాతం వస్తుందో తెలియకపోవడం వల్ల వాటి మీద నుండి వెళ్లుతున్న వెహికల్స్ కొట్టుకొనిపోయాయి.

ఈ విధంగా అధ్యక్షా, రాష్ట్రంలో కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, నల్గొండ, హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాలు వరదలకు దెబ్బతిన్నాయి. దానివల్ల భయంకర పరిస్థితులేర్పడ్డాయి.

ఈ రోజు అధ్యక్షా, కుందూ నదికి విపరీతంగా వరదలు రావడం, అక్కడ నుండి ఆ నీటిని పెన్నా రివర్‌కు డైవర్టు చేసి, దాదాపు రెండు లక్షల క్యూసెక్కుల నీటిని పెన్నాలోకి వదిలివేయడం వల్ల సాధారణంగా 35 టి .ఎం సి.ల నీటి నిలువ సామర్థ్యం గల రిజర్వాయరులోకి ఒకేసారి 70 టి.ఎం .సి .ల నీటిని వదిలివేయడం వల్ల సోమశిల నుండి క్రిందకు వదిలిపెట్టడం జరిగిందని మీకు తెలియచేసుకుంటున్నాను. ఆ విధంగా ఆ ప్రాంతమంతా ముంపుకు గురికావడం జరిగింది.

అదే మాదిరిగా ఈ రోజు కె.సి .కెనాల్ ఆయకట్టు ప్రాంతం కూడ ముంపుకు గురయింది. ఆ విధంగా అక్కడ ఆందోళనకర పరిస్థితి ఏర్పడింది. కె.సి.కెనాల్‌కు దాదాపు 20,30 బ్రీచెస్ పడ్డాయి. ఇంకా ఎక్కువే పడి ఉండవచ్చునని భయపడుతున్నారు. వాటిని కనుక రిపేర్ చేయకపోతే పెట్టే పంటలన్నీ కూడ మనకు దక్కే పరిస్థితి లేదు. ఆ విధంగా అక్కడ ప్రమాద పరిస్థితులున్నాయని మీకు తెలియచేసుకొంటున్నాను. అయితే వాటిని రిపేర్ చేయడానికి కొంత సమయం పడుతుంది. నేను, నిన్న, మొన్న కూడ అధికారులతో మాట్లాడాను. పరిస్థితి ఇంకా సీరియస్‌గా ఉంది కాబట్టి దాని మీద కాన్సన్‌ట్రేషన్ చేయవలసిన అవసరం ఉంది.

ఉ. 9.40

అదే మాదిరిగా కూడా నాందేడ్ ఆ ప్రాంతంలో విపరీతమైన వర్షాలు పడడం వల్ల ఈ రోజు గోదావరిలో కూడా 3.50 లక్షల క్యూసెక్స్ వాటర్ ఇప్పటికి ఉంది. మధ్యాహ్నానికి 4.50, 5.00 లక్షలకు అది పెరిగే అవకాశం ఉంది. ఆ విధంగా విపరీతమైన వర్షాల వల్ల గోదావరి కూడా ఉప్పొంగే పరిస్థితి వస్తుందని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. ఎర్ర కాలువఅయితే భయంకరమైన వాతావరణం ఉంది. పశ్చిమ గోదావరి జిల్లాలో వర్షాలు పడుతున్నాయి. ఆ విధంగా అక్కడ ఉప్పొంగి పొరలే అవకాశాలు ఉన్నాయి. దీని వల్ల కూడా వెస్ట్ గోదావరి జిల్లాలో కొన్ని ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని మీకు తెలియజేసుకుంటున్నాను. 4, 5 రోజుల నుంచి వర్షాలు పడడం వల్ల చాలా బాధాకరమైన పరిణామం ఉంది.

హైదరాబాదు మనం చూశాము. ఉస్మా న్ సాగర్ పూర్తి కావడం, హుస్సేన్ సాగర్‌లోకి రావడం అక్కడి నుంచి క్రింది ప్రాంతం అంతా చూస్తే చాలా నష్టపోయాము. గ్రామీణ ప్రాంతాలలో ఎంత నష్టం వచ్చిందీ ఎనలైజ్ చేయగలిగాము గానీ, హైదరాబాదులో జరిగింది చూస్తుంటే మొత్తం ముంపుకు గురి పెట్టింది. నేను రాత్రి కొన్ని ప్రాంతాలు చూశాను. చాలామంది సభ్యులు చూశారు. అపార్ట్‌మెంట్స్ కట్టినవి కొన్ని చూస్తే వాటిలో సెల్లార్‌లో ఉండే వెహికల్స్ అన్నీ కూడా మట్టితో మొత్తం పూడి పోయాయి. వెహికల్స్ కనిపించడం లేదు. ఆ విధంగా సెల్లార్ ఫ్లోర్ అంతా సిల్ట్‌తో పూడుకుపోయాయని తెలియజేసుకుంటున్నాను. హైదరాబాదులో కొన్ని బ్రిడ్జెస్ పోయాయి. అలాగే కొన్ని రోడ్లు పోయాయి. అశోక్‌నగర్ అంతా కూడా 6, 7 అడుగుల మేర మట్టితో నిండిపోయి ఉంది. మెయిన్ రోడ్డులో ఉన్న కార్లు కూడా కొట్టుకు పోయిన పరిస్థితి ఉంది. అదే మాదిరిగా ఇప్పటికే వర్షాలు పడి భయంకరమైన పరిస్థితిలో ఉంటే మళ్లీ ఈరోజు ఎక్కువ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి ఈ రోజు ఉదయం ఎనిమిది గంటలకు ఫోర్‌కాస్ట్‌లో చెప్పడం జరిగింది. మాడరేట్ నుంచి హెవీ రెయిన్స్ కోస్టల్ ఏరియాలో ఉంటాయని, దాని ప్రభావం వల్ల తెలంగాణా ప్రాంతంలో ఖమ్మం, వరంగల్, నల్గొండ, మెదక్, హైదరాబాదు అదే మాదిరిగా కర్నూలు, చిత్తూరు, కడప ఈ జిల్లాలో వర్షం పడే అవకాశాలు ఉన్నాయి.

మాడరేట్ అంటే 1 నుంచి 3 సెం . మీ ఉంటుంది. అదే మాదిరిగా హెవీ రెయిన్స్ 4 నుంచి 6 సెం. మీటర్లు ఉంటుంది అని చెప్పడం జరిగింది. ఆ విధంగా ఆలోచన చేస్తే మళ్లీ హెవీ రెయిన్స్ వస్తే ఏ విధంగా ఉంటుందో అని భయం వేసే పరిస్థితి వస్తున్నది అని కూడా మీకు తెలియ జేసుకుంటున్నాను. నిన్న అంతా కూడా 24 గంటలలో విశాఖపట్నంలో 6 సెం. మీ వర్షం పడింది. తుని 5, ఒంగోలు 3, బాపట్ల 2, గన్నవరం 2, హైదరాబాదు 1 సెంటీ మీటరు నమోదు అయింది. అంటే రాత్రి అంతా కూడా మేము ఏదయితే వర్షం పడుతున్నదో దాని ప్రకారం మళ్లీ మనం చూస్తే మనకు భయంకరమైన వాతావరణం వస్తుంది.

అంతే కాకుండా ఈ రోజు చూస్తే మొత్తం డెబ్రీస్ ఉన్నాయి. అదే విధంగా సిల్ట్ కొట్టుకు వచ్చి ఒండ్రు మట్టి బురద మట్టి వచ్చి ఇళ్లల్లో కాని ఇంటి బయట కానీ భయంకరమైన వాతావరణం ఉంది. ఆ పరిస్థితిలో మళ్లీ వర్షాలు పడితే ఏ విధంగా ఆదుకోవాలో భయం వేస్తున్నది అని మీకు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ రోజు హైదరాబాదులో చూస్తే చాలా అరేంజ్‌మెంట్స్ చేశాము. ఆ విధంగా మీరు చూసినప్పుడు 114 టీమ్స్ హైదరాబాదుకు తెప్పిస్తున్నాము. నిన్న సాయంత్రం నేను కొన్ని ప్రాంతాలు చూశాను. హుస్సేన్ సాగర్ క్రింద ప్రాంతం అంతా కూడా పూర్తిగా సిల్ట్ రావడం ఇళ్లల్లోకి మట్టి వెళ్లడం, రోడ్లు అంతా కుడా మట్టితో మేట వేయడం ఇవన్ని చూస్తే వీటిని క్లియర్ చేయాలంటే చాలా సమయం పట్టే పరిస్థితి వస్తుంది. ఆ విధంగా ఆరోగ్యం దెబ్బ తినే పరిస్థితి ఇవన్ని వస్తాయి. కొన్ని కొన్ని అపార్టుమెంట్స్‌లో వారు కట్టిన బిల్డింగ్స్ వల్ల, అక్కడ కట్టిన లోపాల వల్ల కూడా మట్టి రావడం జరిగింది. కొంతమంది సెల్లార్‌లో షాపులు కట్టిన దాని వల్ల నీళ్లు అక్కడకు పోయి పైన ఉండే వారికి యాక్సెస్ లేకుండా పోయిందని మికు తెలియజేసుకుంటున్నాను.

అదే మాదిరిగా హుస్సేన్ సాగర్ క్రింద నీళ్లు పోతున్నప్పుడు కొంతమంది స్వార్థం వల్ల ఆ యొక్క సోర్స్ ఏదయితే ఉన్నదో ఆ మధ్యలో ఇళ్లు కట్టుకోవడం, కొంత మందైతే అపార్ట్‌మెంట్స్ కూడా కట్టుకోవడం జరిగింది. అశోక్‌నగర్ వెళ్లి నేను చూసినప్పుడు అందరూ కంప్లయింట్ చేశారు. కొంతమంది స్వార్థ పరులు కోర్టులను అడ్డం పెట్టుకుని, ఆ విధంగా కోర్టుల ద్వారా డైరెక్షన్ తెప్పించుకుని పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్స్ కట్టారు. ఒకరిద్దరు చెప్పిన విషయాలు చూసినా లక్ష రూపాయల విలువ చేసే రోడ్ల యొక్క మట్టి తీసుకు వచ్చి పూడ్చారని అక్కడ ఉంటే మట్టి తీసి ఇంకా ముందర వేశారని, ఆ విధంగా సోర్స్‌కి అడ్డంగా మట్టి పోయింది. నీళ్లు పోయే కాలువ పూడ్చారు. దాని వల్ల మీరు చూస్తే అక్కడ ఉన్న నీళ్లు అంతా అశోక్‌నగర్‌కు రావడం ఆ విధంగా చెప్పాలంటే ఈ హుస్సేన్ సాగర్ నుంచి క్రిందికి పోయే నీళ్లు కూడా పోకుండా ఆ విధంగా సోర్సే మారి పోయింది అని కూడా మీకు తెలియ జేసుకుంటున్నాను. ఆ విధంగా కూడా చాలా ఇళ్లు ఆ పక్కనా, ఈ పక్కనా ఉన్నవి చాలామటుకు కొట్టుకు పోయాయి. మధ్యలో ఉండే ఇళ్లల్లో భయంకరమైన వాతావరణం ఉంది. సుమారు రెండు రోజులు 48 గంటలు దగ్గర దగ్గర అందరూ కూడా మిద్దెల పైన ఉండి చాలా భయంకరంగా కాలం గడిపారు. ఇవన్నీ చూస్తుంటే హృదయం చలించిపోయే పరిస్థితి. మాటలు రాని పరిస్థితి. నిన్న నంద్యాల వెళితే నంద్యాల టౌన్‌లో చూస్తే కనుక ఆరు నెలలు, సంవత్సరం పిల్లలను చంకల్లో పెట్టుకుని కూర్చోవడానికి ప్లేస్ లేకుండా నీళ్లలో నిలబడి బాధలు పడుతున్నారు. అది చాలా బాధాకరమైన విషయం అని మీకు తెలియజేసుకుంటున్నాను. నిన్న ఒక ఎంత బాధాకరమైన విషయం అంటే కొంతమంది అపార్టుమెంట్స్‌లో పని చేసే వారు ఆ పక్కన ఉండే వారు కనీసం రెండు రోజుల నుంచీ మంచి నీళ్లు లేక, కరెంటులేక, తిండి లేక ఎంత బాధ పడాలో అంతా బాధా పడుతున్నారు అని మీకు తెలియ చేసుకుంటున్నాను. ఈ రోజు వరదలు డబ్బు ఉన్న వారినీ, లేని వారినీ, పేదవారినీ కూడా ఎవరు అనే తారతమ్యం లేకుండా అందరినీ సమానంగా చూసింది. అందరు తిండి లేకుండా, నీళ్లు లేకుండా ఎంత అవస్థ పడ్డారో వర్ణనాతీతం. మనం ఎవరమూ కూడా ఊహించని పరిణామం. ఒకేసారి అంత వర్షాలు వస్తాయని అనుకోలేదు. ఆ మధ్యలో ఎవరైతే ఇల్లీగల్‌గా ఎన్నో సంవత్సరాల నుంచి ఇళ్లు కట్టుకుని ఉన్నారో వారికి పర్మిషన్స్ ఇవ్వడం జరిగింది. ఆ విధంగా నీళ్లు పోయే దారిలో కూడా విపరీతంగా కన్‌స్ట్రక్షన్స్ కట్టారు. దాని వల్ల కూడా ఎన్నో ఇబ్బందుల పాలయ్యామని తెలయజేసుకుంటున్నాను. కొన్ని కొన్ని చూసినప్పుడు రిలీఫ్ కానీ, రెస్క్యూ కానీ, ఆపరేషన్స్ కూడా కొన్ని చేయగలిగాము.

ఇంతవరకు 15 జిల్లాల్లో 131 మంది చనిపోయారు. గుంటూరులో 34, హైదరాబాదులో 20, కడపలో 15, కర్నూలులో 12, మెదక్ 11, రంగారెడ్డి 9, కృష్ణా 5, ప్రకాశం 6, నల్గొండ 8, వరంగల్ 4, నెల్లూరు 5, విజయనగరం 2 మంది చనిపోయారు. ఇది కాకుండా నిజామాబాద్‌లో 1, కరీంనగర్‌లో 1, ఖమ్మం 1, వెస్ట్ గోదావరి 1 అన్‌కన్ఫర్మ్‌డ్‌గా ఉన్నాయి. ఎందుకంటే కన్ఫర్మేషన్ లేకుండా పెట్టకూడదు. ఆ విధంగా 131 మంది చనిపోవడం జరిగింది. మీరూ చూశారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వారు 56 మందిని కాపాడారని చాలామంది మెచ్చుకుంటున్నారు. 1, 2 పేపర్లలో కూడా వచ్చాయి. ఆ విధంగా చూస్తే ప్రభుత్వం ఊహించిన దాని కంటే ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంది. ఎంత అప్రమత్తంగా ఉన్నప్పటికీ అనుకోని విధంగా వచ్చినందువల్ల దానిని మీట్ చేయలేకపోయాము.

కర్నూలులో ఒక బస్ పైన సుమారు 56 మంది ఉన్నారు అంటే హుటా హుటిన ఇక్కడనుంచి ఎయిర్‌ఫోర్స్ వారి హెలికాప్టర్ పంపించి వారిని అందరినీ రెస్క్యూ చేసి తీసుకు వెళ్లారు. ఆ హెలికాప్టర్ అక్కడే పెట్టి ఇంకా కొంత మందిని కాపాడారు. కడపలో చూస్తే ఎంత బాధాకరమైన విషయం అంటే ఒకతను పొలంలో పని చేసుకోవడానికి వెళ్లి కొట్టుకు పోతే అతను కొట్టుకు పోవడం చూసిన అతని భార్యా ఇద్దరు పిల్లలు ఏ విధంగా చేయాలా అని బయటకు వస్తే అటు నుంచి వరదలు రావడం ఆ వరదలలో చిక్కుకు పోవడం జరిగింది. కలక్టరు కొంత మంది హెలికాప్టర్ వేసుకుని రెస్క్యూ ఆపరేషన్‌కు పోతుంటే హెలికాప్టర్ నుంచి వారు చూస్తున్న సంఘటన. 7 సంవత్సరాల పిల్లవాడిని చేతిలో పట్టుకుని, ఇంకో చిన్న అబ్బాయిని భుజం మీద పెట్టుకుని వస్తుంటే హెలికాప్టర్ నుంచి వీరు చూసి ఆ తల్లీ బిడ్డలను కాపాడాలని శత విధాల ప్రయత్నం చేశారు. హెలికాప్టర్ వారి దగ్గరకు

వచ్చినప్పుడు దానిని పట్టుకునే ప్రయత్నంలో 7 సంవత్సరాల పిల్లవాడిని వదిలి వేయడం, అతను కొట్టుకు పోవడం చూసి మనసు చలించి పైన ఉన్నవాడు పడిపోవడం ఆ విధంగా ఇద్దరూ పోవడం చూసిన ఆదుర్దాలో ఆ తల్లి కూడా వెళ్లిపోవడం – ఎంత బాధాకరమైన సంఘటన అంటే ఇది చూసినప్పుడు ఎలాంటి కరడు గట్టిన హృదయం అయినా సరే చలించక తప్పదు. ఆ విధంగా ముగ్గురూ కూడా హెలికాప్టర్ వారి పైన ఉండీ వారిని కాపాడాలి అనుకుంటూ ఉండగానే ఆ సహాయం అందుకోలేక కొట్టుకుపోయి చనిపోవడం జరిగింది.

ఈరోజు మీరు ఫోటోస్ చూశారు. హైదరాబాదులో అయితే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వారు చాలా బ్రహ్మాండంగా 15० మందిని సేవ్ చేయగలిగారు. ఇది కూడా మీరు చూస్తే ఒక బిల్డింగ్ మీద యాజిటీజ్‌గా పెట్టినట్లుగా పెట్టి అక్కడ నుంచి వారిని సేఫ్టీ ప్లేస్‌లోకి పెట్టగలిగారు. ఒకప్పుడు మనం ఇవన్నీ విన్నాము కానీ ఎప్పుడూ చూడ లేదు. ఆ విధంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ వారు చాలా బ్రహ్మాండంగా పని చేయగలిగారు. ఆ విధంగా ఎన్ని ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్స్ ఉంటే అవన్నీ కూడా మన సర్వీసులో పెట్టాము.

ఒకవైపు ఇక్రిసాట్ పరిస్థితి చూస్తే చాలా భయంకరమైన పరిస్థితి. ఇక్రిసాట్ దగ్గర వరదలు రావడం కొంతమంది కొట్టుకుపోవడం వారిని రక్షించడం కోసం ఒక ట్రాక్టర్ తీసుకు పోవడం, ఆ ట్రాక్టర్ తీసుకుపోతుంటే దారిలో వచ్చే లోపల ముగ్గురు మహిళలు ఉంటే వారిని తీసుకు రావడం, ఇంతలో ఒకరిద్దరు వెనుకకు పోవడం మళ్లీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వాళ్లంతా వారిద్దరినీ రెస్క్యూ చేశారని చెప్పి తెలియజేసుకుంటున్నాను.

ఉ. 9.50

ఈ నాడు కొన్ని చోట్లకు స్విమ్మర్సును పంపించాము. అధికారులను పంపించాము. ఒవైసీ గారు ఒక్క మాట చెప్పారు. ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టాం. నాకు ఫోన్ చేసి చెప్పారు. భయంకరమైన వాతావరణంలో ఒక పెంకుటిల్లు మీద 31 మంది ఎక్కారు. వారిలో చిన్న పిల్లలున్నారు. ఒక పక్క వాన పడుతోంది. తిండి లేదు. పిల్లలు ఏడుస్తున్నారు. ఆ ఇల్లు ఎప్పుడు కొలాప్స్ అవుతుందో తెలియని పరిస్థితి. అక్కడకు 'ఫుడ్ ప్యాకెట్స్' వేస్తే, బిల్డింగు కాదు కాబట్టి, పెంకుల మీద నుంచి స్లోపులో జారిపోయి నీళ్లలో పడిపోయే పరిస్థితి. ఆ పరిస్థితులలో వారు 6 గంటల సమయంలో చెబితే, ఇక్కడ నుండి డి.జి.ని పంపించి 'గ్రేహౌండ్సు' ని పంపించడం జరిగింది. వారి ప్రయత్నంలో పెంకుటిల్లు మీది రేకులు పడిపోయి వారికి దెబ్బలు తగిలేయి. ఆ విధంగా వారిని కాపాడిన పరిస్థితి ఉంది. అక్కడ ఆ వ్యక్తితో మాట్లాడితే మనసు చలించిపోయింది. అతడు ఒకటే అన్నాడు. 'వర్షం పడుతోంది, మళ్లీ తుంపర ప్రారంభమైంది, నేను ఏమవుతానో నాకే తెలియదు, ఇల్లు ఎప్పుడు పడిపోతుందో తెలియదు, తినడానికి బ్రెడ్ కూడా లేదు, అది లేకపోయినా ఫరవాలేదు, కనీసం కప్పుకోడానికి ఒక బెడ్‌షీట్ ఉంటే చాలు, కప్పుకుంటాము ' అని అతడు చెబుతూవుంటే అది ఎంత బాధాకరం, ఎంత హృదయవిదారకమో అర్థమవుతుంది.

ఈ విధంగా ఎంతో మంది ఉన్నారు. ఆళ్లగడ్డలో 11 మంది చెట్టు మీద కూర్చుని ఉండిపోతే వారిని రక్షించడం జరిగింది. ఈతగాళ్లను పంపించి, భయంకరమైన పరిస్థితులలో కాపలా కాస్తూ చెట్టు మీద కూర్చున్న వారిని రక్షించడం జరిగింది. గుంటూరులో, వరంగల్లులో 2 వెహికిల్సు పోవడం, దాని కోసం ఐ.ఎ.ఎఫ్. హెలికాప్టర్లు, 10 బోట్లు మొత్తం డిప్లాయి చేయడం జరిగింది. నేను చెప్పింది నాకు తెలిసిన కొన్ని సంఘటనలు మాత్రమే.

కారంపూడి వెడితే నాగార్జునసాగరు వాటర్ పోయే కోర్సు ఉంది. దానితోబాటు ప్రక్కనే అడవులలో నుంచి వాటర్ చాలా విపరీతంగా రావడం వల్ల అది తన కోర్సును మార్చుకుంది. అందువల్ల అక్కడ ఉన్న ఒక లాడ్జిలో ఉండే 10 మంది లాడ్జి పైకి ఎక్కారు. తదుపరి మొత్తం బిల్డింగు కొలాప్సు కావడం, ఆ పది మందిలో ఒక్కరు తప్ప మిగిలిన వారి డెడ్ బాడీస్ అన్నీ దూరంగా

రికవర్ కావడం జరిగింది. ఈ విధంగా రాష్ట్రంలో మొత్తం మీద భయంకరమైన పరిస్థితులు ఉన్నాయి. వరదలు వచ్చాయి. ఎవరూ ఊహించని విధంగా వర్షపాతం సంభవించిందని మీకు తెలియజేసుకుంటున్నాను. ఈ పరిస్థితులలో 98,079 మంది మనుషులను రెస్క్యూ చేయడం జరిగింది. 189 రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేసుకున్నాం . డ్రింకింగ్ వాటర్, ఆహారం, మెడికల్ టీమ్సును ఏర్పాటు చేసుకున్నాం . 762 టీమ్సును పంపించాం . అయితే మొదటి ఇన్ఫర్మేషను ఇంకా రావలసి ఉంది. ఇళ్లన్నీ తడిసిపోయి, మళ్లీ వర్షం పడితే నానిపోయి రెండు మూడు గంటల్లో పడిపోయే పరిస్థితి ఉంది. 35,667 ఇళ్లు ఈ విధంగా రిపోర్టయ్యాయి. కొన్ని పూర్తిగా డ్యామేజయ్యాయి. 2,886 గ్రామాలు దెబ్బతిన్నాయి. ఒక లక్ష కుటుంబాలు దెబ్బ తిన్నాయి. ఇంకా ఎక్కువ వుంటే ఉండవచ్చును కూడా. ఇదంతా వరదల తాకిడి వల్ల, ఎక్కువ వర్షాల వల్ల, మొత్తం అంతా జలమయం కావడం వల్ల, వాటి మధ్య ఉండిపోవడం వల్ల జరుగుతోంది. అదే మాదిరిగా 5,368 పశువులు కడప, కర్నూలు, నల్గొండ, కృష్ణా, మెదక్, ఖమ్మం, గుంటూరు, కరీంనగర్ జిల్లాలలో చనిపోయాయి. 2,389 రోడ్లు దెబ్బతిన్నాయి. బ్రీచెస్ పడ్డాయి. 7,435 కిలోమీటర్ల రోడ్లకు 2,389 బ్రీచెస్ పడ్డాయి. హెలికాప్టర్ మీద నుంచి చూశాను, చిలకలూరిపేట వద్ద మద్రాసు, కలకత్తా నేషనల్ హై వే మీద బ్రీచెస్ పడి, అక్కడ వేస్తున్న అప్రోచ్ రోడ్డు ఈ విపరీతమై న వరదల వల్ల కొట్టుకుపోవడం జరిగింది. ఆ పక్క, ఈ పక్క హైవే మీద 6 కిలోమీటర్లు వాహనాలు 4 రోజుల నుంచి స్తంభించి పోయాయి. వారికి తిండి లేక ఎన్నో ఇబ్బందులు పడుతూంటే, నిన్న వాన తగ్గేక, ఉదయం నుంచి ఇమీడియెట్‌గా పనిచేసి, ఈ ఉదయం 7 గంటలకు ట్రాఫిక్‌ను తిరిగి రిలీజ్ చేశారు. ఎన్నో వాహనాలు, కాజ్‌వేస్, కల్‌వర్ట్సు డ్యామేజయ్యాయి. ట్రాఫిక్ జామ్సు అయినాయి.

ఈ విపరీతమైన వర్షాల వల్ల 1578 మైనర్ ఇరిగేషన్ ట్యాంక్సు పంచాయత్‌రాజ్‌వి గాని, ఇరిగేషను చెరువులు గాని దెబ్బతిన్నాయి. కొన్ని పాక్షికంగా దెబ్బ తిన్నాయి, కొన్ని పూర్తిగా దెబ్బతిన్నాయి, కొన్నింటిలో నీరు పూర్తిగా వెళ్లిపోయాయి. ఈ విధంగా ఇబ్బందులు కలిగాయని మీకు తెలియజేసుకుంటున్నాను. 187 రూరల్ వాటర్ సప్లయి స్కీమ్సు డ్యామేజయ్యాయి. ఆ విధంగా కొన్ని చోట్ల నీళ్లు లేక ఇబ్బందులు పడ్డారు. మోటార్సు పాడైపోతే రిపేర్లు చేయించడం జరిగింది. మళ్లీ కనెక్షన్సు ఇవ్వడం జరిగింది. 902 ట్రాన్స్‌ఫార్మర్సు, 28 సబ్‌స్టేషన్సు పూర్తిగా డ్యామేజయ్యాయి. 33 కెవి లైన్సు 225, 11 కెవి లైన్సు 600 మొత్తం డ్యామేజయ్యాయి. 6 టౌన్సులో పవర్ సప్లయి దెబ్బ తింది. 498 గ్రామాలలో పవర్ సప్లయి దెబ్బ తింటే, 239 గ్రామాలలో ఇప్పటికే రెస్టోర్ చేయడం జరిగింది.

అదే మాదిరిగా పంటలు విపరీతంగా పాడయ్యాయి. రెడ్ గ్రామ్, గ్రీన్‌గ్రామ్, వరి చాలా వరకు దెబ్బ తిన్నాయి. కొన్ని పంటలు చేతికి వచ్చే సమయం . పప్పుధాన్యాలు ఇప్పుడిప్పుడే హార్‌వెస్టు చేసుకునే సమయం . అవన్నీ పోయాయి. వరి విషయం పూర్తిగా ఇప్పుడే చెప్పలేము , ఎందుకంటే , ఇప్పటికీ ముసురు పట్టుకుని, నీళ్లలో ఉన్నాయి పంటలు. మళ్లీ వర్షాలు పడుతున్నాయి. నిన్న బాపట్ల, తెనాలి, పొన్నూరు ఏరియాలకు పోయి చూస్తే పంటలన్నీ దెబ్బ తిన్నాయి. వరి ముంపుకు గురైంది. రాష్ట్రం అంతా ఈ విధంగా విపరీతమైన పరిస్థితి నెలకొని ఉందని తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు పరిస్థితి చూస్తే, ఒక లక్షా 782 వేల ఎకరాల వరి నీటి ముంపుకు గురైంది. మిగిలిన పంటలు కూడా నష్టపోయాయి.

ఇవన్నీ చూస్తే, సుమారు రూ.600 నుంచి రూ.700 కోట్ల వరకూ తాత్కాలికంగా మొదటి ప్రైమరీ ఎస్టిమేట్సు తయారయ్యాయి. రూ.700 దగ్గరగా నష్టం వచ్చే పరిస్థితి ఉంది. అయితే హైదరాబాదు ప్రాపర్టీ నష్టం సెపరేట్‌గా చూడాల్సిన అవసరం ఉంది. హైదరాబాదు పరిస్థితి చూస్తే, మనకు తెలియని నష్టం చాలా భారీగా ఉంది. ఈ రోజు వరకూ నష్టం పూర్తి వివరాలు అంచనా వేయడానికి పూర్తి ఇన్ఫర్మేషను లేదు. ఇళ్లు పడిపోయాయి. కార్లు, ఇతర వాహనాలు బాగా దెబ్బ తిన్నాయి. రోడ్లు భయంకరంగా దెబ్బ తిన్నాయి . ఇళ్లల్లో వస్తువులు నానిపోయి, సర్వనాశన మయ్యాయి. కాబట్టి, హైదరాబాదు పరిస్థితి ఇంకా ఎనలైజు చేయాల్సిన పరిస్థితి ఉంది. మనకు ఇంతవరకూ అందిన సమాచారం ప్రకారం ఈ విధంగా ఉంది.

అదే మాదిరిగా ఈరోజు చూస్తే, రాష్ట్రం మొత్తం మీద ఎప్పటికప్పుడు డైరెక్షన్సు ఇస్తున్నాము. రెండు మూడు సార్లు వీడియో కాన్ఫరెన్సులు పెట్టి కలెక్టర్లకు క్లారిటీ ఇచ్చాము. ఇచ్చి, ఏమేమి చేయాలో చెప్పాము.

శ్రీ సయ్యద్ సజ్జాద్(కార్వాన్) :- మా నియోజక వర్గం గురించి చెప్పలేదు.

మేడమ్ స్పీకర్ :- కూర్చోండి, వారిని పూర్తి చెయ్యనివ్వండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అలాగే హైదరాబాదులో వారు చెప్పినట్లు కార్వాన్, ముషీరాబాదు, హిమాయత్‌నగర్, కంటోన్‌మెంటు ప్రాంతాలు బాగా దెబ్బతిన్నాయి. ఇవి కాకుండా కొన్ని నియోజకవర్గాలు దెబ్బ తిన్నవి ఉన్నాయి. ముఖ్యంగా కార్వాన్‌లో ఇంకా చాలా ఇళ్లు ముంపుకు గురయ్యాయి. ఈ రోజు మధ్యాహ్నం ఆ ప్రాంతాలకు వస్తున్నాను. మొత్తం తిరుగుతాను. జిల్లాలకు ఇప్పుడు పోవడం లేదు. ఎందుకంటే హైదరాబాదు పరిస్థితి చాలా సీరియస్‌గా ఉంది. 114 టీమ్సును తెప్పించాము. కరీంనగరు, వరంగల్లు, ఖమ్మం, నిజామాబాదుల్లో టీమ్సును డిస్టర్బు చేసే పరిస్థితి లేదు. ఎందుకంటే గోదావరి పొంగే పరిస్థితి ఈ వర్షాల వల్ల వచ్చింది. ఎప్పుడు వరదలు వస్తాయో తెలియని పరిస్థితి అక్కడ ఉంది. కాబట్టి ఆ జిల్లాల అడ్మినిస్ట్రేషనును అక్కడే ఉండమన్నాం . ఈ రోజు అనంతపురం నుంచి 11 టీమ్సు, చిత్తూరు నుంచి 12 టీమ్సు, మహబూబునగరు నుంచి 12, ఆదిలాబాదు నుంచి 11, శ్రీకాకుళం నుంచి 10, విజయనగరం నుంచి 10, విశాఖపట్నం నుంచి 10, తూర్పు గోదావరి నుంచి 15, పశ్చిమ గోదావరి నుంచి 10, కృష్ణా నుంచి 5, ప్రకాశం నుంచి 8 టీమ్సును మొత్తం 114 టీమ్సును హైదరాబాదుకు రప్పిస్తున్నాము.

ఉ. 10 .00

రాత్రి బయలుదేరారు . ఉదయం 10 గంటలవరకు ఇక్కడ వుంటారు . విశాఖపట్టణం నుండి ఫ్లైట్‌లో రమ్మన్నాము . అలాగే చిత్తూరు నుండి బెంగుళూరు నుండి, మద్రాసు నుండి రమ్మని చెప్పడం జరిగింది ఇందులో ఒక జాయింట్ కలక్టరు, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టరు, డి ఎఫ్ ఓ,వీరు కాక ఒక ఎంఆర్ ఓ, ఎండి ఓ కలిపి మొత్తం 5 మంది సభ్యుల టీంగా రమ్మని చెప్పడం జరిగింది ఇటువంటివి 114 టీంలు మధ్యాహ్నం వరకు ఇక్కడకు వస్తాయి . మునిసిపల్ కార్పోరేషన్ వారు ఏదయితే అరేంజ్ చేశారో, దానికి అదనంగా 200 రిక్విజిషన్ తీసుకోమని చెప్పాము . 200 లారీలను, టిప్పర్లను తీసుకోవడం జరుగుతోంది . మహబూబ్ నగర్ నుండి మూడువేల మంది లేబర్‌ను తెప్పించమని చెప్పాము . ఈ క్లీనింగ్ పనులకు వారిని నియమించడం జరిగింది ఇండ్లలోకి నీళ్లు వెళ్లినదానిని లిఫ్ట్‌చేయడం కోసం పంపుసెట్లు, ఆయిల్ ఇంజన్లు, ఫైర్ ఇంజన్ల ద్వారా ఎక్కడికక్కడ నీళ్లు తోడమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది 13 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను 13 మండలాలలో పెట్టాము . వారికి సపోర్టింగ్‌గా, 7 మంది మంత్రులను పెట్టి వారిని ఆ ప్రాంతాలలో తిరిగమని చెప్పడం జరిగింది నిన్నయితే సీతారాం గారు తిరిగారు, బ్రహ్మగారు మాతోనే వున్నారు . అక్కడే వుండి రిలీఫ్ ఆపరేషన్స్ చేపట్టాలని చెప్పినపుడు ఉదయం 7 గంటలకే వెళ్లిపోయారు నేను మధ్యాహ్నం వచ్చేప్పటికి కొంత యాక్షన్ తీసుకోమని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను త్రాగునీటి విషయంలో ఎటువంటి కంట్యామినేషన్ లేకుండా ఎన్ని ట్యాంకర్లు కావాలంటే అన్ని అరేంజ్ చేయాలని చెప్పాము . అదేమాదిరిగా ట్రాన్స్‌కో కు కూడా ఎక్కడ స్ట్రీట్‌లైట్లు లేకపోతె, ఎక్కడ అపార్ట్‌మెంట్స్‌లో లైట్లు లేకపోతే వెంటనే అక్కడి వర్క్ చేయాలని కోరాము వారు ఆ కార్యక్రమాలు చేపట్టారు త్రాగునీటికి పెద్ద ఇబ్బంది లేకుండా ట్యాంకర్లు పెట్టి కొంతవరకు మేనేజ్ చేయగలుగుతున్నాము . కరంటు విషయంలో వచ్చిన ఇబ్బందులను కూడా సార్టవుట్ చేస్తారనే నమ్మకం ఉంది . నీళ్లలో పేరుకొనిపోయిన సిల్ట్‌ను తీయడం చాలా ప్రధానమయింది . ఇది తీయకపోతే,

జబ్బులు రావడం, ఆరోగ్యం బాగాలేని పరిస్థితి ఇప్పటికే వుంది . అందువలన 114 మంది డాక్టర్లను రమ్మన్నాము . దీనివలన ఎక్కువ డాక్టరు టీములు ఇక్కడ వుండే పరిస్థితి వుంది .

చాలా బాధాకరం . కొందరికి సర్వం పోయింది, బట్టలు నానిపోయి, ఇంట్లోవస్తువులు నానిపోయి, కట్టుబట్టలతో రోడ్డుమీన నిలబడే పరిస్థితి వుంది నేను స్పష్టంగా చెప్పడం జరిగింది .. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా, పేద ధనిక తారతమ్యం లెకుండా రు 250 లు బట్టలకు, రు 250 లు వస్తుసామగ్రికి, 20 కిలోల బియ్యం ఉచితంగా ఇవ్వాలని స్పష్టమయిన ఆదేశాలు ఇచ్చాము . ఈ ఉదయం నుండి ప్రారంభించమని చెప్పాము ఎవరయినా శాసనసభ్యులు ఇక్కడ ఉంటే వారు వెళ్లి ఆ కార్యక్రమంలో పాల్గొనవచ్చు . ఇండ్లు పూర్తిగా దెబ్బతిన్నవారికి రు .1000 లు, పాక్షికంగా దెబ్బతిన్నవారికి రు 500 లు ఇవ్వమని చెప్పాము . బిపిఎల్ గానీ ఎపిఎల్ గానీ రు 500 ఇవ్వాలని ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశాము . వాళ్లు బాధలలో వున్నారు . ఇండ్లలోకి నీళ్లు వెళ్లి వస్తువులన్నీ నానిపోయిన పరిస్థితిలో ఎందుకూ పనికిరావు కాబట్టి రు 500 లు, 20 కిలోల బియ్యం ఇమీడియట్‌గా ఇస్తారు . షాపులు దెబ్బతిన్నవారికి రు 1000 లు ఇవ్వాలని చెప్పాము చనిపోయిన వారికి రు . ఒకలక్ష ఎక్స్‌గ్రేషియాగా ఇవ్వాలనీ, చిన్న పిల్లలయితే రు 50,000 లు ఇవ్వాలని అన్నాము కుటుంబంలో ఇద్దరుముగ్గురు చనిపోయినా అందరికి ఇవ్వాలని అన్నాము . ఆపద్బంధు స్కీములో వున్నవారికి అందులో నుండి, లేనివారికి సిఎం రిలీఫ్ క్రింద ఇస్తున్నాము . మీరు ఈరోజు స్టేట్‌మెంటు చూచి వుంటారు . ప్రధానమంత్రిగారు చనిపోయినవారి కుటుంబాలకు రు 50,000 ఆర్థికసహాయం ఎనౌన్స్ చేశారు .

వ్యవసాయ పంటలకు సంబంధించి దెబ్బతిన్నపంటలకు బజ్రా, రాగి, ఆముదం లకు హెక్టారుకు రు 700 లు, 50 శాతం కంటే ఎక్కువ డ్యామేజి అయినప్పుడు రు 750 హెక్టారుకు ఇవ్వాలని చెప్పాము . వరి, వేరుశనగ, రెడ్‌గ్రాం, సన్‌ఫ్లవర్, సోయాబీన్, మైజ్ పంటలకు 50 శాతం డ్యామేజయితే హెక్టారుకు రు 1000 ఇవ్వాలని చెప్పాము పత్తి, చెరకు, పసుపు, అరటి, మిరపకాయలు, కూరగాయలు, ఉల్లిగడ్డలు, పూలు, బొప్పాయి, పంటలకు హెక్టారుకు రు 1250లు ఇవ్వాలనీ, హార్టికల్చర్‌లో నర్సరీలు 90 శాతం దెబ్బతిన్నపుడు రు 1200 ఇవ్వాలనీ చెప్పాము. సిట్రస్, మామిడి, జీడిమామిడి, సపోటా, జామ తోటలకు హెక్టారుకు 50 శాతం పైగా డ్యామేజి జరిగినపుడు రు 2800 లు ఇస్తారు . కొబ్బరి చెట్లయితే ఇంతవరకు దెబ్బతినలేదు గానీ ఎక్కడయినా పోతే చెట్టుకు రు 150 లు ఇవ్వాలనీ, తమలపాకు తోటలు సెంటుకు రు 55 లు ఇవ్వాలనీ, ఇసుకమేట వేసినచోట చిన్నకారు రైతులకు రెండు హెక్టార్లకు రు 2500 లు ఇవ్వాలనీ, మిగిలింది బ్యాంకులోను ఏర్పాటుచేయాలని అన్నాము లూమ్‌గానీ, యార్న్‌గానీ దెబ్బతింటే రు .750 లు యార్న్ మాత్రమే దెబ్బతింటే రు 500 లు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చాము .

దీనిప్రకారం హైదరాబాదులో ఎన్యూమరేషన్ ప్రారంభించాలని అన్నాము వీలయినంత త్వరగా రిహ్యాబిలిటేషన్ ఇచ్చి ఆదుకోవాలని చెప్పడం జరిగింది . నగరంలో చాలా ఇండ్లు పోయాయి. మూసీ రివర్ దగ్గర చాలాసార్లు పోయాయి. మళ్లీ ఇబ్బంది లేకుండా శాశ్వతంగా ఆదుకోవాలంటే ఏమిచేయాలో ఆలోచిస్తాము . అది కూడా యాక్షన్‌ప్లాన్ తయారుచేసి ఈరోజు రేపటిలో ఫైనలైజ్ చేసే అవకాశం ఉంది . ఈ రోజు మధ్యాహ్నం బ్యాంకర్లతో మాట్లాడాలని అనుకొన్నాము . మధ్య తరగతి కుటుంబాలకు ఇండ్లు పూర్తిగా పోయాయి . వారికి రు 25 వేలు గానీ, రు 50 వేలు గాని ఇప్పించితే మళ్లీ రిహ్యాబిలిటేషన్ అవకాశం రాని విధంగా ఉంటుంది . ఇది కూడా వర్కవుట్ చేస్తున్నాము . రిలీఫ్‌కు సంబంధించి కంట్రోల్‌రూం హైదరాబాదులో ఎంసిహెచ్ ద్వారా పెట్టాము రిలీఫ్ కమిషనరేట్ దగ్గర మరొక కంట్రోల్‌రూం పెట్టి రాష్ట్రం అంతా మానీటర్ చేస్తున్నాము . మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, బండ్స్ పూర్తిగా రెస్టోర్ చేసుకోవలసిన అవసరం ఉంది రోడ్లను కల్వర్టులను రిపేర్ చేసుకొని ట్రాఫిక్‌ను రెస్టోర్ చేసుకోవలసిన అవసరం ఉంది . విద్యుచ్ఛక్తిని అన్ని ప్రదేశాలలో ఇచ్చి తిరిగి నార్మల్‌కు తేవాలి . త్రాగునీటికి కూడా పర్మినెంట్‌గా చర్యలు చేపట్టవలసి వుంది . మొన్నటి వరకు క్యాంపులు పెట్టి భోజనం పెట్టాము

ఈరోజు కూడా రిహ్యాబిలిటేషన్ చర్యలు చేపట్టి వీలయినంత త్వరగా వీటిని పూర్తిచేస్తాము . ఇది కాకుండా పర్మినెంట్ రెస్టోరేషన్ అవసరం . ఏదయితే మైనర్ ఇరిగేషన్ స్కీములు, రోడ్లు డ్యామేజి అయినచోట వెంటనే చర్యలు తీసుకోవాలి . కొన్ని టౌన్లయితే చాలా భయంకరమైన వాతావరణం రోడ్డు పూర్తిగా పోయింది మెటల్ కూడా మిగలలేదు బిటి కొట్టుకుపోయింది . పోయిన కల్వర్టులు, బ్రిడ్జిలు, రోడ్లు భారీ ఎత్తున రిపేర్ చేయాల్సిన అవసరం ఉంది . అందుకనే ఈ విషయంలో ఉదయం ప్రధానమంత్రిగారితో ఫోన్లో మాట్లాడాను . వారు చాలా స్పష్టంగా చెప్పారు అగ్రికల్చర్ అండ్ రిలీఫ్ మినిస్టరుగారిని పంపుతున్నాను . ఈరోజుతో పార్లమెంటు ఐపోతుంది రేపు ఉదయం వారు వచ్చి చూచిన తరువాత రిపోర్టు వచ్చిన వెంటనే ఇమిడియట్‌గా స్టెప్స్ తీసుకుంటామని ప్రధానమంత్రిగారు హామీ ఇచ్చారు .

ఉ.10.10

అదేవిధంగా ఈ రోజు ఉదయం నితీష్‌కుమార్‌గారు వచ్చారు, వారితో రెవిన్యూ మినిస్టర్ గారిని పంపించాము. వారు రాష్ట్రమంతా చూసి వస్తున్నారు, ఈవెనింగ్ నన్ను కలుస్తున్నారు. కలిసిన తరువాత మీరు చెప్పిన విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రానికి ఏ విధంగా ఎక్కువ సహాయం రావాలనే విషయంలో ప్రయత్నం చేస్తాము. అదేవిధంగా రిలీఫ్ డిపార్ట్‌మెంట్ వారు ఎప్పటికప్పుడు సెంట్రల్ రిలీఫ్ కమిషన్‌తో టచ్‌లో వున్నారు. ఆ విధంగా మొత్తం ఇన్‌ఫర్‌మేషన్ ఇస్తున్నారు. కాబట్టి ఈ రోజు ఈ విధమైన సమస్యలున్నాయి. ఈ సమస్యలకు తోడు ఈ రోజు ఎక్కువగా వర్షాలు పడుతున్నాయి. నేను హౌజ్‌లోకి వచ్చేముందు భద్రం గారితో మాట్లాడాను. '' సిట్యువేషన్ చూస్తే మళ్లీ 'బే ఆఫ్ బెంగాల్'లో 'డిప్రెషన్' లాగ వుంది, ఇది ఇన్‌టెన్సిఫై అవుతుందేమో చెప్పలేము కాని, రాబోయే 24 నుంచి 36 గంటలలో చాలా చోట్ల మాడరేట్ నుంచి హెవీ రెయిన్స్ పడతాయని '' అన్నారు .

నేను ఇంతకు ముందే చెప్పాను. మాడరేట్ అంటే, 1 నుంచి 3 సెంటీమీటర్లు, హెవీ అంటే 4 నుంచి 6 సెంటీమీటర్లు. ఐ అండ్ పి వారు ఇచ్చే ఇన్‌ఫర్మేషన్ మాడరేట్ కాని, హెవీ కాని అని అంటున్నారు. కాని ఎంత పడుతుందో చెప్పలేకపోతున్నారు. హైదరాబాదులో కూడా 4 సెం.మీ. పడుతుందని చెప్పారు. ఇప్పుడే నేను మినిస్టర్‌గారితో మాట్లాడితే, ఈస్ట్, వెస్ట్ గోదావరిలలో ఎక్కువగా రెయిన్స్ పడుతున్నాయని అన్నారు. ఈ రోజు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి వుంది. మళ్లీ ఎక్కువగా వర్షాలు పడితే అన్ని రిజర్వాయర్లు -- మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించినవి కాని, మేజర్ ఇరిగేషన్‌కు సంబంధించి కాని, నాగార్జునసాగర్, శ్రీశైలం తప్ప, అన్నీ ఫుల్ అవుతాయి. అన్నీ ఫుల్ అయి, ఉధృతంగా వర్షం వస్తే ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి వుంది. మీరందరూ సజెషన్స్ ఇవ్వండి. ఇంకా ప్రభుత్వం ఏ విధంగా స్పందించాలి, ఏ విధంగా పోతే మనం దీనిని ఎదుర్కోగలుగుతామో సజెషన్స్ ఇవ్వమని కోరుకుంటునన్నాను. మీరందరూ జిల్లాలకు వెళ్లారు, నియోజక వర్గాలకు వెళ్లారు, అక్కడ వాస్తవ పరిస్థితులను చూసారు. నేను కొన్ని ప్రదేశాలను మాత్రమే చూడగలిగాను. కాని మీరు ఇంకా డిటెయిల్డ్‌గా వెళ్లారు, చాలా వరకు చూసారు కాబట్టి మీ అభిప్రాయాలను చెప్పగలిగితే, మనం ఏ విధంగా చేయగలుగుతామో ఆ విధంగా చేయవచ్చునని తెలియజేసుకుంటున్నాను. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. కె.లక్ష్మణ్ : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలవల్ల దాదాపు 13 జిల్లాలలో వందలాది గ్రామాలు ముంపునకు గురి కావడం, అనేక గ్రామాలు జలమయమవడం, లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులు కావడం, దాదాపు 150 మంది వరకు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఈ జల ప్రళయంలో అనేక మంది తమయొక్క హృదయ విదారకమైన బాధలను వ్యక్తం చేయడం, పంటలు కూడా భారీగా నష్టపోవడం, దానితోపాటు పశువుల పశుగ్రాసం కూడా తీవ్రంగా నష్టపోవడం జరిగింది. ముఖ్యంగా గుంటూరు, హైదరాబాదు, నల్గొండ, కడప, మెదక్, కృష్ణ, రంగారెడ్డి, ఒంగోలు, వెస్ట్ గోదావరి, ఖమ్మం, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు ఈ వరద తాకిడికి గురై జనజీవన మంతా స్తంభించిపోవడం జరిగింది. అదేవిధంగా కనీవినీ ఎరుగని రీతిలో

మొట్టమొదటసారిగా రాష్ట్ర రాజధానియైన హైదరాబాదులో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం ప్రజలను కలతకు గురి చేస్తున్నది. వారు ఆందోళనకు గురవుతున్నారు.

22వ తేదీ రాత్రి వర్షం కురిసినపుడు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా అంత పెద్దఎత్తున వర్షం రావడం జరిగింది. 1954లో 19 సెంటీ మీటర్ల వర్షం కురిసింది. అది అన్నిటికంటె ఎక్కువని చెప్పినప్పటికీ 1971లో కూడా హైదరాబాదులో ఇటువంటి పరిస్థితి వచ్చి, వరద తాకిడికి ట్యాంక్‌బండ్ సైతం కూలిపోయిన వార్తలు ఆ రోజున వ్యాపించి హైదరాబాదు ప్రజలందరూ "పానీ ఆరా భాగో భాగో " అని నౌబత్ పహాడ్‌కు చేరుకోవడం మా చిన్నతనంలో మరచిపోలేని సంఘటనలు. అంతకంటె ఎక్కువగా ఈ రోజు ఇంత పెద్దఎత్తున వర్షం రావడం, ఎవరూ కూడా పసిగట్టలేకపోవడం, సకాలంలో ఈ వర్షం పట్ల ప్రజలను అప్రమత్తం చేయలేకపోయారనే భావన ప్రజలలో నెలకొని వున్నది. ఈ సంఘటనల పట్ల మేము మా పార్టీ తరపున బాధితులకు సానుభూతిని, ప్రాణాలు కోల్పోయిన వారికి మా సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, ఈ పరిస్థితిని దీటుగా సమర్ధవంతంగా ఎదుర్కొనడానికి ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టవలసిన అవసరం ఎంతైనా వుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

22వ తేదీ రాత్రి వర్షం కురిసిన తరువాత 23వ తేదీన అసెంబ్లీలో ప్రస్తావన తీసుకురావడం జరిగింది. రాత్రికి రాత్రి ఇళ్లు జలమయమవడం వల్ల ప్రజలు అనేక మంది తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఇళ్లను వదిలిపెట్టి వెళ్లడం, కొంతమంది ఇళ్ల కప్పులపైన రాత్రంతా గడిపిన సంఘటనలవల్ల ఆ రోజు సభనుంచి వెళ్లడానికి అనుమతి తీసుకుని, వాస్తవ పరిస్థితులను అవగాహన చేసుకోవడానికి బయలుదేరివెళ్లడం జరిగింది. నేను స్వయంగా 23వ తేది ఉదయం అసెంబ్లీకి వచ్చేముందు వర్షాలు, వరదలకు గురైన ప్రాంతాలను సందర్శించి, ఇక్కడకు వచ్చి, మళ్లీ బయలుదేరిన తరువాత ఉదయం 10 గంటలకు కూడా హుసేన్ సాగర్ నాలాను ఆనుకుని వున్న ప్రాంతాలు కాని, ట్యాంక్‌బండ్ యొక్క పరిస్థితి ఆ విధంగా వున్న వాస్తవ విషయం గురించి కాని ఎవరూ పసిగట్టలేకపోయారు.

నేను బస్తీలో పర్యటిస్తున్నపుడు అనేక ప్రాంతాలనుంచి ఫోన్స్ రావడం, క్రమేణా వాటర్ లెవెల్స్ పెరిగిపోతున్నాయని, ట్యాంక్‌బండ్‌నుంచి వచ్చే నీరు విపరీతమైన ప్రెషర్‌తో ప్రవహిస్తోందని ప్రజలు చెబితే కూడా, క్రమేణా అదే తగ్గుతుందని ఆశించాము. కాని, వాస్తవంగా ఉదయంనుంచి ఆ నీటి ముంపుకు అనేక బస్తీలు గురికావడం, ప్రధానంగా హుసేన్‌సాగర్ నాలాకు ఆనుకుని వున్న బస్తీలు అన్నీ -- వైశ్రాయ్ హొటల్ మొదలుకుని, సుభాష్‌చంద్రబోస్ నగర్, సబర్‌మతి నగర్, అరుంధతి నగర్, అశోక్‌నగర్, చిక్కడపల్లి, నారాయణగూడా, బర్కత్‌పుర ప్రాంతాలలో వేలాదిమంది ప్రజలు అనేక సంవత్సరాలుగా తమ నివాసాలను ఏర్పాటు చేసుకుని జీవించడం జరుగుతోంది. ఒక్కసారిగా వచ్చిన వరద నీటికి వారి నివాసాలన్నీ జలమయమవడం జరిగింది. కాని ప్రజలు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో కొన్ని సూచనలు చేసినట్లయితే, తమకు వాస్తవ విషయాలను తెలిపినట్లయితే, తాము జాగ్రత్త పడి, తమ ఏర్పాట్లను తాము చేసుకుని వుండేవారమని తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. ఎవరూ ఊహించని విధంగా 24 సెం .మీ . వర్షం పడడంతో అనేకమందికి ఇబ్బంది కలిగిన విషయం వాస్తవం . నగరం నడిబొడ్డులో వున్న చిక్కడపల్లిలో, మా బస్తీలో, మా ఇంటినుంచి ఫోన్ రావడం జరిగింది. అక్కడంతా జలమయమై, మా కుటుంబ సభ్యులు ఫోన్ చేస్తే కూడా మీ సొంత ఏర్పాట్లు మీరు చేసుకోండి, నేను బస్తీలో తిరుగుతున్నానని చెప్పడం జరిగింది. బోట్స్ సహకారంతో మా బస్తీలో వున్నవారికి వేరే చోట్ల పునరావాసం కల్పించడం జరిగింది. వాస్తవంగా అర్ధరాత్రి కొన్ని చోట్ల వర్షం ఎక్కువగా పడినపుడు కొన్ని సూచనలు ఇవ్వగలిగారు. ఈ ప్రవాహం ఉధృతి ఎక్కువై ప్రక్కనే వున్న బస్తీలు జలమయమైతే ఎవరూ చెప్పలేకపోయారు. దానివల్ల కొన్ని ఇబ్బందులు కలిగిన విషయం వాస్తవం . అయితే ఈ సందర్భంగా నేను 1, 2 విషయాలను ప్రస్తావించదలచుకున్నాను.

(డా. ఎం .వి.కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు.)

ఉ. 10 .20

ఇదంతా కూడా ప్రకృతి వైరీత్యాల వలన జరిగిన సంఘటన కాబట్టి నేను రాజకీయాల జోలికి పోదలచలేదు . దీనిని అంతా సంఘటితంగా, సమర్థవంతంగా ఎదుర్కోవలసి ఉంది . రాజకీయాలకు అతీతంగా మానవతా దృక్పధంతో, దృష్టితో ఈ ఛాలెంజిని తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది . మారుమూల గ్రామీణప్రాంతాల నుండి పొట్టచేతబట్టుకొని, ఉపాధికోసం, తమ జీవన పరిస్థితులు గ్రామాలలో అనుకూలంగా లేకపోవడం వలన మన భాగ్యనగరానికి తరలివస్తే, కొందరు స్వార్థపరులు వా రి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, హుసేన్‌సాగర్ నాలాను ఆనుకొన్న స్థలంలో వీరి దగ్గర డబ్బులు తీసుకొని ఆశ్రయం చూపించిన దాని ఫలితంగా పరిస్థితి ఈవిధంగా విపరీతరూపం దాల్చిందనడంలో అతిశయోక్తి లేదు . హుసేన్‌సాగర్ నాలా ఆనుకొని ఉన్న స్థలం పరిస్థితి అనేకసార్లు అధికారుల దృష్టికి తేవడం జరిగింది అనేకమంది భూకబ్జాదారులు ఆ ప్రాంతాన్ని, ట్యాంక్‌బండ్ రిక్రియేషన్ జోన్‌ను నిర్దాక్షిణ్యంగా ఆక్రమించుకొని, బహుళ అంతస్తులు కట్టిస్తున్నప్పుడు దానిని అరికట్టాల్సిన అవసరం అధికారులకు ఉందని అనేక సంవత్సరాలుగా విజ్ఞప్తి చేస్తున్నాను . దానిని ఖాతరు చేయకుండా అశోక్‌నగర్, బర్కత్‌పుర, నారాయణగూడ, దోమల్‌గూడ, హుసేన్‌సాగర్ నాలాను ఆనుకొని మల్టీస్టోరీడ్ బిల్డింగులు రావడం వేల కొద్దీ లారీల మట్టితో ఆ స్థలాని పూడ్చి బహుళ అంతస్థుల నిర్మాణం చేయడం అధికారులు ఏవిధంగా గమనించలేదు ? ఇందులో అధికారులు కుమ్మక్కయి వీటిని నిర్మించారని సభదృష్టికి తేవడానికి ప్రశ్న రూపంగా ఇచ్చిన తరువాత హుసేన్‌సాగర్ నాలా ఆనుకొన్న ప్రశ్నకు సంబంధించి 23వ తేదీ సమాధానం రావలసి ఉంది దురదృష్ట వశాత్తు మునిసిపల్ శాఖమంత్రిగారు లేకపోవడం వలన రెవిన్యూ మంత్రిగారు మునిసిపల్ శాఖలోకి వస్తుందని చెప్పడం వలన ఆ విషయాన్ని ప్రస్తావించలేకపోయాను . దీనిని మునిసిపల్ అధికారుల దృష్టికి తెస్తే మట్టిపోయకుండా అరికట్టే బాధ్యత రెవిన్యూ వారిదని అంటారు రెవిన్యూ అధికారుల దృష్టికి తెస్తే మట్టి పోసిన తరువాత ఏదయినా స్ట్రక్చర్ జరిగినపుడస మునిసిపాలిటీవా రే బాధ్యత వహించాలని అంటారు వీటి మధ్య సరైన సమన్వయం లేకపోవడం వలన వందలాది కాంప్లెక్స్‌లు రావడం ప్రెషర్ పెరగడం, తద్వారా ఈ విపత్తులో జలమయం కావడం జరిగిందని ఈ సభదృష్టికి తెస్తున్నాను . ఈ వాస్తవ పరిస్థితులను గ్రహించి మొన్న అర్థరాత్రి ముఖ్యమంత్రిగారు నగర పర్యటనకు వచ్చినపుడు మాప్రాంతంలో కలిసి రాత్రి 2 .00 గంటల సమయంలో నారాయణ గూడ బ్రిడ్జివద్ద ఆపివేసి విషయం చెప్పడం, చూపించడం జరిగింది వారు కూడా చూచిన తరువాత ఆశ్చర్యపోవడం జరిగింది . వందల లారీల కొద్దీ మట్టి పోసి నిర్మాణం చేస్తున్నప్పుడు పట్టించుకోని అధికారుల నిర్లక్ష్య వైఖరిపట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతయినా వుంది . భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా నిర్దిష్టమయిన కార్యక్రమం రూపొందించి ముందుకు రావలసిన అవసరం ఎంతయినా వుందని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను . ఈ వర్షం తాకిడికి వరదకుగురైన ప్రజలు 22వ తేదీ రాత్రి పునరావాసం పేరుమీద బయటకు వచ్చినపుడు, వారి ఇండ్లలో పెరుగుతున్న నీటిమట్టం చూచి లోతట్టు ప్రాంతాల ప్రజలు వారి ఇంటిపై ఉన్న యాస్‌బెస్టాస్ షీట్ల పైకి ఎక్కి పగులగొట్టి, వస్తువులు, వంటసామగ్రి, బట్టలు వదిలవేసి, కట్టుబట్టలతో బయటకు వచ్చిన తరువాత నిన్న వెళ్లి చూస్తే చాలావరకు ప్రవాహంలో కొట్టుకొని పోవడం జరిగింది . వంటసామగ్రి, బట్టలు, రేషన్‌కార్డులు, కాగితాలు, ఇంటితాలూకు పట్టాలు అన్నీ జలమయం అయ్యాయి . ప్రభుత్వం ఈ సందర్భంలో హైదరాబాదులో వున్న ప్రత్యేక పరిస్థితులను అధ్యయనం చేయడానికి, సహాయచర్యలు చేపట్టి బాధితులను ఆదుకోడానికి కొంతమంది మంత్రులను పెట్టారు అందుకు నేను వారిని అభినందిస్తున్నాను . ఆ మంత్రులు నిన్న ఉదయం 7 .00 గంటల నుండి పర్యటిస్తున్నారు కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ గారితో కొన్ని బస్తీలు తిరిగాను . తరువాత మధ్యాహ్నం 12 గంటలకు విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి గారితో 6 గంటలు తిరిగిన తరువాత వాస్తవ పరిస్థితులను అవగాహన చేసుకొన్న తరువాత , ప్రజలు మాకు కనీసం పునరావాస చర్యలు కల్పించి ఆదుకోడానికి సహాయక బృందాలను రంగంలోకి దించాల్సిన అవసరం ఉందని చెప్పడం, కనీసం పోయిన వంటసామగ్రి, బట్టలు, రేషన్‌కార్డులు పోయి, నిత్యావసర వస్తువులు కొనలేని దుస్థితిలో వున్నారు . వారిని ఆదుకోడానికి తగు

చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు . మంత్రిగారు తిరిగినప్పుడు చాలాచోట్ల నాలాను ఆనుకొని ఉన్నచోట్ల ఇండ్లు ముంపుకు గురికావడం, తిరిగి వారు అక్కడకు వెళ్లే పరిస్థితి లేకపోవడం ఉన్నది ఈరోజు నగరంలో 81 రిహ్యాబిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినా, వాటిని పకడ్‌బందీగా ఐడెంటిఫైచేసి కావలసిన సహాయక చర్యలు చేపట్టడానికి సిబ్బంది లోపం స్పష్టంగా కనిపిస్తున్నది . కో ఆర్డినేషన్ లేదు . మంత్రులు సీతారాం గారు, రామచంద్ర రావుగారు మా నియోజకవర్గంలో తిరిగారు ప్రజలు అన్నిచోట్ల ఆవేదన వ్యక్తం చేశారు పునరావాసం గురించి, అనారోగ్యం గురించి, తమ ఇండ్లను తిరిగి కట్టించి ఇవ్వాలని కోరారు . క్రిందిస్థాయిలో అనుకొన్న సిబ్బంది లేకపోవడం వలన పరిస్థితి అవగాహన చేసుకోడానికి మెడికల్ టీమ్స్‌ను వెంటనే రంగంలోకి దించాల్సిన పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సకాలంలో చర్యలు చేపట్టకపోతే, అతిసారం వంటి అంటువ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందనే విషయం ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని, ఆ విధంగా సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది . జరిగిన నష్టాన్ని అంచనా వేయలేక పోతున్నామని స్వయంగా ముఖ్యమంత్రిగారే అంటున్నారు వేలాది ఇండ్లు జలమయం అయినాయి .. ఎక్కడ చూచిన గోడలు లేకుండా మిగిలిన బేస్‌మెంట్స్ కనిపిస్తున్నాయి . అంచనాలకు మించిన నష్టం కలిగింది ఆస్థులు కోల్పోయి, వంటసామగ్రి కోల్పోయి పునరావాస కేంద్రాలలో తలదాచుకొంటున్నారు కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పకడ్‌బందీగా చర్యలు తీసుకోవాలి . వాస్తవంగా చెప్పాలంటే నగరంలో వరద తాకిడికి గురయింది ముషీరాబాద్ అంటే అతిశయోక్తి కాదు వేలమంది నిరాశ్రయులయ్యారు ఇండ్లు కూలిపోయాయి . ట్యాంక్‌బండ్‌ను ఆనుకొని నా నియోజకవర్గం ఉండడం వలన అనేకమంది నిరాశ్రయులయ్యారు 150 కుటుంబాలు మూడు భవంతులలో తలదాచుకొన్నపుడు నీటి మట్టం పెరుగుతుండగా, అక్కడ వున్న బహుళ అంతస్తులో తలదాచుకోడానికి ఉదయం నుండి సాయంత్రం వరకు 150 కుటుంబాలు ప్రాణాలు అరచేతులో పెట్టుకొని నిలబడి, అధికారులను సంప్రదించి, జిల్లా కలక్టరుగారిని, కమిషనర్ గారిని సంప్రదించినపుడు వారు సకాలంలో చర్యలు తీసుకొని అదృష్టవశాత్తు ఆ 150 కుటుంబాలను హెలికాప్టర్‌లో తరలించిన సంఘటన మరువలేనిది . వారంతా పునర్జన్మ పొందినట్లున్నదని వారి పరిస్థితి వివరించినపుడు చాలా ఆశ్చర్యం కలిగింది దీనికి శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ముందుచూపుతో, భవిష్యత్తులో ఇటువంటి విపత్కర పరిస్థితి వచ్చినపుడు ఎదుర్కోవాలంటే హుసేన్‌సాగర్ నాలాను పకడ్‌బందీగా కాపాడడానికి రెండు వైపులా రీటెయినింగ్ వాల్స్ ఏర్పాటు చేయాలి .

ఉ. 10.30

అక్కడ ఉన్న బలహీన వర్గాల వారికి, కార్మికులకు పునరావాసం కల్పించి ఆదుకోవాల్సిన పరిస్థితి ఉందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. హైదరాబాద్‌లో ఇటువంటి పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించలేదు. ఈ నాలాలో నీరు మరింత చేరి ఎప్పుడు ఏ ఉపద్రవం వస్తుందోనని ప్రజలు భయపడుతున్నారు. నాలా ప్రాంతములో బహుళ అంతస్థుల భవనాలకు, కమర్షియల్ కాంప్లెక్సులకు పర్మిషన్స్ ఇవ్వడం వల్లే నేడీపరిస్థితి వచ్చింది. ప్రభుత్వం ప్రజలకు సరక్షితమైన పరిస్థితులను కల్పించాలి. ముంపునకు గురైన బస్తీలలోని వారికి, వీకర్ సెక్షన్ హౌసింగ్ స్కీమ్ క్రింద ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. ముంపునకు గురైన ప్రాంతాలలో వారు మళ్లీ ఇళ్లు కట్టుకొంటే ఇదే ప్రమాదం వచ్చే పరిస్థితి ఉంది. ఈ పేద ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. ముఖ్యమంత్రి గారు డబ్బు గురించి లెఖ్ఖచేయకుం డా విశాలమైన దృక్పదములో ఆలోచించి ముందుకు పోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. హుస్సేన్ సాగర్ నాలా రీటేనింగ్ వాల్స్‌ని వెంటనే చేపట్టాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందు మాట్లాడుతు, 36 గంటల లోపు రాష్ట్రములో వర్షాలు కురవవచ్చని చెప్పారు. ఇప్పటికే ఇళ్లు బాగా నానిపోయి ఉన్నాయి. మళ్లీ కురిసే వర్షాలకు ఇళ్లు కూలిపోయే పరిస్థితులు ఏర్పడవచ్చు. వీటి విషయంలో ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం సకాలంలో స్పందించి, వాతావరణ వివరాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తే, ఇటువంటి పరిస్థితులు రావని తెలియజేస్తున్నాను. మొన్న కురిసిన వర్షాల ప్రభావం తెలియజేయడంలో వాతావరణ శాఖ

అధికారులు సకాలంలో స్పందించలేకపోయారు.  కనీస సూచనలు చేసినా, ప్రజలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని, వారి వారి వస్తువులను కొంతమేరైనా కాపాడుకొనే వారు.  భవిష్యత్తులో ఇటువంటి సమయాలలో ప్రజలను అప్రమత్తం చేయాలని కోరుతున్నాను.  114 టీమ్ లను హైదరాబాద్‌కి రప్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి గారు తెలిపారు.  వీరి ద్వారా వెంటనే సహాయక చర్యలు చేపట్టాలి.  వంటసామాగ్రి, బట్టలు, నిత్యావసరవస్తువులు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు.  మీరేదో ఒకటి రెండు రోజులు ఫుడ ప్యాకెట్స్ ఇచ్చి చేతులు దులుపుకొంటే సరిపోదు.  ముఖ్యమంత్రి గారు ఎటూ 25 కేజీల బియ్యాన్ని ఇస్తామని చెప్పారు. కొంత సొమ్ము నగదు రూపంలో ఇస్తామని అన్నారు. నగదుకి బదులు వంటసామాగ్రి ఇచ్చినట్లయితే, ఆ సొమ్ము సద్వినియోగం అవుతుంది.  లేకపోతే క్రింది స్థాయిలో ఇబ్బందులు ఏర్పడతాయి. కుటుంబానికి కావాల్సిన వంటసామాగ్రి, బట్టలు, తదితరాలు వస్తురూపములో ఇస్తే బాగుంటుదని మనవి చేస్తున్నాను.  పేద ప్రజల రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాల డాక్యుమెంట్లు, సర్టిఫికెట్లు కొట్టుకుపోయాయాయని వాపోతున్నారు. వీరికి ప్రభుత్వం వెంటనే డూప్లికేట్ రేషన్‌కార్డులు, హౌస్ సైట్స్ పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను.  హైదరాబాద్ మొత్తం వర్షం నీటి తాకిడికి అతలాకుతలమైపోయింది.  జనజీవనం స్థంభించిపోయింది.  ప్రజలు ఆందోళనను, ఆవేదనను వ్యక్తంచేస్తున్నారు.  బాధాకరమైన విషయాలు మనకు గోచరిస్తున్నాయి. ఈ సమయంలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ సోదరులు సభలో లేకపోవడం, ప్రభుత్వానికి తగు సూచనలు ఇవ్వలేకపోవడం చాలా బాధాకరంగా ఉంది. హైదరాబాద్‌లో కమ్యునికేషన్ వ్యవస్థ దెబ్బతిని, ట్రాన్స్‌పోర్టు, ఎలక్ట్రిసిటీ రెస్టోర్ కాకపోవడంతో వేలాది మంది నిరాశ్రయులై అనేక కష్టనష్టాలకు గురౌతున్నారు.  ఇంకా ఎటువంటి పరిస్థితులు రాబోతున్నాయో కుడా తెలియదు.  ఈ పరిస్థితుల్లో 28వ తేదీన హైదరాబాద్‌కి లక్షలాది మందిని తరలించాలని కొన్ని పార్టీల వారు నిర్ణయించడం వల్ల హైదరాబాద్ ప్రజలు ఇంకెన్ని బాధలకు గురి కావాల్సి ఉంటుందో తెలియదు.  మంచినీరు సక్రమంగా అందని పరిస్థితి ఉంది.  ఈ విషయాలపై ఆయా పార్టీలో ఆలోచించాలని కోరుతున్నాను.  ప్రజలు ఈ విపత్తు నుండి బయట పడాలని కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.  విద్యుత్‌చ్ఛక్తి ఛార్జీల విషయంలో అందరికీ ఆవేదన ఉంది.  ఈ విషయంలో మరో ఆలోచన లేదు.  అలాగే ఈరోజు రాష్ట్రములో విపత్తు చోటుచేసుకొంది.  ఈ విషయంలో అందరం కలసికట్టుగా ముందుకు పోవాల్సిన అవసరం ఉంది.  ముఖ్యమంత్రి గారు హైదరాబాద్‌లో ని ప్రధానమైన ప్రాంతాలను నిన్న, మొన్న పర్యటించారు. నేడు రేపు కుడా ఆయన పర్యటించి, ప్రత్యేకంగా ముషీరాబాద్ నియోజకవర్గానికి వచ్చి పరిస్థితులను సమీక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.  ఏ విధంగానైతే నిన్న, మొన్న, జంటనగరాలలో మంత్రులు పర్యటించి సహాయక చర్యలను పర్యవేక్షించారో, అదే మాదిరిగా వచ్చే నాలుగైదురోజులు కూడా, పర్యటించి ఆయా ప్రాంత ప్రజలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనీ, కనీస సౌకర్యాలు అందించే విధంగా ముఖ్యమంత్రిగారు వీర్ని కొనసాగించాలని కోరుతున్నాను.  రోడ్లు, బ్రిడ్జీలు కూలిపోయే పరిస్థితులు ఉన్నాయి.  వెంటనే వీటికి మరమ్మత్తులు చేసి నార్మల్ స్టేజీకి వీటిని తీసుకురావాలని కోరుతున్నాను.  గ్రామాలలో **సామాజిక రేడియో కేంద్రాలు** ఏర్పాటు చేసిన విధంగానే స్లమ్ ఏరియాల్లో కుడా వీటిని ఏర్పాటు చేయాలని, వీటి ద్వారా ప్రజలను అప్రమత్తం చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.  హైదరాబాద్‌లో సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులు, ఉమెన్‌గ్రూప్స్ ఉన్నాయి. వీరిని రంగంలోకి దింపి సహాయక చర్యలను చేపట్టకపోతే వెంటనే మనం బయటపడలేము.  వీరిని వెంటనే రంగంలోకి దించాలని కోరుతున్నాను.  పూర్తిగా నిరాశ్రయులైన వారికి వంట పాత్రలు, బట్టలు, బ్లాంకెట్లు, నిత్యావసర వస్తువులు వెంటనే ఇచ్చి ఆదుకోవాలి.  **కేంద్ర మంత్రి శ్రీ నితీష్ కుమార్** గారు రాష్ట్ర పరిస్థితిని అధ్యయనం చేయడానికి నేడు వస్తున్నారు.  ఇది హర్షదాయకమైన విషయం.  మా పార్టీ తరఫునుండి మేము రాష్ట్ర పరిస్థితిని వివరించి ఒక మెమోరండం సమర్పించడానికి ప్రయత్నం చేస్తాము.  అంటు వ్యాధులు రాకుండా అరికట్టడానికి, పేరుకుపోయిన చెత్తా చదారాలను తొలగించడానికి, సిల్ట్ తీయడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.  114 సెంటర్లలో శానిటేషన్ సరిగా లేదు.  డ్రింకింగ్ వాటర్ లో సరైన క్లోరిన్ కలపకపోవడంవల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.  మీరు మంచి నీటిని సాచెట్స్ ద్వారా వారికి ఇస్తున్నారు.

ఉ.10.40

అదేవిధంగా ఇంకా రెండు, మూడు రోజులు వాటర్ సాచెట్స్ అక్కడి వారికి సరఫరా చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే వెంటనే నీటిని రిలీజ్ చేసినట్లయితే, క్లోరినేషన్ లేకపోయినట్లయితే కంటామినేషన్ వచ్చే అవకాశం వుంది. కనుక క్లోరినేట్ చేయబడిన నీటిని అక్కడి వారికి సరఫరా చేయాలని కోరుతున్నాను. వాస్తవాలను దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం స్పందించి , కమ్యూనికేషన్ విధానాన్ని, ట్రాన్స్‌పోర్టును కల్పించాలనీ, అలాగే ప్రొక్లేన్స్‌ను అదనంగా రంగంలోకి దించి అక్కడ ఏర్పడిన సిల్ట్‌ను తొలగించాలని, తమ ద్వారా కోరుతున్నాను. సమస్య తీవ్రతను గుర్తించి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. నిజానికి ఇక్కడ ఎన్నో హృదయవిదారక సంఘటనలు జరిగాయి. ఉదాహరణకు -- 4, 5 రోజుల క్రితం ప్రసవం అయిన బాలింతరాలు ఒకామె ఆశ్రయం లేక, ఇంటిలోకి వెళ్లలేక, బయట వుండలేని పరిస్థితిలో బయట అరుగుమీద కూర్చున్నది. ఇలాంటి హృదయ విదారక సంఘటనలు అనేకం అక్కడ జరిగాయి. నలుగురు వ్యక్తులు చనిపోయారు, ఇద్దరు చిన్న పిల్లలు ఇంటి నుండి బయటకు రాలేకపోవడంతో చనిపోవడం జరిగింది. ఎవరూ, ఎన్నడూ ఊహించని విధంగా ఈరోజు ఇక్కడ పరిస్థితులు వున్నాయి. కనుక అధికారులను అప్రమత్తం చేసి, సహాయక బృందాలను అక్కడకు పంపాలనీ, మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఇంకా 2, 3 రోజులు అక్కడ పరిస్థితులను సమీక్షించాలని , తగు చర్యలను తీసుకోవాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

SRI ASADUDDIN OWAISI (Charminar): Chairman Sir, it is a fact that never in the history of Hyderabad we have received such a heavy rainfall in 24 hours. In 24 hours the Hyderabad city received 24 cms. of rainfall. More than 20 people have died in this heavy rainfall. 35,000 people have been displaced. More than 15,000 houses have been submerged in water. The point here is that last Wednesday the Hon'ble Chief Minister had made a statement in this august House that the destruction has taken place in Nandyal. People are going to be evacuated from Musi Riverbed and warnings have been given to all people living in low-lying areas. What I would like to point out to the Hon'ble Chief Minister through you is that the Indian Meteorological Department has given a categorical warning. The Director Sri C.V.Bhadram gave a forecast which ended at 8.30 on Thursday morning. The general forecast to Telangana is moderate to heavy rain at some places and in some isolated places heavy rain. This was issued to the media, Government and the Revenue authorities. The forecast according to the IMD is in five categories: Light rainfail 0.25 cmsto 1.00 cm, moderate rainfall 1 to 3 cms. rather heavy rainfall 4 to 6 cms , heavy rainfall 7 to 12 cms. and very heavy rainfall 13 cms. and above.

Hyderabad received 24 cms., Hakimpet 18 cms. , Pargi 14 cms. Nagarjunasagar 13 cms. Tandur 11 cms. Ganavaram 11 cms. and Medak 8 cms. Their warning was absolutely wrong. I am not blaming the Hon'ble Chief Minister. We are laymen. We are not experts in forecast. But when an expert Body like IMD had given a warning clearly stating that the rains are likely to occur over Telangana, why the warning was ignored, and why this warning was not communicated to the people living in low-lying areas?. This the Government has to answer and because of timely action not being taken and because of timely relief not being provided, such huge loss of property has taken place. 35,000 persons are displaced according to the Government figure. So many thousands are still under submergence.

I would like to point out to the Hon'ble Chief Minister regarding Hussain Sagar. When foundation for Necklace road was laid by the previous Government and when it was inaugurated by this Government , it was brought on record at that time that laying of Necklace road would cause havoc to the people living in Ashoknagar and Gandhinagar. Because of the illogical planning ........

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః– దయచేసి, రాంగ్ డిబేట్ చేస్తే, ప్రజలలో అనుమానాలు వస్తాయి. మనం వాస్తవాలను గుర్తు చేసుకోవాలి. మీరు చెప్పినట్లు హెవీ రైన్ ఫాల్ అంటే 4 నుంచి 6 సెంటీ మీటర్లు వర్షం పడటం . ఈ హౌస్‌లో నేను ఆరోజు ఉదయమూ, సాయంత్రమూ, రెండుసార్లు స్టేట్‌మెంట్సు యిచ్చాను. మీ అందరి పర్మిషనుతో రాత్రి 7 గంటలకు వీడియో కాన్ఫరెన్సుకు వెళుతున్నాని చెప్పాను. నేను అక్కడ వీడియో కాన్ఫ రెన్సులో ఐ.ఎమ్.డి రిప్రజెంటేటివ్‌ని ఎంత వర్షం పడుతుందని అడిగాను. అతను రాత్రికి 4 లేక 5 సెంటి మీటర్ల వర్షం పడవచ్చని చెప్పారు. ఆరోజు కాన్ఫరెన్సును విత్‌డ్రా

చేసుకుని, ఇక్కడ హైదరాబాదులో , ఏ విధమైన చర్యలు తీసుకోవాలో చూడమని హైదరాబాదు కలెక్టరుగారిని , ఆఫీసర్లను ఫీల్డ్‌లోకి వెళ్లమని చెప్పి, ప్రతి అరగంటకూ, గంటకూ పరిస్థితులను చెప్పమని కూడా ఆదేశించాను. నేను ఎందుకంటున్నానంటే, ఐ.ఎం .డి కూడా ఏవైతే రైన్ ఫాల్ గురించి ఎక్స్‌పెక్టేషన్స్ చేస్తున్నారో అవి అన్నీ కరెక్టుగా జరగడం లేదు. ఆనాడు తెలంగాణాలో మోడరేట్ రైన్ ఫాల్ వుంటుందని అన్నారు. అయితే అప్పుడు తెలంగాణాలో వర్షం పడలేదు, క్లౌడ్స్ అన్నీ మహారాష్ట్రకు వెళ్లి , అక్కడ ముంబాయిలో 7 సెంటీ మీటర్ల వర్షం పడి ఆ నీళ్లు ఇటువచ్చాయి. వర్షానికి సంబంధించిన ఎక్స్‌పెక్టేషన్స్ యాక్యురేట్‌గా వుండటం లేదు. కనుక వీటిని ఎనలైజ్ చేసుకోవలసి వుంది. అప్పుడు కూడా వాళ్లు స్టాండర్డ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడంలో సైక్లోను, ఏవైపు, ఏ సమయంలో ఉందో చెప్పగలిగారు తప్ప, ఎంత వర్షం, ఎక్కడ పడుతుందన్నది చెప్పలేకపోయారు. నేను మీటింగు నుంచి బయటకు వచ్చి చూస్తే రోడ్లన్నీ బ్లాక్ అయివున్నాయి. ఈ విధంగా వాస్తవాలు వున్నాయి. మీరు అలా మాట్లాడటం సబబు కాదు. రెండో విషయం ఆలోచిస్తే, హుస్సేన్ సాగర్ క్రింద వెంట్స్ కట్టారు. వైస్రాయ్ హోటల్ ప్రక్క నుంచి , ఆ హుస్సేన్ సాగర్ నీరు లక్ష్మణ్‌గారి నియోజక వర్గంలోకి పోతాయి. మన వాళ్లలో ఎంత స్వార్థం ప్రబలిందంటే, ఆ వెంట్స్‌లోపల కూడా ఇళ్లు కట్టుకున్నారు. ఆ వెంట్స్‌ను బ్లాక్ చేస్తున్నారు. అలాంటి పరిస్థితి అక్కడ వుంది. మేము ఆ రోజు వెళ్లి చూస్తే, 2, 3 వెంట్స్ పూర్తిగా క్లోజ్ చేసి, అక్కడ ఇళ్లు కట్టుకుని కాపురం వున్నారు.

ఉ.10.50

ఎంత స్వార్థం వుందో మీరు ఆలోచించుకోవచ్చు. అక్కడ నీరు పోయే దానికి అవకాశం వుంది. లక్ష్మణ్‌గారి నియోజకవర్గం కాబట్టి మీకు తెలియకపోవచ్చు. లక్ష లారీల మట్టితో ఆ కాలువ పూడ్చి వేశారు. అక్కడ కాలువ పోతుంటే అందులో నుంచి నీరు పోనీయకుండా మొత్తం లెవెల్ చేసి షాపింగ్ కాంప్లెక్సులు కట్టడానికి ఎన్‌క్రోచ్‌మెంటు చేయాలని ప్రయత్నం చేశారు. నెక్లస్ రోడ్డువల్ల ఈ నీరు వచ్చిందని చెబితే ప్రజలకు లేనిపోని అనుమానాలు వస్తాయి కాబట్టి ఆ విధంగా మాట్లాడడం మంచిది కాదు. నక్లెస్ రోడ్డును మంచి ప్రదేశంగా తీర్చి దిద్దాలని అనుకొంటున్నాము. నీరు పోయేదానికి క్రింద కరక్టుగా వుంటే ఆ విధంగా వచ్చేది కాదు. ఎన్‌క్రోచ్‌చేసి అశోకనగర్‌లో కళ్లు తిరిగేటట్లు అపార్టుమెంట్సు కట్టారు . అది నేను నిన్న చూశాను. ఎట్లా వచ్చిందని చెప్పి నేను అడిగితే హైకోర్టు పర్మిషన్ ఇచ్చిందని చెప్పారు. సుప్రీమ్ కోర్టుకు ఎందుకు అప్పీల్‌కు వెళ్లలేదని నేను అడిగాను. మనకు తెలియకుండా జరిగాయి. ఇలాంటివి చాలా ఎన్‌క్రోచ్‌మెంటు చేసి లేనిపోని ఇబ్బందులు క్రియేట్ చేశారు. దీని పైన థరోగా చర్చించవలసిన అవసరం వుంది. అంతేకాని నెక్లస్ రోడ్డువల్ల వచ్చింది కాదు. మళ్లీ వర్షాలు వస్తాయి, గేట్లు ఎత్తివేస్తారు మళ్లీ పారిపోయే పరిస్థితి వస్తుందని నిన్న రూమర్సు క్రియేట్ చేశారు . భాద్యత కల్గిన మనం అవసరం అయితే చర్చిద్దాము. నెక్లస్ రోడ్డువల్ల వచ్చింది మాత్రం కరక్టు కాదు. పైనుంచి వచ్చిన నీరు అంతా హుస్సేన్‌సాగర్‌కు వచ్చి అక్కడ నుంచి క్రిందకు వెళ్లిపోతే నెక్లస్ రోడ్డు అడ్డం కాదని మీకు తెలియచేస్తున్నాను. హోం మంత్రిగారి నియోజకవర్గంలో ఒక చెరువు కట్ట తెగుతుందని ఇప్పుడే నాకు మెసేజ్ వస్తే హోమ్ మంత్రిగారిని వెళ్లమనమని చెప్పాను. ఆ చెరువు తెగితే ఆ నీరు అంతా హుస్సేన్‌సాగర్‌లోకి వచ్చే పరిస్థితి వున్నది. రంగారెడ్డి జిల్లా కుతుబ్‌ల్లాపూర్ మండలంలో ఫాక్సుసాగర్ ట్యాంకు ఒకటి బ్రీచ్ అవుతుందని ఇప్పుడే చెబితే సి .ఇ., ఎస్.సి.ని ఆర్మీని కూడా పంపించాము. అవసరం అయితే సిమెంటు బ్యాగ్సు కూడా తీసుకొనివెళ్లి వెంటనే బ్రీచ్ క్లోజ్ చేయమని చెప్పాము. మొత్తం ఆర్మీని ఎలర్టు చేయడం,ఎ.పి.ఎస్.పి.ని , సిమెంటు, స్టాండ్ బ్యాగ్సు కూడా పంపించాము. ప్రజలందరిని అలర్టు చేశాము. 40,50 సంవత్సరాల నుంచి చూస్తున్నాము ఏమి జరగదు ఊరికే చెబుతున్నారని ప్రజలు అనుకొనే పరిస్థితి లో ఉన్నారు. రాత్రి కేబుల్ టివి లో హుస్సేన్‌సాగర్, హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లలో వాటర్ వస్తావుంది ఎప్పుడైనా గేట్లు ఎత్తివేస్తారు క్రింద ప్రాంతంలో ఉన్న ప్రజలందరు అప్రమత్తంగా ఉండమని చెప్పి చాలా క్లియర్‌గా వేశారు, నేను చూశాను. కొంత కాన్ఫిడెన్సుకు వచ్చే పరిస్థితి వచ్చింది. నేను వన్ అవర్ బులిటి న్ ఇవ్వమని చెప్పాను. అది వేసివుంటే ఇంకా బాగుండేది. బులిటిన్ వేయడమే కాకుండా అవసరం అయితే వెహికల్సు పెట్టి మైకులో ఎనౌన్సు చేయమని చెప్పాను. అక్కడ ఫెయిల్ అయ్యామని చెప్పి మీకు తెలియచేస్తున్నాను. ఇప్పటికే ఇబ్బందులలో ఉన్నారు అందరం కలసి ఆదుకోవాలి. మళ్లీ హైదరాబాదులో వర్షాలు వస్తే అంటువ్యాదులు వచ్చే ప్రమాదం వుంది. ఎంఎల్‌ఏలు అందరూ సహకరిస్తే నార్మల్సీ రిస్టోర్ చేద్దాము.

మనం భాద్యత కల్గిన వ్యక్తులం . క్రైసెస్‌లో ఉన్నప్పుడు అధికారులు పని చేయకపోతే చేయించవలసిన అవసరం మనకు ఉన్నది. ప్రభుత్వం ఫెయిల్ అయినట్లు నేను ఒప్పుకొన్నట్లు కొన్ని పేపర్లు వ్రాశాయి, అది వాస్తవం కాదు. హుస్సేన్‌సాగర్ క్రింద ఉన్న ఎన్‌క్రోచ్ మెంటు తీసివేసి వాళ్లకి ఆల్‌టర్‌నేటివ్ ప్రొవైడ్‌చేసి ఫ్లడ్ బ్యాంకు, వాల్సు కూడా కట్టి ఎవ్వరినీ కూడా ఎన్‌క్రోచ్‌మెంటు చేయనీయకుండా హుస్సేన్‌సాగర్ నుంచి క్రింద మూసి వరకు అన్నీ చేయడానికి సిద్ధంగా ఉన్నాము, అర్దం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. We are totally dedicated to serve the people of our state. Please try to understand us. No question of compromise.

SRI ASADUDDIN OWAISI: Sir, There is no question of compromise on any issue which pertains to our state. I am not an engineer. But, still I could remember very well that the Conservationists are still against Neckless Road, because of its partition, if you want, we all can go and see that area where the natural flow of water is getting disturbed. The Hon'ble Chief Minister is right that because of encroachments in the nalas, all these problems are arising. In my Hon'ble Colleague's constituency, in Musheerabad near Kalpana theatre, before 1985-86 it was totally a field area. Now in the same area huge structures have come up and wheneve the water level increases in Hussain Sagar, the low-lying areas in which people have constructed their own houses, are being inundated and are suffering a lot. I request the Hon'ble Chief Minister to kindly look into this matter and direct the Hyderabad District Collector and the MCH Commissioner for taking necessary action. I am not blaming the Government. When the IMD officials are there, it is their duty to forecast the weather and alert the people. It is a fact that for the first time during the last forty years, the City of Hyderabad has recorded 25 c.m. of rainfall. On 1st August, 1954, the City of Hyderabad had recorded 19.05 c.m. of rainfall and on 28th September, 1908, when the City of Hyderabad had recorded 15.32 cm. of rainfall, the then Nizam had formed a City Development Council and had constructed this Assembly building, Naya-pool bridge, High Court building, Osmania University building and Osmania Hospital and sewerage lanes were formed in the whole City of Hyderabad. Now, there is every need for this Government to act on these lines.

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు: అధ్యక్షా, లంగర్‌హౌస్ దగ్గర ఒక ట్యాంకు ఉన్నది అది పూర్తిగా నిండి పోయింది. అది బ్రీచ్ అయ్యే అవకాశం వుంది. ఒక గేటు కూడా ఎత్తివేశారు. ఆ ప్రాంతం ఖాళీ చేయమని లోయర్ లెవెల్లో అనౌన్సుమెంటు కూడా ఇచ్చాము. ఆర్మీని ఎలర్టు చేశాము. కొన్ని బోట్సు ,సిమెంటు,స్టాండ్ బ్యాగ్స్ కూడా పంపిస్తున్నాము. సజ్జాద్‌గారు మీ నియోజకవర్గం కాబట్టి మీరు వెళితే కొంత వర్కౌటు చేయడానికి అవకాశం వుంది. అక్కడికి మంత్రి సీతారామ్ గారిని పంపించాను. చాలా మంది మంత్రులు ఫీల్డులో ఉన్నారు. దేవేందర్‌గౌడ్‌గారు మేడ్చేల్‌లో ఉన్నారు . దీనికి ఇరిగేషన్ డిపార్టుమెంటులో అందరినీ ఎక్వైర్ చేస్తున్నాము they are in the field now. We are activising them.

SRI ASADUDDIN OWAISI: Sir, I will conclude my speech. The then Nizam had prepared the master plan to the City of Hyderabad for the thirty years. Let the Hon'ble Chief Minister and the Commissioner of MCH say what master plan has been prepared by them? Where did the 2000 year master plan go? Has it been implemented? When will this government prepare master plan upto the year 2011. The MCH has to prepare a master plan where development should take place and such areas have to be identified by it for example where concrete buildings will come up, where market places will come up, where schools and cinema halls come up. Why are they not doing this exercise? For this, not only this government, even the previous governments should also be blamed. In Old City, the drainage water from Yakutpura, Chandrayangutta and other areas is flowing into the Musi River which is the biggest river. If you ask any Municipal Engineer, he will say this fact. The way it was designed is that no silt is being accumulated in this river. What have we done for the last twenty years? The then Nizam government laid sub lanes adjacent to main lanes and all these lanes were coming through Falaknuma and Charminar area and you cannot find any silt over there. I request the Hon'ble Chief Minister to kindly look into these matters. The City of Hyderabad has experienced one of the greatest disasters now and it is high time for the Government to wake-up and if necessary, the Government should take some hard decisions. As the representatives of the people, we will convince them and we will support the decisions of the Government. People living in posh colonies are not the

real sufferers, but only the middle class people and the people who are living in the low lying and slum areas are suffering and they are looking to the Government to come to their resque immediately. The important point over here is that the people living in Ashoknagar area, which is a posh colony, are also affected by these floods to-day. Several other areas viz. Madarsaheb Makta, Rasoolpura, Shakepet, Hakeempet, Nadeem colony, are also being inundated in water whenever there is low rainfall. The government on top priority basis should try to control all these things.

ఉ.11.00

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః మదర్‌సాబ్‌మక్తా అంటే రాజ్‌భవన్ ఎదురుగా ఉన్నది. హుస్సేన్‌సాగర్‌లో ఎంక్రోచ్ చేసుకొని కట్టారు. అందువల్ల అందరం బాధపడుతున్నాము. దటీజ్ ది బిగ్గెస్ట్ ప్రాబ్లమ్. మొత్తమంతా ఎంక్రోచ్ చేయడం జరిగింది. ఇది వాస్తవం కాదా? వాళ్ల ఇష్ట ప్రకారం, వాళ్లకే సపోర్ట్ చేస్తున్నారు. అవసరమైతే హార్డ్ డెసెషన్‌కు వెళ్లాలి అంటున్నారు. అయామ్ వెరీ హ్యాపి. అందువల్ల, హుస్సేన్‌సాగర్ అంతా పొల్యూటెడ్ లేక్‌గా తయారైంది. దీనిని ఇప్పుడిప్పుడే స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాము. దానిని ఆ విధంగా రివైవ్ చేయాలి. సబ్‌మెర్జెస్ లేకుండా చేయాలని ఆలోచించాలి.

SRI ASADUDDIN OWAISI: In Nadeem colony, Virasat colony, Lakshmi nagar, Miraj colony, Hasimnagar, Balreddynagar, Heeranagar, Hakeempet, Durganagar, and other areas are inundated in heavy flood waters and so as to shift the people from these areas, boats are being used over here. Whenever there will be low rainfall, these areas will be inundated. Last year during the months of August and September, when there was rainfall, these areas were inundated and when water recedes, the MCH Commissioner will convene a meeting in connection with the relief measures. What are the reasons for all these problems? Why can't this government prepare a pucca master plan? We have given proposals to the MCH Commissioner and to the Government. We have also shown the areas to the officials concerned from where drainage water should be diverted and where additional sewerage lanes have to be laid. Despite that, so far, no action has been taken-up. Yesterday, Sri Tammineni Sitaram has visited Nadeem colony and he himself has seen the prevailing situation there. During the year 1995, the municipal authorities have started a new sewerage lane, but despite lapse of five years, the works are not completed. If these works were completed, today's disaster would have been avoided. Atleast now, you make some plan. Any new sewerage line should serve the purpose not just for two years or three years, but for another fifty years, they should serve the purpose. For this, if required, the State Government should approach the Central Government for more funds. The area of Carvan constituency which is being represented by my party Legislator, Sri Syed Sajjad, is full of flood waters and a large number of people are displaced there. In my constituency also, the people, due to gastro-enterities, fell sick and so far, no officer has gone over there to supply them medicines. Still 100 more houses are submerged in water. Therefore, I request the Government to kindly help them by providing food, clothing, medicnes and shelter. Sir, in the City of Hyderabad, we have Nuclear Fuel Complex, DRDL, Defence and other important factories. During such disastrous periods, how can we protect them. My request to this government is that in these factories areas, no new residential colonies should come up, otherwise, we cannot protect them.

Sir, one more suggestion to the government is that the whole City of Hyderabad is full of flood water and my apprehension is that the people may fall sick due to gastro-enterities and such other problems. As it is high time, the Government should prepare a master plan for laying new sewerage lines. The Managing Director of Hyderabad Metro Water Works Sewerage & Sewage Board, has gone on record that with an estimated cost of Rs. 90.00 crores new sewerage lines would be laid in Hyderabad City. Therefore, I request the Hon'ble Chief Minister to release these funds for immediately taking up these works.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః మీరు ఇప్పుడే రు . 90 కోట్లు సీపరేజ్‌కు ఇవ్వాలని అంటున్నారు. నాకు చాలా సంతోషం . కొన్ని హార్డ్ డెసిషన్సు తీసుకోమన్నారు. మీరు మాత్రం బ్లాక్ ఫ్లాగ్ కట్టుకొని ఉన్నారు. మన ఆర్థిక పరిస్థితి గురించి మీకు వేరే చెప్పవలసిన పని లేదు. లక్ష్మణ్‌గారు చెప్పినట్లుగా హైదరాబాదులో చాలా మంది ఇండ్లు పోయి, హోమ్‌లెస్ అయ్యారు. రోడ్లు, కల్‌వర్ట్స్ అన్నీ పోయాయి. మైనర్ ఇరిగేషన్ ట్యాంక్సు పోయాయి. కేంద్రప్రభుత్వం ఇస్తుందంటున్నారు. ఇంతకు ముందు కేంద్రం ఎంత ఇచ్చిందో మనకు తెలుసు. అందువల్ల మనం ఆదుకోవలసిన అవసరం ఉంది. 11వ ఫైనాన్స్ కమీషన్‌లో దెబ్బతిన్నాము. అందువల్ల చాలా ప్లాన్‌గా డిస్కస్ చేయాలి. అందువల్ల మనం చాలా ఇబ్బందుల పాలౌతున్నాము. ఫైనాన్సియల్ కన్‌స్ట్రెయింట్సు ఉంటే, అవి చేయండి, ఇవి చేయండి, మేము చెప్పిందే చేయాలని, రియలైజ్ కాకుండా మీరే వినాలి అంటున్నారు. అందరూ ఆలోచించుకోవలసిన పరిస్థితి. ఇంతకంటే సీరియస్ ఇష్యూ ఏమైనా ఉందా అని అడుగుతున్నాను. హైదరాబాదులో కొన్ని వేల కుటుంబాల వారు తిండి లేకుండా, నీరు లేకుండా, కరెంటు లేకుండా భయంకరమైన వాతావరణంలో ఉన్నారు. పేపరులో ఆర్టికల్స్ చూస్తే చాలా భయంకరంగా ఉంది . ఆ ముప్పై గంటలు నరకాన్ని అనుభవించాము. ఒక్క వర్డ్‌లో చెప్పాలంటే, నరకమంటే తెలియదు కాని, ఆ ముప్పై గంటలు నరకాన్ని అనుభవించాము. అదేమాదిరిగా నలుదిక్కులా నీరు నడి రాత్రి గుండెల బేజారు. ఇంత భయంకరమైన పరిస్థితిలో ఉంటే, కాంగ్రెసు పార్టీ, కమ్యూనిస్టు పార్టీల వారు ''బిజిలీ బంద్'' పిలుపు ఇచ్చారు.

ఉ 11.10

అసలే కరెంటు లేనందువల్ల ఎపుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి, ప్రజలంతా భయాందోళనకు గురవుతున్న సమయంలో 'బిజిలి బంద్' ఏమిటి? ఓవైసీగారు మీరు కూడా ఆలోచించాలి, మిమ్ములను క్రిటిసైజ్ చేయడం లేదు, కామెంట్ చేయడం లేదు . కె.సి.కెనాలుకు ఒకటిన్నర సంవత్సరం నుంచి రిపేర్లు జరుగుతున్నాయి, ఇపుడు కె.సి.కెనాలుకు నీరు ఎక్కువగా రావడం వల్ల అది తెగిపోతుందేమోననే భయం, అది తెగిపోతే దాని కింద వున్న పంటలు పూర్తిగా పోయే పరిస్థితి వుంది. దీని గురించి నేను ఎంతో బాధపడుతున్నాను. ఈరోజు అందరు ఎం .ఎల్ .ఎ .లు కూడా బాధపడుతున్నారు, ఎర్ర కాలువ ఏమవుతుందోనని నారాయణస్వామిగారు అక్కడికి వెళ్లారు. గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున ఎపుడు ఏమవుతుందోనని కరీంనగర్, ఖమ్మం, వరంగల్ ఎం .ఎల్.ఎ .లు భయపడుతూ, నిద్రపోని పరిస్థితి వుంది. పెన్నానది వల్ల సోమశిల ప్రాజెక్టుకు ప్రమాదం వస్తుందేమోననే భయంకరమైన వాతావరణం వుంది. ఈవిధంగా రాష్ట్రంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. మళ్లీ వర్షాలు రావచ్చని అంటున్నారు.

ప్రతిపక్షాల వారు ఇక్కడ లేరని మీరని అన్నారు. 28వ తారీఖున వేలాదిమందిని ఇక్కడ మోబిలైజ్ చేస్తామని అంటున్నారు . ఇక్కడ పరిస్థితులు ఈవిధంగా వుంటే, వున్న సమస్యలకు మరిన్ని సమస్యలను యాడ్ చేస్తాం, మీరేమైనా చేయండని అంటే అది ఎంత బాధాకరమైన విషయమో ఒక్కసారి ఆలోచించండని కోరుతున్నాను. అసెంబ్లీని ముట్టడి చేస్తాం, అసెంబ్లీని స్తంభింపజేస్తామంటే అది మంచి పద్ధతి కాదు. రాజకీయ పార్టీలు ప్రవర్తించవలసిన తీరు ఇదేనా? నేను ఎంతో బాధతో మాట్లాడుతున్నాను, సామాన్య ప్రజానీకం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. మిర్యాలగూడలో వర్షం వస్తుంటే ఇద్దరు పిల్లలు గోడ చాటుకు వెళ్లారు, వర్షానికి నానిన ఆ గోడ వారిమీద పడడం వల్ల ఆ ఇద్దరు పిల్లలు చనిపోవడం జరిగింది. ఇదొక్కటే కాదు, రాష్ట్రంలో చాలా సంఘటనలు జరిగాయి. కనీసం మానవత్వం కోసమైనా స్పందించకుండా, పేద ప్రజలను వాళ్ల దారిన వాళ్లను వదలిపెట్టి మేము 28 వ తారీఖున అసెంబ్లీని ముట్టడిస్తాం, స్తంభింపజేస్తామన్నది మంచి పద్ధతి కాదు. ఆపదలో వున్న రాష్ట్ర ప్రజల గురించి ఆలోచించవలసిన సమయం ఇది కాదా? రాజకీయాలకు అతీతంగా పని చేయవలసిన సమయం ఆసన్నమైంది. మన రాజకీయాలు ఎన్నో వున్నాయి, రూలింగ్ పార్టీ వాళ్లు ఒకటి చేస్తే, అపోజిషన్ వాళ్లు దాన్ని కాదంటారు .అపోజిషన్‌లో వున్నపుడు ఒక విధంగా, రూలింగ్‌లో వున్నపుడు మరొక విధంగా ప్రవర్తిస్తున్నారు. ఆవిధంగా చేయడానికి ఇది సమయం కాదు. అందరూ సహకరించాలని కోరుతున్నాను. ఈరోజు రాజకీయ దురుద్దేశ్యంతో, కావాలనే ఈవిధంగా చేస్తున్నారు, దయచేసి ఒకసారి ఆలోచించండని కోరుతున్నాను. నేను నా స్పీచ్‌లో కూడా చెప్పలేదు, మీరు అడుగుతున్నారు కాబట్టి చెప్పాను, ఇప్పటికీ

కూడా మీరు బ్లాక్ ఫ్లాగ్ పెట్టుకున్నారు . ఇపుడు నిరసనలు చేయవలసింది వరదలపైన, ఇంకొక విషయం మీద కాదని తెలియజేస్తూ, బాధతో అడుగుతున్నాను, మనస్ఫూర్తిగా కోరుతున్నాను, ఇప్పటికైనా సరే అలాంటి పద్ధతులు వదలిపెట్టి, అందరమూ కలసి ఎక్కడైతే వరదలు వచ్చాయో, అక్కడ వుండే ప్రజానీకాన్ని, బాధితులను కాపాడడం కోసం చిత్తుశుద్ధితో పని చేద్దాం . బాధితులను ఆదుకోవడానికి అందరూ ముందుకు రావలసిందిగాకోరుతూ, ఎజిటేషన్‌లో వున్న వారు కూడా ముందుకు రావాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తూ, వాళ్లు ఆవిధంగా చేయడం సబబు కాదని తెలియజేసుకుంటూ, ఈసమస్యపై ప్రతి ఒక్కరు ఆలోచించాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Speaker Sir, the Hon'ble Chief Minister has mentioned that the Eleventh Finance Commission has done injustice to us. Here, I would like to give one example. More than Rs.12 crores have been spent on the Nandanavanam Project. More than 500 families were made to move to new premises. What happened to the drain? The whole drain is finished. In this Assembly, we have protested against the Nandanavanam Project by saying that people's money will go waste and we requested the Government not to go for Nandanavanam Project. But the Government did not heed to our advice. That Project is finished. Rs.50 lakhs has been given to a contractor. The whole amount has gone into the drain. I woud only request the Hon'ble Chief Minister to take steps to prevent throwing of debris in the areas between Nayapul and Chaderghat Bridge. I also request the Hon'ble Chief Minister to take steps to remove encroachments in the said area.

Speaker Sir, through you, next, I would like to invite the attention of the Hon'ble Chief Minister to the Balkapur Nala. So many illegal constructions have come up in the said area. I would like to know as to the names of the land grabbers who have sold this Balkapur Nala? The encroachments have to be immediately removed and we will definitely cooperate with the Government in this matter. Another thing I would like to bring to the notice of the Government is that military people have stopped the outlet. That is the reason as to why the people in the Carvan area are suffering. I would request the Hon'ble Chief Minister to take up this matter and see that the Chief Secretary hold talks with the Sub Area Commander and the outlet is opened. Otherwise, if the said outlet is not opened, then there is the inherent danger of getting the whole area su bmerged under water. We have to apprise them with the situation and in any case, if they feel that any injustice is being caused to them we can construct an additional nala in the land belonging to military authorities.

Lastly, through you Speaker Sir, I would like to bring to the notice of the Government another important matter. That is with regard to Shetan Talab. Sir, the Municipal Corporation of Hyderabad have constructed the said nala expending an amount of Rs.25 lakhs. But the said nala is not put to use. When myself and Sri T.Sitaram visited the said nala, the Hon'ble Minister was shocked by seeing the sight. Speaker Sir, all these things are important. If it is a natural disaster, we can understand. But there are certain man made problems. We must all look into them. We are all responsible for them. I request the Government to look into the matter immediately. Speaker Sir, certain things do not require additional money. Right decisions taken at right time will help a lot. Speaker Sir, this problem could have been averted.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- ఓవైసీగారు చెప్పిన విషయం గురించి తప్పకుండా ఆలోచిస్తాను. నోట్ చేసుకున్నాను, We will attend to it. ఇప్పటికి కూడా మీరు పాజిటివ్‌గా రెస్పాండ్ కాలేకపోయారు. ఇంత క్రైసిస్‌లో కూడా మీరు పాజిటివ్‌గా రెస్పాండ్ కానందుకు నేను బాధపడుతున్నాను. 28 వ తారీఖున అసెంబ్లీని ముట్టడిస్తామనే మాట తప్ప వేరొకటి చెప్పడం లేదు, ఇది మంచి పద్ధతి కాదని చెప్పాను, ఇప్పటికే చాలా సమస్యలున్నాయి, మళ్లీ లేనిపోని సమస్యలను క్రియేట్ చేయవద్దని చెబుతున్నాను, ఒక్కమాటలో చెప్పాలంటే, నిజంగా నేను ఆవిషయంపై బాధపడుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Speaker Sir, right from Wednesday night, we alongwith 300 party workers are working in the Karvan area and also we have set up medical camps in our Constituencies. I would like to know from the Hon'ble Chief Minister If this is not positive, then what is

positive? Speaker Sir, I can speak on behalf of my Party. I can say, 'yes, we are positive.' Everybody is aware of the extent of damage caused due to heavy rains and floods. We know the extent of destruction caused. The other day, in the All Party Meeting when I brought one issue to the notice of the Hon'ble Chief Minister, he talked with the Police officials and by taking timely action, more than 30 lives were saved. I am thankful to him.

With regard to wearing of black badges, Speaker Sir, two things go hand in hand. As the Government had increased power tariff exorbitantly, which is nothing but a disaster to the people, and in order to bring the matter to the notice of the Government, we are wearing black badges and we continue to wear black badges.

డా.కె .లక్ష్మణ్:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రస్తావిస్తున్నటువంటి అంశంతో వాస్తవానికి నేను కూడా ఏకీభవిస్తున్నాను. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేయడానికి ఎవరి హక్కులు వారికి వున్నాయి. నగరంలో వున్నటువంటి ఒక శాసనసభ్యునిగా నేను కూడా నా బాధను వ్యక్తం చేస్తున్నాను. ప్రధానంగా ఈ ర్యాలీస్ బాగ్‌లింగంపల్లి నుంచి ఇందిరాపార్కు వరకు జరుగుతుంటాయి. ఈ రెండు ఏరియాలు most effective and crises areas. లక్షలాది మందిని బాగ్‌లింగంపల్లి వద్దకు మోబలైజ్ చేసి అక్కడ నుంచి ఇందిరాపార్కుకు తరలించడం జరుగుతోంది. అశోక్‌నగర్ బ్రిడ్జి కూడా టోటల్‌గా డ్యామేజ్ అయింది. రెగ్యులర్ ఫ్లో లేదు. రాత్రి మేము అక్కడికి వెళ్లాం, ముఖ్యమంత్రిగారు అక్కడికి వచ్చి వెళ్లారు, ప్రొక్లెయిన్లు పని చేస్తున్నాయి. గతంలో కూడా ఈ అంశాన్ని లేవనెత్తాను. నా నియోజకవర్గంలోని బాగ్‌లింగంపల్లిలో some thousands of middle class and above middle class families వున్నాయి, అదేవిధంగా ఇందిరాపార్కు ప్రక్కన గల ఎల్.ఐ.సి .కాలనీలో కూడా చాలా కుటుంబాలున్నాయి, వీరంతా ఈ ర్యాలీల వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. బాగ్‌లింగంపల్లి వద్దకు కొన్ని వందల లారీలలో మందిని తీసుకొస్తున్నారు, ర్యాలీలో పాల్గొన్న ఆందోళనకారులు అక్కడే కాలకృత్యాలు తీర్చుకోవడం, తదితర కార్యక్రమాలు చేస్తు న్నందువల్ల కాలనీ వాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వారు తమ బాధను, ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఇందిరా పార్కు ప్రక్కన వున్న ఎల్.ఐ.సి. కాలనీ దగ్గర పబ్లిక్ మీటింగులు జరుగుతుండడం వల్ల, అక్కడికి వచ్చినవారు తమ కావలసిన అవసరాలను అక్కడే తీర్చుకొంటున్నందువల్ల కాలనీవాసులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం గురించి గత రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాం, నేను గెలిచిన తర్వాత కూడా ప్రస్తావించడం జరిగింది. ఈ ఎల్.ఐ.సి. కాలనీ దగ్గర ఏడున్నర ఎకరాల స్థలం వుంది, దాన్ని పబ్లిక్ మీటింగు ప్లేస్‌గా చేయవద్దు, అక్కడ ఒక మల్టీ స్టోరీడ్ స్టేడియం కట్టమని చెప్పాము, దీన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకొచ్చాం .

ఉ.11.20

ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి, క్రీడా మంత్రిగారి దృష్టికి కూడా తెచ్చాను. 28వ తేది నాడు అదే ప్రాంతంలోబంద్ ఉంది . కాబట్టి నా కాన్స్‌టిట్యుయెన్సీలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. లక్షలాదిమందిని మోబిలైజ్ చేసి ఇబ్బంది పెట్టవద్దని, ఆ నిరసన వేరే రోజులలో కాని, ఈ ఆపద తీరిన తరువాత ఆ కార్యక్రమం తలపెడితే నాకేమి అభ్యంతరం లేదని అప్పీలు చేస్తున్నాను. ఈ విదంగా వారిని బాధ పెట్టవద్దని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ఒవైసీగారు అన్నీ చెప్పి రెండు సమస్యలు చెబుతున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. ఒక రాజకీయ పార్టీగా మీ అభిప్రాయం ఏమిటి? హైదరాబాదులో లక్షలాది మంది ఇండ్లు పోయి, వస్తువులు బయట పెట్టుకొని, ఎక్కడికక్కడే ప్రజలు బాధ పడుతున్నారు. అంటువ్యాదులు ప్రబలే భయంకరమైన పరిస్థితి ఉంది. ఈ పరిస్థితులలో 115 టీమ్స్‌ను తీసుకువస్తామంటున్నారు. ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, విశాఖపట్టణంలలో హెవీ రెయిన్స్ పడుతున్నాయి. ఏమవుతుందో తెలియని పరిస్థితి. అంటువ్యాధులు రాకుండా బ్లీచింగ్ వేసి శుభ్రంగా ఉంచి అందరికీ రిలీఫ్

ఇవ్వాలని చూస్తున్నాము. ఆ విధంగా నేను బాధ పడుతూ ఉంటే, హైదరాబాదుకు మనుష్యులను తీసుకు వచ్చి వాయిలెన్సు క్రియేట్ చేస్తామంటున్నారు.

పోలీసులను, గ్రేహౌండ్సును పంపించి వారిని కాపాడుతున్నాము. మేడ్చల్‌లో హోమ్ మినిస్టరుగారి కాన్‌స్టిట్యుయెన్సీకి ఎపిఎస్‌పి బెటాలియన్‌ను పంపించాము. ఇటువంటి పరిస్థితులను చూస్తూ, వాయిలెన్సు క్రియేట్ చేస్తామంటే, దానిని కండెమ్ చేయలేకపోతే నేను ఇంకేమి మాట్లాడలేను. ప్రజానీకమంతా వాచ్ చేస్తున్నారు. మనం ఎవరి నుంచైనా తప్పించుకోగలం కాని, ప్రజల నుంచి మాత్రం తప్పించుకోలేము. కరెంటు చార్జీల పెంపుదల విషయంలో కాని, ప్రజల సమస్యలు కాని, వరదల విషయంలో కాని ఎవరెవరు ఏమి చేస్తున్నారని ప్రజలంతా చూస్తున్నారు. కనీసం ఇప్పటికైనా ఒవైసీగారు, మీ పార్టీ వారు రియలైజ్ అయి, తప్పు చేసిన వారిని తప్పు అనే పరిస్థితి లేకపోతే ప్రజలు అపార్థం చేసుకునే పరిస్థితి వస్తుంది . అందుకని గుర్తు పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను.

పవర్ మీద ఎందుకు అపోజ్ చేయరంటే, కాంగ్రెస్‌ను సపోర్టు చేస్తున్నామని ఒవైసీగారు సమాధానం చెబుతారనుకుంటే, మేము ఎన్‌డిఎకి సపోర్ట్ చేస్తున్నాము కాబట్టి మమ్మల్ని అపోజ్ చేస్తున్నామని అన్నారు. ఎవరెవరి డెసెషన్సు వారికి ఉన్నాయి. ఎవరెవరి ఐడియాలజీస్ వారికి ఉన్నాయి. ప్రజలను మభ్య పెట్టడం కోసం అవాస్తవాలను వాస్తవాలుగా క్రియేట్ చేయాలంటే ప్రజలు మనకు సహకరించరు. మీ స్టాండు గురించి నేను ఏమనడం లేదు.

SRI ASADUDDIN OWAISI: Speaker Sir, we have Democracy. In a Democracy, everyone has a right to protest and the protest is being undertaken because of the hike in the power tariff. Speaker Sir, this is a heavy burden on the people. Disaster has already stuck us in the form of hike in the power tariff affecting the livelihood of the people. As if the said disaster was not enough, another disaster in the form of heavy rains and floods occurred resulting in heavy loss in terms of human life and property. Sir, I humbly request the Hon'ble Chief Minister to withdraw their support to the BJP Party. Then they can see the change in our approach towards them. We now call them Ex-friends. If they withdraw support to the BJP party then they can see our approach towards them. Speaker Sir, the hike in power tariff has destroyed the livelihood of many a people. The ball is now in the court of the Chief Minister. Our stand is very clear with regard to the havoc caused due to heavy rains and floods. We have 24 Cms. of rainfall in one day. Speaker Sir, right from Wednesday night our Party Members and party workers are working day and night. We are here to cooperate with the Government as far as the relief measures are concerned.

డా. కె. లక్ష్మణ్ః అధ్యక్షా, మిత్రులు ప్రస్తావించారు కాబట్టి మాట్లాడలేకుండా ఉండలేకపోతున్నాను. ఈ రాష్ట్రంలో, దేశంలో ప్రజలు ఎన్నికలముందు తమ మనోభావాలను వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెసు మరల అధికారంలోకి రాకూడదని , తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో కొనసాగాలని, కేంద్రంలో వాజ్‌పేయిగారి నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకున్నారు. ప్రజల మనోభావాలకనుగుణంగా తెలుగుదేశం, బిజెపి కలిసి ఎన్నికలలో పోటీ చేయడం జరిగింది. అందుకనే ఈ రెండు పార్టీలు కలిసి కాంగ్రెసును ఓడించి, చంద్రబాబుగారి నాయకత్వాన్ని కోరుకుని, వారిని గెలిపించి తీర్పు ఇచ్చారు. అలాగే కేంద్రంలో వాజ్‌పేయిగారి ప్రభుత్వాన్ని గెలిపించి తీర్పు ఇచ్చారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా ఎమ్ఐఎమ్ వారు కాంగ్రెసుతో సర్దుబాటు చేసుకున్నా, చేసుకోకున్నా వారిని ఆదరించలేదు. ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో కాంగ్రెసు రాకూడదనే అభిప్రాయంతో, కాంగ్రెసుని ఏకాకిని చేయడానికి మాత్రమే పోటీ చేయడం జరిగింది. అలాగే కేంద్రంలో కూడా జరుగుతుంది. ఒవైసీగారు మాట్లాడుతూ బిజెపి విత్‌డ్రా చేసుకుంటే, మేము మీతో కలిసి వస్తామని, మీతో ఉంటామని అన్నారు. ఈ విధమైన అభిప్రాయాన్ని ప్రజలు కోరుకోవడం లేదు. ప్రజల మనోభావాల మేరకే ప్రయోజనాలున్నాయి.

డా.కోడెల శివ ప్రసాదరావుః మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క, రాష్ట్ర ప్రజల యొక్క శక్తిని, సహనాన్ని ప్రకృతి పరీక్షిస్తున్నట్టుగా ఉంది. ఇంతకుముందు సీజన్‌లో రాష్ట్రంలోని 18 జిల్లాలు అనావృష్టి కరువు కోరలలో విలవిలలాడిన సంగతిని చూశాము. దానినుంచి తేరుకోకముందే, మూలిగే నక్క మీద త్రాటి పండు పడినట్టుగా, పదమూడు జిల్లాలలో తుఫాను, వరద ప్రమాదం, వరదల వల్లభారీ నష్టాన్ని చూస్తున్నాము. 23,24 తేదీలలో కురిసిన వర్షాలు, వరదలు ఈ రాష్ట్ర ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయని మనవి చేస్తున్నాను. వాస్తవానికి 22వతేది అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన వర్షం ప్రాణ నష్టానికి, భారీ ఆస్థి నష్టానికి కారణమైందని మనవి చేస్తున్నాను. హైదరాబాదు జంట నగరాలతో నాకు ఇరవై సంవత్సరాలు గా అనుభవం ఉంది. నాలుగు దశాబ్దాలుగా ఇంతటి వరద నీటిని, ఇంతటి నష్టాన్ని కాని చూడలేదని ప్రజలు అంటున్నారు. హైదరాబాదు నగరంలో హుస్సేన్‌సాగర్ క్రస్ట్ గేట్సు ఎత్తివేయటం వల్ల, నాలాలు పొంగి పొర్లటం వల్ల దాదాపు 70 మురికి వాడలు మునిగిపోయాయి. ఈ రోజు వరకు 15 లోతట్టు ప్రాంతాలు జల దిగ్బంధంలోనే ఉన్న సంగతి తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు రాత్రింబవళ్లు వరద తాకిడికి గురైన జిల్లాలను పర్యటించారు. హైదరాబాదులో ఎఫెక్టెడ్ ప్రాంతాలను కుడా వారు చూసి రావడం జరిగింది.

ఉ.11.30.

పర్సనల్‌గా మనిటర్ చేయడం జరిగింది ఒక సంఘటన మనవిచేస్తున్నాను . షౌకత్‌నగర్ – బంజారాహిల్స్, రోడ్ నెం 3 దగ్గిర 23వ తేదీన రాత్రి పదిన్నరకు మా డ్రైవరు వచ్చారు . ఏడుస్తూ వచ్చాడు –– మా చెల్లి, చెల్లి భర్త, మొత్తం 6 మంది పిల్లు చనిపోయారని చెప్పాడు – వెంటనే సిటి కమిషనర్, డిసిపి, విజయరామారావుగారు, అందరు వచ్చారు . సెమి పక్కా ఇండ్లకు కట్టబడిన కాంపౌండు వాల్ నాని , కూలి ఇళ్లమీద పడి నిద్రలో వున్నవారు మరణించారని చెప్పడం జరిగింది . నగరంలోంచి బయటికి ఎటు పోవాలన్నా, 4 – 5 అడుగుల నీరు ప్రవహిస్తోంది –– ఉధృతమైన వేగం –– ఎవరు అయినా దాంట్లో పడితే దాని స్పీడుకు కిలోమీటరు దూరంలో తేలే పరిస్థితులు మరొక్కసారి హైదరాబాదు నగరంలో చూశాము . బేగంపేటలో ఎంతో మంది 4 – 5 అడుగుల నీటిలో చిక్కుకున్నారు . బేస్‌మెంటులే కాకుండా, ఎపార్టుమెంట్సులో, ఫస్టుఫ్లోర్‌లో కూడా నీరు ప్రవహించింది . మొట్టమొదటి సారి, ఇవాళ హైదరాబాదు నగరంలో 41 సంవత్సరాల తరువాత వర్షం – వరద నీరు చూశాము . 13 జిల్లాల్లో తీవ్రమైన వర్షం వచ్చింది . మామూలు వర్షం కాకుండా, తక్కువ టైమ్‌లో ఎక్కువ వర్షం పడింది . డౌన్ పోర్ – దాంతో ఎంతో ప్రాణనష్టం, ఆస్థినష్టం జరిగింది . గుంటూరు జిల్లాలో చూస్తే, – మొత్తం రాష్ట్రంలో 13 మంది చనిపోయిన వారిని గుర్తిస్తే, గుంటూరు జిల్లాలో అత్యధిక సంఖ్యలో మరణించినందుకు విచారిస్తున్నాను . గుంటూరులో మరణించినవారు 38 మంది అయితే, ఇంకా కొంతమంది మిస్ అయ్యారు . శవాలు దొరక్క డిక్లేర్ చేయులేదు . భయం ఇప్పటికి కూడా పోలేదు . అందులో, రెండు సంఘటనలను మీదృష్టికి తీసుకువస్తాను . ఒకటి – నర్సారావు పేట నియోజకవర్గంలో, పట్నం నలు మూలల్లో రోడ్లు బ్లాకు అయ్యాయి – రవాణా సౌకర్యం లేదు . స్థంభించిపోయింది ప్రజానీకం . సత్తెనపల్లి – నర్సారావుపేట మధ్య ఒక కల్వర్టు దగ్గర వాగులో నీరు పొంగి, కల్వర్టు దాటి ప్రవహిస్తుంటే , అది, లోతు వుంధని తెలియక 8 మంది కల్వర్టు మధ్యలో వెళ్లిన తరువాత, ఆ నీటిలో కొట్టుకుపోతామని 8 మంది రేలింగ్సును పట్టుకుని కూర్చున్నారు . 8 మంది ప్రాణాపాయంలో ఉన్నారని, వార్త అందగానే నర్సారావు పేట పోలీసులు, ఫైర్ సర్వీసెస్ వారు, వచ్చి చూస్తే 8 మంది రేలింగ్‌ను పట్టుకున్న పరిస్థితుల్లో వున్నారు . నర్సారావుపేటకు సంబంధించిన, ఎస్ఐ ధైర్యంచేసి, ఈదుకుంటూ అక్కడికి వెళితే అక్కడ ఒక తూములో పడి అర్థ కిలోమీటరు కొట్టుకుపోయాడు . మామూలుగా అయితే, తూములో పడిన తరువాత ఎవరు బ్రతుకరు . కొంతదూరం పోయిన తరువాత ఆయన తిరిగి వచ్చి నాడు . వేరే వారు అయితే పారిపోయేవారు . దానికి బదులుగా వెనక్కు వచ్చి రేలింగు దగ్గరుకు ఈదుకుంటూ వచ్చి, ఆరుగురిని బయటకు తీసుకువచ్చారు . ఒకతను కొట్టుకుపోయాడు – 7వ మనిషి, పెళ్లికి సంబంధించిన సగం బట్టలు కొనుక్కొని చంకలో పెట్టుకుని వున్నారు . చేయి పట్టుకున్న తరువాత, బట్టలువదిలిపెట్టమంటె, వదలక , సంచిని పట్టుకోబోయి, జారి పడి కొట్టుకుపోయాడు . అలాంటి సంఘటనలు ఈ రాష్ట్రంలో ఎన్నో జరిగాయి . కారంపూడిలో గౌరవ ముఖ్యమంత్రిగారు నిన్న వచ్చారు . నక్కవాగు, ఒడ్డున నిర్మించిన లాడ్జిలో, ఎంతో మంది నిద్రిస్తున్ని సందర్భింలో వరద నీరు వస్తోంది . ప్రమాదం వస్తుందిని చెప్పినా,

ఎంత నీ వచ్చినా 5 – 6 అడుగుల కంటె ఎక్కువ రాదని భవనం రూఫ్ పైకి పోయి , వరదల కొట్టుకుపోయారు .ఇలాంటి ఎన్నో విచారకర సంఘటనలు తుఫాను సందర్భ్నంగా, రాష్ట్రంలో జరిగిన సంగతి మనవి చేస్తున్నాను . అదే కాకుండా, మానవ న ష్టం,తోపాటు రవాణా సౌకర్యం పూర్తిగా స్థంభించి పోయింది ఈ జిల్లాలో . గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా మద్రాసు నుంచి కలకత్తాకు వెళ్లే దారిలో మొత్తం దాదాపు 15 కి. మి. పొడవున అటూ, ఇటూ వాహనాలు ఆగిపోయాయి . తాగడానికి నీరు లేదు – తిండి లేదు . ఆవిధంగా ప్రతి చోట, ఈ ఎఫెక్టెడ్ జిల్లాలోని ప్రతి పట్టణం నలుమూలలో రోడ్లు తెగిపోయాయి . వాగులు పొంగిపోయి, రవాణా మొత్తం స్థంభించిన సంగతి మీదృష్టికి తెస్తున్నాను లోతట్టు ప్రాంతాలలో నీరు వస్తే, అధికారులు వారిని బలవంతంగా సామానలు తెచ్చుకోవడానికి సమయంలేదని, లేకుంటె, మీ ప్రాణాలు పోతాయని చెప్పి, కోపంతో, తీసుకువచ్చారు , .నర్సారావుపేటలో దాదాపు 4 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు చెర్చారు . ప్రతి పట్టణంలో కూడా ప్రజలను రక్షించడానికి, ఆస్థి నష్టం జరిగినా , ప్రాణాలు దక్కించడానికి కృషిచేసిన సంఘటన తెలియచేసుకుంటున్నాను . గుంటూరు జిల్లాలో పంటనష్టం చాలా జరిగింది . తెనాలి ప్రాంతంలో సుమారుగా డెల్టా ప్రాంతం మొత్తం లక్ష ఎకరాల వరి ముంపుకు గురి అయిపోయింది . మెట్ట ప్రాంతాలలో మిర్చి, అపరాలు , పత్తి 50 వేల ఎకరాలలో నష్టం జరిగింది . ముంపుకు గురైంది అని తెలియచేసుకుంటున్నాను . ఈరోజు తెనాలి డివిజన్లో, మంగళగిరిం ప్రాంతంలో చాలా నష్టం జరిగింది . పశునష్టం – వేలాది సంఖ్యలో – గొర్రెలు, కోళ్లు, మేకలు, – చనిపోవడం జరిగింది . పంచాయతిరాజ్ ట్యాంక్సు, మైనర్ ఇరిగేషన్ ట్యాంక్సు తెగిపోయి, వచ్చే ప్రవాహం వల్ల కూడా వరదా నీటి ఉధృతి పెరిగింది . దాని వల్ల నష్టం తీవ్రంగా పెరిగిందని తెలియచేసుకుంటున్నాను . అదేవిధంగా ఎన్నో ట్రాన్సుఫార్మర్లు కొట్టుకుపోయాయి . లైన్లు చెడిపోయాయి స్థంబాలు కూలిపోయాయి . దాని వల్ల విద్యుత్ సరఫరా దెబ్బతిన్నదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . డ్రెయిన్స్ – మురుగు నీరు కాలువలు పొంగిపోయాయి . ఓగేరు, నక్కవాగు, గుంటూరు జిల్లాలో పొంగి,పంట నష్టానికి కారణం అయింది . ఈ విధంగా జరిగిన సంఘటనలు చూస్తే, తీవ్రమైన వర్షానికి తుఫాను కారణం అయితే, ఇంతకు ముందు చర్చలు జరిగిన సందర్భంలో చెప్పినట్లుగా, ఆక్రమణలు కూడా ఒక కారణం . హైదరాబాదు నగరంలో, హుస్సేన్‌సాగర్ నాలా గాని, మూసీనది పరీవాహక ప్రాంతం గాని, ఇవన్ని కూడా ఆక్రమణలకు గురై నీరు సరిగా పోయే మార్గం లేక ఈ నగరంలో ఇళ్లు ముంపునకు గురైనాయి . ఈ నగరంలో అనేక తటాకాలు, చిన్న చిన్న టాంకులు పూడ్చేసి, ఇళ్లు కట్టడం వలన వరద నేరు పోలేక రోడ్ల మీదికి వచ్చిన సంగతి మీకు గుర్తు చేస్తున్నాను . ఈ కారణాలను ఆలోచించాల్సిందిగా మనవిచేస్తున్నాను . కారంపూడిలో కూడాజరిగిన భవనం కూలిపోవడంగాని, అందులోని ప్రజలు ప్రాణాలుస కోల్పోవడానికి కారణం ఏమిటంటె, ఆక్రమణవల్లే . డ్రెయిన్స్ – డెల్టా ప్రాంతంలో డ్రెయిన్స్‌కు మరమత్తులు లేక పోవడం వల్ల , మురుగు నీరు సరిగా పోలేక పొంగుతున్నాయని తెలియచేసుకుంటున్నాను . ఇరిగేషన్ డిపార్టుమెంటులో ఒక సూత్రం వుంది . పంట కాలువలు రిపేర్లు పైనుంచి కిందకు చేయాలని వుంటుంది కిందినుంచి పైకి చేయడానికి సిద్ధంగా వుండరు . అలాచేయకపోవడం వల్ల నీరు సముద్రంలోకి పోదు . అలా ఓపెన్ చేయకుండా, ఎండ్ పాయింటు చేయకుండా వృధా అయున నీరు పొంగుతున్న సంగతి తెలియచేస్తున్నాను .

ఉ.11.40

అదే విధంగా వంతెనలు. కల్వర్ట్సు కానీ కాజ్‌వేస్ కానీ అన్నీ కూడా ఎక్కువ సంఖ్యలో ఉండి శిధిలావస్థలో ఉన్నాయి. ఎంత అట్టడుగుకు నీరు పోతున్నదో అంచనా లేకుండా ఉండడంతో కొట్టుకుపోవడం జరుగుతోంది. దాని వల్ల అధికంగా ప్రాణ నష్ట జరిగింది. కల్వర్ట్సులో లోపం వల్ల ఎక్కువగా ప్రాణ నష్టం జరిగింది. డ్యాంలను ఛైన్స్ సిస్టంగా చేస్తున్నారు. ఇది మంచి కోసమే చేస్తున్నారు. ఒక డ్యాం నిండితే, క్రింది దానికి, ఆ క్రింది దానికీ నీరు వచ్చి, నీరు వృధాగా పోకుండా వ్యవసాయానికి ఉపయోగిస్తుందని పెట్టుకున్నాము కానీ దాని వల్ల నష్టం కూడా జరుగుతోంది. వరద వచ్చి, ఒకటి బ్రీచ్ అయితే, ఛైన్ సిస్టంలో 10, 12 డ్యాంలు కూడా బ్రీచ్ అవుతున్న సందర్భాలు చూస్తున్నాము.

కమ్యూనికేషన్ వ్యవస్థ బాగా లేదు. సకాలంలో సరైన హెచ్చరికలు లేక నష్టానికి కారణం అవుతున్నది. ఎంతగా జాగ్రత్తలు తీసుకోవాలి అనేది ఆలోచిస్తే, ఇప్పుడే కాదు ఎప్పుడు వరద వచ్చినా, కరువు వచ్చినా ముఖ్యమంత్రిగారు ప్రత్యక్షంగా వెళ్లడం, బాధితులను పరామర్శించడం, ఓదార్చడం, సకాలంలో వారికి సహాయం చెయ్యడం జరుగుతోంది. అట్లాగే ఇప్పుడు కూడా చేస్తున్నారు. నేను కోరుతున్నాను. ఈ సహాయక చర్యలు చేసే విషయంలో మూడు రకాలుగా ఆలోచించాలి. ఒకటి, అత్యవసరం సహాయక చర్యలు. వచ్చిన వర్షాల నష్టం గురించే కాకుండా, రాబోయే 36 గంటల కాలంలో కూడా తుఫాను వస్తుందని సమాచారం ఉంది కనుక వల్నరబుల్ ప్రాంతాలలో గల వారిని సురక్షిత ప్రాంతాలకు పంపాలి. ఆరోగ్యం విషయంలో, శానిటేషన్ విషయంలో, ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. రెండోది, దాంతోపాటు తాత్కాలిక సహాయక చర్యలు తీసుకోవాలి. చనిపోయిన కుటుంబాల వారికి ఎక్స్‌గ్రేషియా ఇప్పటికే ప్రకటించారు. దాని కోసం వారిని ఎక్కువగా తిప్పించుకోకుండా సకాలంలో పంపిణీ చెయ్యాలి. బట్టలు, గిన్నెలు ఇవ్వాలి. ఆర్థికంగా కూడా సహాయం చెయ్యాలి. మూడోది, శాశ్వత చర్యలు తీసుకోవాలి. పంట పోయిన వారికి మళ్లీ నిలదొక్కుకోడానికి, వ్యవసాయం చెయ్యాలంటే సరైన విత్తనాలు, ఎరువులు సబ్సిడీపైన ఇవ్వాలి. వారి రుణాలను వాయిదా వెయ్యాలి. వడ్డీ మాఫీ చెయ్యాలి . రీషెడ్యూల్ చెయ్యడమే కాకుండా రీలోనింగ్ ఫెసిలిటీ ఇవ్వాలి. ఇంకా చిన్న చిన్న వ్యాపారులకు, హాకర్స్‌కు, చిన్న చిన్న బిజినెస్‌లు చేసుకునే వారికి పని లేకుండా బాధపడే వారికి, సహాయం చెయ్యాలి. శాశ్వత చర్యలకలో భాగంగా కేంద్రప్రభుత్వం సహాయం తీసుకోవాలి. కేంద్ర మంత్రిగారు బృందంతో వచ్చారు. సంతోషం . గత అనుభవాలు చూస్తే, కేంద్ర బృందం వారు వస్తూనే, రాష్ట్రం ఉన్న దానికంటే ఎక్కువ చేసి చెబుతుందనే అపవాదు ఉంది. అట్లాకాకుండా వాస్తవిక దృక్పథంతో చూసి, జరిగిన నష్టాన్ని సరిగ్గా పరిగణనలోకి తీసుకోవాలి. సహజంగా కెలామిటీ వస్తే వారు వెంటనే రాకుండా, కొద్ది రోజుల తరువాత రావడం వల్ల జరిగిన నష్టం కనిపించకపోవడం, దాంతో తక్కువ అంచనాలు వేసి, తక్కువ సహాయం చెయ్యడం జరుగుతోంది. అట్లాకాకుండా, జరిగిన నష్టాన్ని వాస్తవంగా పరిగణించి, కేంద్ర ప్రభుత్వం సహాయం చెయ్యాలి. ఊరందరిదీ ఒక దారి అయితే, ఉలిపికట్టెది మరొక దారి అంటారు. ప్రజల నష్టాన్ని సామాజికంగా అంతా కలసి ఎదుర్కోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం అంతా కలసి ఎదుర్కోవాలి. కానీ కొందరు చెప్పినట్లుగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కానీ, శాసన సభ్యులు కానీ దీనికి ప్రాధాన్యత ఇవ్వకుండా, నిరాహారదీక్షలకే ప్రాధాన్యం ఇస్తామని అనడం చాలా దురదృష్టం . ఈ అత్యున్నత సభలో జరుగుతున్న సహాయక చర్యలపై చర్చలలో పాల్గొని, తగిన సూచనలు ఇస్తే బాగుండేది. అట్లాకాకుండా, నిరాహారదీక్షల పేరుతో ఇంకా కొనసాగిస్తాము అని అనడం భావ్యంగా లేదు. సస్పెన్షన్‌ను కూడా ఎత్తివేయడం జరిగింది. అయినా వారు సభలోకి రాకుండా, తమ విలువైన సమయాన్ని ప్రజలకు ఉపయోగించకుండా, అన్నిటికంటే నిరాహారదీక్షలే ముఖ్యం అని చెప్పడం వారి బాధ్యతారాహిత్యం . బస్సుల ధ్వంసం చెయ్యడం కానీ ఇవన్నీ మంచిది కాదు. వారు అంటున్నారు. ' తాము చేసేదా ప్రజల కోసం' అంటున్నారు. ఇప్పుడు వాస్తవంగా ప్రజలకు కావలసింది నిరాహారదీక్షలా, తక్షణ సహాయక చర్యలా? ఆపద సమయంలో కావలసింది ఉపన్యాసాలా, ఓదార్పా? నిరాశ్రయులకు సహాయక చర్యలా? కాంగ్రెస్ పార్టీ వారు ఆలోచించాలి. సమస్యను జటిలం చెయ్యకుండా, తగిన నిర్ణయం తీసుకోవాలి. వారి అభిప్రాయం వారు చెప్పారు. ఏ పరిస్థితిలో విద్యుత్ ఛార్జీలను పెంచవలసి వచ్చిందీ ముఖ్యమంత్రిగారు చెప్పారు. దీనిపై ప్రజలే సరైన న్యాయనిర్ణేతలు. వారే చెప్పాలి. చెప్పారు కూడా. ఉచితంగా విద్యుత్ ఇస్తామని అన్నా కూడా ప్రజలు నమ్మలేదు. మనందరి మంచి కోసం కఠిన నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుందని చెప్పినా కూడా ప్రజలు నమ్మి తెలుగుదేశం పార్టీకి అధికారం ఇచ్చారు. ఎక్కువ రాజకీయం చేయడం మంచిది కాదు. బిజిలీ బంద్ అన్నారు. 24వ తేదీన వరదల పరిస్థితి మీద చర్చించడానికి అఖిల పక్షాన్ని సమావేశానికి పిలిస్తే ' మేము రాము' అని చెప్పి, 'మాకు బిజిలీ బంద్ కార్యక్రమ ఉంది' అంటే, వరద పరిస్థితులకంటే ఆ కార్యక్రమం ముఖ్యమని అనుకోవాలా? ఏది ముఖ్యం? పుండు మీద కారం చల్లినట్లుగా ప్రజలు ఒకవైపున బాధ పడుతుంటే, బిజిలీ బంద్ చెయ్యమనడం సమంజసమా? వారు కావాలని వాలంటరీగా బంద్ చేస్తే అది వేరే విషయం . నష్టం లేదు. వారికి ఇష్టం లేకపోయినా, సబ్‌స్టేషన్స్‌కు వె ళ్లి, బలవంతంగా పవర్ ఆపించడం ఎంత బాధ్యతారాహిత్యం? దీనిని ప్రజలు క్షమించరు. వాస్తవాలను వారు గుర్తించాలి. ఉన్నతమైన ఈ సభలో జరిగే కార్యక్రమాలలో పాల్గొని, రాష్ట్ర ప్రజల కొరకు, వారి ప్రయోజనాలకు

పని చెయ్యాలని వారిని కోరుతున్నాను. ఎఫెక్ట్ అయిన 13 జిల్లాలలో బాధిత ప్రజలను కలుసుకుని, వారిని బాధల నుంచి విముక్తి చెయ్యాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో మూడు, నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఏర్పడిన మంత్రి ఎవరూ ఊహించని విధంగా రాష్ట్రప్రజలందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రజా జీవనాన్ని స్థంభింపచేసింది. గ్రామాలకు గ్రామాలే పూర్తిగా సంబంధాలు లేకుండా తెగిపోవడం జరిగింది. మృతుల సంఖ్య చూస్తే దాదాశ 131 మంది చనిపోయారు. నష్టం రు. 700 కోట్లు రావడం జరిగింది. ఇంకా మన దృష్టికి రానివి చాలా మరణాలు కానీ, ఆస్థి నష్టం కానీ జరిగి ఉంటుందని భావించడం జరుగుతోంది. అంతే కాదు. ఈ రోజున దీని మీద రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని చెప్పడంలో ఎంత మాత్రం వాస్తవం లేదు. మా ప్రాంతంలో జరిగిన సంఘటనలు చూస్తే, మా కర్నూలు జిల్లాలో కడప హైవే మీద ఒక బస్సు వరద కాలువలో కొట్టుకుపోతే, 45 ప్యాసింజర్స్ టాప్ మీద ఉన్నారని తెలిసి ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి ఆ ప్రాంతానికి హెలికాప్టర్‌ను పంపి, వారిని ఆదుకున్నారు. అంతేకాదు, మా తాలూకాలో పెదకందుకూరు గ్రామంలో 11 మంది ఒక చెట్టు మీద ఉండిపోతే, గజఈతగాళ్లను పంపి వారిని రక్షించారు.

ఉ. 11.50

అంతే కాదు అర్థ రాత్రి గ్రే హౌండ్స్ సహాయం వరదబాధితులకు ప్రాణదానం అని చెప్పి మరి మన ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి డి.జి.పి ని పంపించి అక్కడ కూడా దాదాపు 45 మందికి ప్రాణ దానం చేయడం జరిగింది. అంతే కాదు – ముఖ్యమంత్రి గారు గత మూడు రోజులుగా వరదల పైనే దృష్టిని సారించి సుడిగాలిలా పర్యటిస్తూ బాధితులను ఆదుకుంటూ, వారిని పాత జీవితానికి ఎలా తీసుకురావాలా అనే తపన వారిలో ఎక్కువగా కనిపించడం జరిగింది. వరద నీటిలో, బురద నీటిలో తిరుగుతూ, బాధితులను పరామర్శించడం నిజంగా మనం అందరం అభినందించ దగిన విషయం. అంతే కాకుండా ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను ఆదుకోవాలని అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించినా కూడా ఈ రాష్ట్ర ప్రజల కంటే కూడా మాకు రాజకీయమే ముఖ్యం అనే ఉద్దేశ్యంతో ఈ రోజు ప్రతిపక్షాలు అఖిల పక్ష సమావేశానికి హాజరు కాకపోవడమే కాకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా ఫెయిల్ అయింది అని చెప్పడం చాలా బాధాకరమైన విషయం అని సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ రోజు అధికార యంత్రాంగం కూడా గత మూడు రోజులుగా కంటి మీద కునుకు లేకుండా అధికారులు అందరూ కూడా వరదలు వచ్చిన ప్రాంతాలలో చిక్కుకున్న వారికి వారు సహాయం చేస్తుంటే వారి ఆత్మ స్థైర్యం దెబ్బ తినే విధంగా మాట్లాడడం మంచిది కాదూ అని తెలియజేసుకుంటున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఎంతో ఆదుకుంటున్నది. చనిపోయిన వారికి ఒక్కొక్కరికీ లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించడం జరిగింది. అంతే కాకుండా వరద బాధితులకు 20 కిలోల బియ్యం, వంట సామాగ్రికి రు.250 లు, బట్టల కోసం రు.250 లు మంజూరు చేయడం జరిగింది. ఈ విషయం పై ప్రభుత్వాన్ని అభినందించాలి. ఎయిర్ ఫోర్స్ అధికారులు, పోలీసు అధికారులు వెంటనే స్పందించి ఎంతో మంది ప్రాణాలు కాపాడడం జరిగింది. హెలికాప్టర్స్ ద్వారా, బోట్స్ దారా ఎంతోమంది ప్రాణాలు కాపాడడాన్ని మనం అభినందించాలి. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా మన రాష్ట్రం దాదాపు రు.300 కోట్లు తక్షణ సహాయం కావాలని అడగడం జరిగింది. దాని మీద ప్రధానమంత్రి గారు ఫోన్‌లో మాట్లాడారు అని చెప్పారు. గతంలో కూడా ఆశించిన స్థాయిలో కేంద్ర ప్రభుత్వం మనకు సహాయం చేయలేక పోయిన విషయం మన అందరికీ తెలుసు. ఈ సారి అయినా తగిన సహాయం చేస్తారని ఆశిస్తున్నాను.

రైతుల పరిస్థితి చూస్తే – ఒక సంవత్సరం వరదవస్తే, ఒక సంవత్సరం కరువు వచ్చి ఈ రాష్ట్ర రైతాంగం కోలుకోలేని విధంగా దెబ్బ తింటున్నారు. రాష్ట్రంలో దాదాపు 75 శాతం వ్యవసాయం మీద ఆధారపడి ఉంది. రైతు బాగుంటే తప్ప ఈ రాష్ట్రం అభివృద్ధి చెందదు అన్న విషయం మన అందరికీ తెలుసు. కాబట్టి ఆ రైతాంగాన్ని మనం ఆదుకోవలసిన అవసం ఎంతైనా ఉందని మీ దృ ష్టికి తీసుకు వస్తున్నాను. తుఫాను వచ్చినప్పటి కంటే కూడా వచ్చిన తరువాత దాని ప్రభావం ఎక్కువగా మన మీద చూపుతుంది.

ముఖ్యంగా ఆరోగ్యం, వ్యవసాయం మీద ఎక్కువగా ప్రభావం పడుతుంది. ఈ రోజు పూర్తిగా మంచి నీళ్లు కలుషితం అయ్యి ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది కాబట్టి ముఖ్యమంత్రి గారిని కోరు కుంటున్నాను. ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో ఉన్న డాక్టర్లను అప్రమత్తం చేసి గ్రామాలకు వెంటనే తరలించి అక్కడ ఆరోగ్యానికి సంబంధించిన విషయాలు ప్రజలకు తెలియజేయాలి. డాక్టర్ల ద్వారానే కాకుండా టి.వి ల ద్వారా ప్రచారం చేయించి వాటి మీద ఎక్కువ దృష్టి సారించవలసి ఉంటుంది.

అంతే కాకుండా వ్యవసాయ అధికారులను తక్షణమే వారు సెలవులో ఉన్నా సరే పిలిపించి వారిని గ్రామాలకు తరలించాలి. కొన్ని చోట్ల ఎక్కడైనా పోస్టులు ఖాళీగా ఉంటే బదులుగా వేరే వారిని పంపించి అక్కడి రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. నంద్యాల ప్రాంతానికి ముఖ్యమంత్రి గారు రావడమే కాకుండా రెండు గంటల పాటు ప్రతి వీధి వీధి పర్యటించి అక్కడ జరిగిన నష్టం అంతా ప్రత్యక్షంగా చూడడం జరిగింది. నంద్యాల, ఆత్మకూరు ప్రధానమైన రోడ్డు ఒకటి ఉంది. నంద్యాల నుంచి శ్రీశైలం పోయే రోడ్డు అది కొట్టుకుపోయింది. దాదాపు చాలా గ్రామాలకు అది కనెక్టెడ్ ఉంది. ఇతర గ్రామాల నుంచి నంద్యాలకు వచ్చే అవకాశం లేదు. నంద్యాలకు వచ్చి కూలీ పనులు చేసుకునే వారు చాలా మంది ఉన్నారు. ఆ రోడ్డును యుద్ధ ప్రాతిపదిక మీద వేయాలని కోరుకుంటున్నాను. ప్రభుత్వం చేసే సహాయమే ప్రజలకు, రైతులకు జరిగిన నష్టాన్ని పూడ్చలేకపోయినా కూడా వేడి నీళ్లకు చన్నీళ్లు తోడు అన్నట్లు వారికి కొంత ఊరట మాత్రం కలిగిసైంది. కాబట్టి ఇది పూర్తి బాధ్యత ప్రభుత్వానిది అని కాకుండా స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామిక సంస్థలు స్పందించి ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత ఉందని నేను వారికి కూడా మనవి చేసుకుంటున్నాను.

ముఖ్యమైన విషయం ఏమంటే ఈ జరిగిన పంట నష్టం అంచనా వేయడం గతంలో కూడా కొన్ని చోట్ల అవకతవకలు జరిగాయి. వ్యవసాయానికి సబంధించిన అధికారులు గ్రామాలలో పర్యటించక, పంటలను చూడకనే వి.ఏ.ఓలను పంపించి పంట నష్టాలను అంచనా వేయించడం జరిగింది. కాబట్టి పూర్తిగా వి.ఏ.ఓల మీద ఆధారపడకుండా అగ్రికల్చర్ ఆఫీసర్స్ స్వయంగా వెళ్లి ఎక్కడైతే పంట నష్టం జరిగిందో వాటిని గుర్తించి ఈ వి.ఏ.ఓల ప్రమేయం తగ్గించి ఈ సారి ఇచే ఈ పంట నష్టం యొక్క ఆర్థిక సహాయంలో అవినీతి ఎంత మాత్రం జరగకుండా చూడాలి. ఎందుకంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కష్టపడి నిధులను తెప్పించి ఇక్కడకు పంపించడం జరుగుతోంది కాబట్టి వాటిలో అవినీతి జరగకుండా చూసుకోవలసిన బాధ్యత కూడా ఉందని ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను.

అంతే కాకుండా వరదలలో కొట్టుకుపోయిన పశువులకు, గొర్రెలకు కూడా ప్రభుత్వం సహాయం అందించాలని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. వర్షాలు వచ్చినప్పుడు ఎక్కువగా ఎమ్.ఐ ట్యాంక్స్ బ్రీచ్ కావడం వల్ల ఎక్కువ నష్టం జరుగుతుంది. ప్రభుత్వం ఎన్నో నిధులు వాటికి కేటాయిస్తున్నప్పటికీ అక్కడక్కడా నాణ్యత లోపిస్తున్నదని తెలియజేస్తున్నాను. దానికి సరయిన సాయిల్ వేయక పోవడం వల్ల ఈ చెరువులు బ్రీచ్ కావడం, వాటి వల్ల పంట నష్టం కూడా అధికంగా జరుగుతున్నది కాబట్టి ఎమ్.ఐ ట్యాంక్స్ మీద కూడా దృష్టి కేటయించి మళ్లీ ఇటువంటి నష్టం జరగకుండా చూడాలని కోరుకుంటున్నాను.

అంతే కాదు – రైతులకు పంటల భీమా పథకం మనం పెట్టడం జరిగింది. కాని దానిని పూర్తి స్థాయిలో తీసుకోలేక పోయాము. దాని మీద దృష్టి సారించి పంటల భీమా పథకం రైతాంగానికి అవసరం అయ్యే విధంగా రైతులకు అందుబాటు లోకి తీసుకు రావాలని కోరుకుంటున్నాను. రైతులకు ఇచ్చిన సహకార రుణాలను రీ షెడ్యూల్ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. తిరిగీ పంటలు వేసుకోవడానికి విత్తనాలను అందించి వారిని ఆదుకోవలసిందిగా కూడా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. అన్ని విధాల ఆదుకుంటున్న ప్రభుత్వానికి సహకారాన్ని అందించవలసింది పోయి ప్రభుత్వాన్ని క్రిటిసైజ్ చేసి మాట్లాడే పద్ధతి ఎంత మాత్రం మంచిది కాదు. ఇది రాష్ట్ర ప్రజలకు సబంధించిన విషయం కాబట్టి ప్రతి పక్షాల వారికి ఏ మాత్రం బాధ్యత ఉన్నా దాని మీద స్పందించి ప్రజలను ఆదుకోవాలి. ఇంతవరకు ఎక్కడ వరద వచ్చిందో , ఎక్కడ ప్రజలు ఇబ్బంది పడుతున్నారో కూడా వారికి తెలియదు. కేవలం హైదరాబాదులో రాజకీయ లబి కోసమే వారు నిరాహార దీక్షలు చేస్తున్నారు అనేది రాష్ట్ర ప్రజలు

గమనిస్తున్నారు కాబట్టి ఇకనైనా ప్రజల కోసం ఆలోచించి ప్రజలను ఆదుకుంటున్న ఈ ప్రభుత్వానికి సహకరించవలసిందిగా కోరుకుంటున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియ జేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.
మ. 12-00

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఫాక్స్‌సాగర్ కుత్‌బుల్లాపూర్‌లోవున్నది. దానినుంచి హుస్సేన్‌సాగర్‌కు నీరు వచ్చే అవకాశం వున్నది. ఒక మీటరు బ్రీచ్ పడిందని మునుపే చెప్పాను. ఆర్మీని, ఎ.పిఎస్.పి.ని పంపించి ఇసుక, సిమెంటు అవన్నీ పెట్టి టోటల్‌గా కంట్రోల్ చేశాము. ఎంత మాత్రం ప్రమాదం లేదు. ఒక వేళ ఆ నీరు హుస్సేన్‌సాగర్‌కు వచ్చినా ప్రమాదమేమీ లేదు. ఎందుకంటే ఆ విధంగా వాటర్ కంట్రోల్ అయింది కాబటి సమస్య లేదు. టౌన్‌లో ఒక రూమర్‌ను క్రియేట్ చేశారు. హుస్సేన్‌సాగర్ తెగిపోయిందని ఒక ప్యానిక్ రియాక్షన్‌ను టౌన్ అంతా ప్రచారం చేశారు. దీనితో ప్రజలంతా భయపడే పరిస్థితి వస్తున్నది. అందుకని నేను ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. అక్కడ హోమ్ మినిష్టరు వున్నారు. పర్సనల్‌గా వారు చూసుకుంటున్నారు. ఆ చెరువుకు ఏ మాత్రం బ్రీచ్ అయ్యే అవకాశం లేదు. ఒక వేళ బ్రీచ్ అయినా కూడా ఆ నీరు హుస్సేన్‌సాగర్‌కు వచ్చినా ఆ సర్‌ప్లస్ వాటర్ పోవడానికి అవకాశం వున్నది. అందుచేత హుస్సేన్‌సాగర్ క్రింది ప్రాంతాలలో వున్న వారు భయపడవలసిన అవసరం లేదు. మేము డిపార్ట్‌మెంట్‌కు చెప్పి మైకులు పెట్టి ఎనౌన్స్ చేయమన్నాము. టి.వి.ల ద్వారా చెప్పమన్నాము. అన్ని విధాల ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. కాబట్టి మరొకసారి హుస్సేన్‌సాగర్ క్రింది ప్రాంతాలలో వుండే ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కేబుల్ నెట్‌వర్క్ వారిని కూడా తెలియజేయమని కోరుతున్నాను. లంగర్‌హౌజ్ దగ్గర, గోల్కొండ దగ్గర వున్న రెండు ట్యాంకులను బ్రీచ్ అయ్యే పరిస్థితి నుంచి పూర్తిగా కంట్రోల్ చేశామని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ టి. శ్రీనివాసయాదవ్ (సికింద్రాబద్) :- అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన ఈ వర్షాల వలన ప్రత్యేకించి 1956వ సంవత్సరము తరువాత మొట్టమొదటిసారిగా హైదరాబాదు జంట నగరాలు అతలాకుతలం అయ్యాయి. జంట నగరాల ప్రజలు ఈ రోజు చాల ఇబ్బందులకు గురి అవుతున్న పరిస్థితి వున్నది. ప్రత్యేకించి మేజర్‌గా వున్న చాలా ప్రాంతాలలో ఈ రోజు జన జీవనం స్తంభించిపోయింది. ముఖ్యంగా నా నియోజక వర్గం లో మహమ్మద్‌గూడ, షాబాద్‌గూడ, అంబానగర్, ఎన్.ఆర్.ఎన్. నగర్, భవానీ నగర్, చిలకల గూడ, ఇంద్రా నగర్, సత్యానగర్, లాలాపేట, మెట్టుగూడ, ఆలుగడ్డబావి, బ్రాహ్మణబస్తీ ప్రాంతాలలో చాలా వరకు డ్యామేజ్ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సంఘటనల విషయంలో ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించడమే గాకుండా ఉదయం కానీ లేకపోతే మధ్య రాత్రి కానీ అన్ని ప్రాంతాలు తిరిగి తక్షణ సహాయం జరిగేటట్లు చూశారు. ఒక్కొక్క నియోజక వర్గానికి ఒక మంత్రిని అప్పాయింట్ చేయడం జరిగింది. మా దగ్గర నిన్న సివిల్ సప్లయిస్ మంత్రిగారు సుమారు 5 గంటలు పర్యటించారు. మా నియోజక వర్గంలో సుమారు ముగ్గురు మరణించడం జరిగింది.

ఈ రోజు ప్రకృతి వలన వచ్చిన ఈ సంఘటన విషయంలో ఎవ్వరు ఏమీ చేయలేరు కానీ భవిష్యత్తును దృష్టిలో వుంచుకుని ఒక ఫ్యూచర్ ప్లానింగ్ ప్రకారం సివరేజ్ సిస్టాన్ని ముందుకు తీసుకుపోయినట్లయితే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అరికట్టవచ్చు. హైదరాబాదు సికిందరాబాదు జంట నగరాలలో ప్రత్యేకించి బేగంపేట కానీ, రసూల్‌పురా ప్రాంతం కానీ, టోలీచౌక్ కానీ ఓల్డ్ సిటీ కానీ ఇలా మిగిలిన ప్రాంతాలలో ఈ రోజు జన జీవనం స్తంభించిపోయింది. ప్రభుత్వం వెంటనే స్పందించడమే గాకుండా చాలా వరకు రిలీఫ్ మెజర్స్ క్రింద అనేకమైన సత్వర చర్యలు తీసుకోవడం జరిగింది. 48 గంటలు దాటినా నీరు వెళ్లని పరిస్థితి వున్నది. కొన్ని, కొన్ని ప్రాంతాలలో అధికారులు ఇంకా ముందుకు వెళ్లవలసిన అవసరం వున్నదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే సరైన సందర్భాలలోనే అధికారులు స్పందించినట్లయితే బాధితులను ఆదుకోవడానికి ఆస్కారం వుంటుంది. ఈ మధ్య జంట నగరాలలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోవడంతో సానిటేషన్ కండిషన్ కానీ, రోడ్స్ డ్యామేజ్ కావాడం జరుగుతున్నది. పాపులేషన్ విషయానికి వచ్చినప్పుడు 5 లక్షల మందికి సరిపడ కనీస వసతులను

జంటనగరాలలో ఏర్పాటు చేయడం జరిగింది. అదే ఈ రోజు సుమారు 50 లక్షల వరకు జనాభా పెరిగిపోవడంతో ఎక్కడ చూసినా స్థలం లేని పరిస్థితి జంటనగరాలలో వున్నది.

ఈ అధిక వర్షాల వలన జరిగిన డ్యామేజికి అనేక రకాల కారణాలు వున్నాయి. ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్ కానీ లేకపోతే నాళాలను ఎన్‌క్రోచ్‌చేసి కట్టిన పరిస్థితులను దృష్టిలో వుంచుకుని అధికారులు వాటిని ఇమీడియట్‌గా డిమాలిష్ చేయవలసిన అవసరం వున్నదని గుర్తు చేస్తున్నాను. దీని వలన జన జీవనం స్తంభించి పోయింది. అధిక వర్షాల వలన ఫస్ట్‌ఫ్లోర్ కానీ , గ్రౌండ్ ఫ్లోర్‌లోకి కానీ నీరు వచ్చిన పరిస్థితి వున్నది. ఇవన్నీ దృష్టిలో వుంచుకుని భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ప్రభుత్వ తగిన జాగ్రత్తలు తీసుకుని ముందుకు వెళ్లవలసిన అవసరం వున్నది. మేజర్‌గా నా నియోజక వర్గంలో చాలా ప్రాంతాలు దెబ్బతినడమే గాకుండా ముగ్గురు చనిపోవడం, ఒక బాలుడు అడ్రసు లేకుండా పోయిన పరిస్థితి వున్నది. కాబట్టి జంటనగరాలను దృష్టిలో వుంచుకుని మనం ఫ్యూచర్ ప్లానింగ్ చేసినట్లయితే తప్పకుండా జంట నగరాలను అన్ని రంగాలలో కాపాడుకోవడానికి అవకాశం వుంటుంది. హుస్సేన్‌సాగర్ క్రింద ప్రాంతాలలో కానీ, అదే విధంగా నాగమయ్యకుంట, హిమయత్‌నగర్ ఇలా అనేక ప్రాంతాలలో ఇప్పటికి నీరు నిల్వ వున్న పరిస్థితి వున్నది. ఇప్పటికయినా మనం ముందుకు వెళ్లవలసిన అవసరం వున్నది. అధిక వర్షాల వలన జంట నగరాలలో చాలా దారుణమైన పరిస్థితి వున్నందున కాంగ్రెస్ పార్టీ వారు 28వ తేదీన తలపెట్టిన 'చలో అసెంబ్లీ ' కార్యక్రమాన్ని విరమించుకోవలసినదిగా కోరుతున్నాను. ఎందుకంటే రోడ్లు డ్యామేజ్ అయిన కారణంగా వాటిని అధికారులు రెక్టిఫై చేసే పరిస్థితులలో వున్నారు కాబట్టి దానిని విరమించుకోవలసినదిగా రిక్వస్ట్ చేస్తున్నాను.

మనం రాజకీయాలు చేసుకోవడానిక అనేక రకాలైన వేదికలు వున్నాయి కాబట్టి ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వారే వాలంటరీగా ముందుకు వచ్చి ప్రజలను పరామర్శించి, వారికి సహాయసహకారాలు అందించి, వారికి చేదోడు, వాదోడుగా వుండాలని కోరుతున్నాను. అధిక వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని ప్రభుత్వం అంచనా వేసే కార్యక్రమం జరుగుతున్నది. కొన్ని ప్రాంతాలలో అధికార్ల నిర్లక్ష్యం వల్ల సహాయక చర్యల విషయంలో చాలావరకు ఇబ్బంది ఎదుర్కోవలసి వస్తోంది. ఈవిషయంలో తగిన చర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారిని , సంబంధిత అధికార్లను, మంత్రులను రిక్వెస్ట్ చేస్తున్నాను. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా వుండేందుకు అండర్ గ్రౌండ్ డ్రెయినేజి గాని, రోడ్లు గాని, ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ గాని, నీటి విషయంలో ఒక ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారుచేయవలసిన అవసరం వుందని తెలియజేస్తూ, నాకు ఇచ్చిన అవకాశానికి మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మ.12. 10

శ్రీ కె. హరిబాబు: అధ్యక్షా, ఇంతకుముందే మనం రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులను ఎదుర్కొని, త్రాగడానికి మంచినీరు కూడా లేక , కరువు బారి నుండి ఎలా బయటపడాలని ఆలోచన చేస్తూ వుంటే ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొని ముందుకు వెడుతున్న సమయంలో , మరొక ప్రకృతి వైపరీత్యం రాష్ట్రాన్ని యిబ్బందిపాలు చేసిన పరిస్థితి మనం ఈరోజు చేస్తున్నాము. గత మూడు, నాలుగు రోజులుగా రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల వల్ల దాదాపు పదమూడు జిల్లాలలోని అనేక ప్రాంతాలు వరదల తాకిడికి గురియై తీవ్ర నష్టానికి గురియైన విషయం మనమందరం చూస్తున్నాము. ఎంతో ప్రాణనష్టం జరిగింది. ఆస్థినష్టం కూడా అపారంగా సంభవించింది. అనేకమంది ఇళ్లు కోల్పోయారు. అనేక చెరువులకు గండ్లు పడ్డాయి . రోడ్లు దెబ్బతినడంవల్ల రవాణా వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. ఒంగోలు జిల్లాలోని జాతీయ రహదారి దెబ్బతిని రవాణా వ్యవస్థ దెబ్బతిన్న విషయం కూడా తెలుసుకున్నాము. సమాచార వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. అనేక ప్రాంతాలలో టెలిఫోన్ ఎక్స్‌ఛేంజెస్ దెబ్బతినడం వల్ల టెలిఫోన్స్ పనిచేయడం లేదు. దీనికి తోడు విద్యుత్ సమస్య కూడా వుంది. ట్రాన్స్‌ఫారమ్స్ దెబ్బతిన్నాయి. విద్యుత్ సబ్‌స్టేషన్స్ దెబ్బతిన్నాయి. నష్టం జరిగిన విషయం మనం తెలుసుకున్నాము. మృతుల సంఖ్య 131 వుందని, యింకా పెరిగే అవకాశం వుందని సమాచారం అందుతూ వుంది. ఆస్థి నష్టం ఎంత జరిగిందనేది అంఛనా వేయడం కష్టం . ప్రాధమిక సమాచారం ప్రకారం రు. 300 కో ట్లని తెలుస్తోంది. ఆ రకంగా పత్రికల్లో రాగా చదివాము. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ

సుమారు రు. 700 కోట్లు వుండవచ్చునని తెలిపారు. గౌరవసభ్యులు అనేక విషయాలు సభముందు వుంచారు. ఆ వివరాల్లోకి వెళ్లకుండా ప్రభుత్వానికి నాలుగు విషయాల్లో సూచనలు యివ్వదలచాను. ఎంతో పంటనష్టం జరిగి, పంటకాల్వలు దెబ్బతిన్నాయి . ఒకటి, కెసి కెనాల్‌కు అనేక చోట్ల గండ్లు పడ్డాయి . కొమునూరు కాల్వకు గండ్లు పడ్డాయి. అందువల్ల గుంటూరు, ప్రకాశం జిల్లాలు జలమయమై పంటనష్టానికి గురియైనట్లు తెలుసుకున్నాము. అనేక వేల హెక్టార్లలో వరి పంట దెబ్బతిన్న విషయం చూస్తున్నాము . ఈ పంటల విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ప్రకృతి వైపరీత్యాలకు గురియైన రైతులను ఆదుకోవడం కోసం ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న పంటల భీమా పథకం రైతులందరి వినియోగంలో లేదు. పంటల భీమా పథకంలో రైతులు ఎలా ప్రీమియం కట్టాలో,ఎట్లా సహాయం పొందాలో వారిలో అవగాహన లేని విషయం తమ ద్వారా ప్రభుత్వ దృష్టి కి తెస్తున్నాను. పంటల భీమా పథకం అప్పు తీసుకున్న రైతులకు మాత్రమే కాకుండా , అప్పు తీసుకోని రైతులు కూడా ఈ పథకంలో ప్రీమియం చెల్లించి భీమా సౌకర్యం పొందే వీలుంది. రాష్ట్రంలో తరచూ సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాల వల్ల భారీగా నష్టపోతున్న రైతులను ఆదుకోవడానికి, రైతులందరూ ఈ పథకంలో భాగస్వాములు కావడం కోసం వారిలో అవగాహన కలిగించవలసిన అవసరం వుంది. అందుకోసం ప్రచారం నిర్వహించవలసిన అవసరం వుంది. ఎగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ ద్వారా రైతులకు అవగాహన కలిగించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటినుంచే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రెండు , ఈనాడు ఈ వరదల బీభత్సం కారణంగా అనేక మంది ఇళ్లు కోల్పోయారు. మనం అనేక గృహనిర్మాణ పథకాలను అమలుచేస్తున్నాము. ఇందిరా ఆవాస్ యోజన పథకం దీనికి బాగా ఉపయోగపడుతుంది. వరదలు, తుఫాను తాకిడుల కారణంగా ఇళ్లు కోల్పోయిన వారి విషయంలో ఇందిరా ఆవాస్ యోజన పథకం క్రింద పక్కా గృహ నిర్మాణం చేయవలసిన అవసరం వుంది. వరదల్లో, అగ్ని ప్రమాదాల్లో గృహాలు కోల్పోయిన వారి విషయంలో, పేదల విషయంలో , నష్టం జరిగిన పన్నెండు నెలల్లోనే పక్కా గృహనిర్మాణం చేసి యివ్వగలుగుతే ప్రజలకు ప్రభుత్వం మీద నమ్మకం కలుగుతుం. విపత్కర పరిస్థితుల్లో నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకుంటుందనే అభిప్రాయం కలుగుతుంది. ఇళ్లు కోల్పోయిన వారందరికి ఇందిరా ఆవాస్ యోజన క్రింద పన్నెండు నెలల కాలపరిమితిలోనే సహాయం చేయవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. మూడు, మాకు ప్రకృతి వైపరీత్యాలతో చాలా పరిచయం వుంది. కోస్తా జిల్లాలలో వున్న వారికి ప్రతి సంవత్సరం ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో సముద్రంలో వాయుగుండం రావడం, తుఫానులు సంభవించడం, వరదలకు గురికావడం, ఇవన్నీ పరిపాటి. కానీ హైదరాబాదు నగరానికి గత ముప్పది సంవత్సరాలుగా కనీవినీ ఎరుగని రీతిలో అత్యధిక వర్షపాతం కారణంగా ఎక్కువ పరిమాణంలో నీరు రావడం వల్ల అనేక చెరువులు నిండి గండ్లు పడడం, అంతే కాకుండా మురుగునీరు పోవలసిన డ్రెయిన్సుకు సంబంధించి గత ముప్పది సంవత్సరాలుగా ఆ కాలువల్లో నీరు రానందున యికముందు ఏమొస్తుందిలే అనే అభిప్రాయంతో , ఆ కాల్వలను పూడ్చి ఇళ్ల నిర్మాణం చేయడం వల్ల , అక్రమ ఆక్రమణల కారణంగా వరదలు సంభవించాయి. ఈ అనుభవాన్ని దృష్టిలో వుంచుకొని ప్రభకుత్వం వెంటనే డ్రెయిన్సును ఆక్రమణల నుండి తొలగించి సరియగు రీతిలో మరమ్మత్తులను చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మూడు, ఇటువంటి విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. అంటువ్యాధులు ప్రబలుతాయి. వాటికి సంబంధించి నివారణ చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. టివిల ద్వారా కూడా విజ్ఞప్తి చేస్తున్నారు. కాలుష్యం లేని మంచినీరు త్రాగాలంటే కాచి చల్లార్చి వడపోసుకొని త్రాగవలసిందిగా చెబుతున్నారు. నేను ఇప్పుడే బయటకు వెళ్లాను. అసెంబ్లీ లాబీలో మంచినీరు రంగు మారినది వుండడం వల్ల త్రాగడానికి భయపడ్డాను. కాచి వడపోసి చల్లార్చిన మంచినీరు త్రాగకపోతే శాసనసభ్యులకు కూడా యిబ్బంది వస్తుందని హెచ్చరిస్తున్నాను. మంచినీటి విషయంలో, అందరి ఆరోగ్యం కాపాడే విషయంలో, అంటువ్యాధులు ప్రబలకుండా నిరోధించే విషయంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిన అవసరం వుందనే విషయం తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విషయాల్లో స్పష్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది .

రైతులకు సంబంధించి ఇందాక గౌరవసభ్యులు చెప్పినట్లుగా పంటలు కోల్పోయిన రైతులకు విత్తనాలు సరఫరా చేయడమే కాకుండా, రుణాలను రిషెడ్యూల్ చేయాలి. రైతులు తమ కాళ్లమీద తాము నిలద్రొక్కుకునే విధంగా ప్రభుత్వం

సహాయం చేయడానికి ముందుకు రావలసిన అవసరం వుంది అని తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈరోజు వెంటనే తాత్కాలిక సహాయాన్ని ప్రభుత్వం అందించింది. చనిపోయిన ప్రతివ్యక్తి కుటుంబానికి లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా, 20 కిలోల బియ్యం, వంటసామాగ్రి

మ.12.20

తదితర అవసరాల కోసం రు. 500, ఆ విధంగా తాత్కాలిక సహాయం యివ్వడం జరిగింది . తాత్కాలిక సహాయం చేసి బాధితులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం చేసిన సహాయం హర్షించదగింది. నష్టపోయిన వారికి దీర్ఘకాలిక ప్రాతిపదిక మీద ఎటువంటి సహాయం చేయాలనే ఆలోచన ప్రభుత్వం చేయవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా ఈ సమస్యను మన ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చినప్పుడు వారు వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి రు. 50 వేల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినందుకు ప్రధానమంత్రిగారిని అభినందిస్తున్నాను. కేంద్రప్రభుత్వం కూడా ఈ రాష్ట్రంలో ఏర్పడిన ప్రవకృతి వైపరీత్యానికి స్పందించి, వ్యవసాయమంత్రి గారైన నితీష్‌కుమార్ గారి నాయకత్వంలో కేంద్ర బృందాన్ని మన రాష్ట్రానికి పంపించి పరిస్థితులను సమీక్షించి, జరిగిన నష్టాన్ని అంచనా వేసి రాష్ట్రాన్ని ఆదుకోవడానికి చర్యలు తీసుకోవడం జరిగింది . కేంద్ర ప్రభుత్వం తగుచర్యలు తీసుకున్న విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈరోజు సాయంత్రం మేము కూడా వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి రాష్ట్రంలో ఏర్పడిన నష్టాన్ని భర్తీ చేయడం కోసం తప్పక రాష్ట్రానికి ఆర్థిక సహాయం చేయవలిసందిగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. నాగపూర్‌లో ఆర్థికమంత్రిని కలిసి వారి దృష్టికి రాష్ట్ర సమస్యను తీసుకువచ్చి, ఆంధ్ర రాష్ట్ర ప్రజలను ఆదుకోవలసిందిగా కోరతామనే విషయం తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇదే సందర్భంలో కాంగ్రెస్ పార్టీకి ఒక విజ్ఞప్తి చేయదలచుకున్నా.. ఈనాడు రాష్ట్రం ప్రకృతి వైపరీత్యాలతో బాధపడుతూ విపత్కర పరిస్థితులలో వుంది. హైదరాబాదు నగరం కూడా వరదలతో కకావికలం అవుతోంది. అందువల్ల పునరాలోచించి రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రజల సమస్యలను అర్థం చేసుకొని కాంగ్రెస్ సహకరించాలని కోరుతున్నాను.

ఒక చిన్న విషయం రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మనకు రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు, తుఫానులు రావడం తరుచుగా జరుగుతోంది. ఈ సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సర్వసన్నద్ధంగా, ఎలర్ట్‌గా వుండవలసిన అవసరం వుంది. ఈయొక్క విపత్కర పరిస్థితుల్లో డిజాస్టర్స్ మేనేజ్‌మెంట్ కమిటీ సమర్థవంతంగా పనిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకొని , ఎప్పుడూ సర్వసన్నద్ధంగా వుండే విధంగా ఎలర్ట్‌గా వుండాలని మనవి చేస్తున్నాను. ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, రాష్ట్రంలో గత 21,22 తేదీలలో జరిగిన ప్రకృతి వైపరీత్యం వల్ల ఈ రాష్ట్రంలో జరిగిన నష్టం మాటల్లో చెప్పనలవి కానిది. 1977లో దివిసీమలో ఏర్పడిన తుఫాను మొదలుకొని నేటివరకు ఈ ప్రకృతి వైపరీత్యాల వల్ల అంచనాలకు మించిన నష్టం వాటిల్లింది .

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, పరిస్థితిని కంట్రోల్ చేస్తున్నారు. హుస్సేన్ సాగర్‌కు వాటర్ వచ్చినా, క్రింది భాగానికి ప్రమాదం వుండదు. ఏది ఏమయినా సూపర్‌వైజ్ చేయడం అవసరం . లంగర్‌హౌస్ దగ్గరలోని ఫ్యాక్స్ సాగర్ నుండి హుస్సేన్ సాగర్‌కు వచ్చే దారిలో నీరు వస్తున్నాయి. కంట్రోల్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఫ్యాక్స్ సాగర్ ట్యాంక్స్‌కు బ్రీచ్ అయి నీరు వస్తున్నాయి. దానికి సిమెంట్, శాండ్ వేస్తున్నాము. నేను ఏరియల్ సర్వే చేయడం కోసం తమ అనుమతిని కోరుతున్నాను. లోతట్టు ప్రజలను అప్రమత్తం చేస్తున్నాము. హుస్సేన్ సాగర్ క్రింద వున్న అశోక్‌నగర్‌కు ఏ ప్రమాదం లేదు. ఇంతకుముందే ఇంజనీర్స్‌తో మాట్లాడాను. ఇంజనీర్స్ చెప్పిన ప్రకారం నిన్న లెవెల్ పెరిగింది. నీరు వచ్చినా మూడు అడుగుల కంటే పెరిగే అవకాశం లేదు. క్రింది ప్రాంతాల వారికి ఏమాత్రం భయం లేదు. ఎక్కడికక్కడ, ఎప్పటికప్పుడు సమాచారం

తెలియజేస్తున్నాము. ప్రజలు ప్యానిక్ రియాక్షన్ లేకుండా, అప్రమత్తంగా వుండాలని కోరుతున్నాను. కంట్రోల్ రూం ద్వారా ప్రతి నిముషం సమాచారం యిస్తున్నాము. దయచేసి ఎవరూ ప్యానిక్ రియాక్షన్‌కు లోను కావద్దని కోరుతూ, తమ అనుమతితో ఏరియల్ సర్వేకు పోతున్నాను. హోం మంత్రిగారు అక్కడే వున్నారు. ఫైనాన్స్ మినిష్టర్‌గారు నోట్ చేసుకొని పాస్ ఆన్ చేస్తారు.

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, 1977 దివిసీమ తుఫాను మొదలుకొని నేటివరకు సుమారు 20 వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని అంచనా వేశారు. ఆ నష్టమే కాకుండా సుమారు 13 వేల నుండి 14 వేలమంది మరణించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సంవత్సరం అతివృష్టి కానివ్వండి, అనావృష్టి కానివ్వండి ఈ రాష్ట్రాన్ని అతలాకుతలం చేయడం అనేది మనం చూస్తున్నాము. ప్రకృతి వైపరీత్యాలవల్ల సంవత్సరానికి వెయ్యికోట్ల రూపాయల వరకు మనం నష్టపోతున్నాము. మొన్న రెండు, మూడు రోజుల్లో వచ్చిన భారీ వర్షాల వల్ల సుమారు 13 జిల్లాలలో భారీ వర్షాలు కురవడం, ఎన్నో కుటుంబాల వారు నిరాశ్రయులు కావడం జరిగింది. అంతే కాకుండా వారికి కనీస సౌకర్యాలు కూడా లేవు. రవాణా, కమ్యూనికేషన్, పౌరసరఫరాలు, విద్యుత్తు ఏవీ లేవు. అస్థవ్యస్థమైన వారి జీవనం యింకా కుదుటపడలేదు. మొన్న జరిగిన సంఘటనలలో రెండు, మూడు తీసుకుందాము. ఒక బస్ టాప్ మీద 54 మంది ఇంచుమించు 34 గంటలు పిల్లలతో సహా, రాత్రి పగలు వున్నారు. ప్రతి నిముషం ప్రాణభయంతో, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని గడపడం జరిగింది. ప్రభుత్వం కర్నాటక నుండి హెలికాప్టర్‌లను తెప్పించి ఒక్కొక్కరిని రక్షించిన వైనం చూస్తూ వుంటే ప్రభుత్వ కార్యదీక్ష అర్థం అవుతోంది. 34 గంటలు వారు అనుభవించిన మానసిక వేదన ఊహకు అందనిది. ఇందాక ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా ఓల్డ్ సిటీలో 34 మంది ఒక రేకుల ఇంటిమీద వుంటే, హెలికాప్టర్‌ను రప్పించి రక్షించడానికి ప్రయత్నిస్తే చీకటి మూలంగా ఐడెంటిఫై చేయలేక తిరిగి వెడితే, వెంటనే ముఖ్యమంత్రిగారు రాష్ట్ర డిజిపి హెచ్.ఎ. దొరను ఆదేశించి వారిని స్వయంగా అక్కడకు పంపి , గ్రేహౌండ్స్ బ్రిజిని కూడా పంపి వారిని ఐడెంటిఫై చేసి రాత్రికి రాత్రే ఒక్కొక్కరిని తాడుకు కట్టి వారిని రక్షించిన వైనం చూస్తూ వుంటే ఈ ప్రభుత్వానికి ఎంత ఆత్రుత వుందో అర్థం అవుతుంది. అంతే కాకుండా హెలికాప్టర్ మీద మనుషులను సురక్షిత ప్రాంతాలకు పంపుతూ వుండగా తల్లి చనిపోయిన వైనం చూస్తూ వుంటే మనసు కలచివేస్తుంది. ఒక్కొక్కరుగావస్తే బాగుండేది. తల్లి తన పిల్లతో కూడా వెళ్లాలని 11 సంవత్సరాల పిల్లతో కూడా వెడుతూ వుంటే పిల్ల జారిపోవడం జరిగింది. వెంటనే తల్లి కూడా క్రిందపడి చనిపోవడం అనేది ఎంత దుర్భర సంఘటనో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ ఆపద సమయంలో, ఈ దుర్భర సమయంలో గౌరవ ప్రతిపక్ష సభ్యులు వుండి వుంటే, వారు కూడా సలహాలు యిచ్చివుంటే ఎంతో బాగుండేది. వారు రాకపోవడం చాలా శోచనీయం . ఇందాక గౌరవ సభ్యులు హరిబాబుగారు చెప్పినట్లుగా నష్టానికి సంబంధించిన ప్రాథమిక వఅంచనాలు చాలా తక్కువగా వున్నాయి. పూర్తి వివరాలు తెలిసినప్పుడు ఆస్థి నష్టం, ప్రాణనష్టం ఈ అంచనాలకు మించి ఎన్ని రెట్లు వుంటుందో తెలియని పరిస్థితిలో మనం వున్నాము. నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు మండలంలో యిద్దరు పిల్లలు స్నానం చేయడానికి వెళ్లి నప్పుడు నదిలోకి సడన్‌గా వరదనీరు ప్రవాహంలా వచ్చినప్పుడు ప్రక్కనున్న వారు వెంటనే చెట్టుపైకి ఎక్కి ప్రాణాలు రక్షించుకోవలసిందిగా చెప్పినప్పుడు, ఆ ఇద్దరు పిల్లలు సరుగుడు చెట్టు ఎక్కి 14 గంటలు అలాగే వుండడం జరిగింది. ఈ సంఘటన పేపర్‌లో కూడా వచ్చింది. 13, 11 సంవత్సరాల వయసుగల యిద్దరు పిల్లల పేర్లు మహేష్, మహేంద్ర, వారు అన్నదమ్ములు. తమ్ముడు ఏడుస్తూ వుంటే అన్న ఓదారుస్తూ, ఒక పక్క పాములు చుట్ట చుట్టుకుని వుంటే, వాటిని చూసి భయపడుతూ వున్నారంటే వారి పరిస్థితినిఅర్థం చేసుకోండి. ఆ పరిస్థితుల్లో పక్కనున్న కుసునూరుపల్లి గ్రామస్థులు వారిని రక్షించిన వైనం మనం చూశాం . ఎన్నో హృ దయవిదారక సంఘటనలు వున్నాయి. ఒక చెట్టుమీద 64 మంది జనం వుంటే వారిలో చిన్న పిల్లలు, ముసలివారు కూడా వున్నారు. చిన్నపిల్లలు పడిపోకుండా రక్షించడం కోసం పెద్దవారు తమ వంటి మీద బట్టలు చింపి వారిని చెట్టుకు కట్టి, వరద చూసి భయపడకుండా కళ్లకు బట్టలు కట్టిన వైనం చూస్తూ వుంటే మనసు ద్రవిస్తుంది. ఈ సందర్భంగా ఒక విషయం మనవి చేస్తున్నాను.

మ.12.30

ఈవేళ ఇది అయిపోవడంతో సరికాదు. దీని తర్వాత తీసుకోవలసిన చర్యలు చాలా ఉన్నాయి. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి నేను కొన్ని సూచనలు తమ ద్వారా చేయదలచుకున్నాను. ఇందాకా చెప్పారు, ఎన్‌క్రోచ్‌మెంట్స్ వల్ల కూడా వరద తాకిడి కి అవకాశం ఏర్పడింది అని. కాబట్టి ఎవరైతే నాలాలు, డ్రైనేజీలు ఆక్రమించుకుని కట్టడాలు కట్టారో వాటిని నిర్దాక్షిణ్యంగా తొలగించాలని కోరుతున్నాను. అదే కాకుండా, రేపు వరద ఉధృతి తగ్గేక వ్యవసాయానికి కలిగిన పరిస్థితిని చూడాలి. ఎన్నో వేల హెక్టారుల పంట ఈ వరదల వల్ల నష్టపోయింది. ఒకటి రెండు రోజులు పోతే గాని నష్టాల వివరాలు తెలియవు. నష్టపోయిన రైతులకు విత్తనాలు, ఎరువులు ఇవ్వడం, బ్యాంకులలో ఉన్న ఋణాలను ఒక సంవత్సరం పాటు పోస్టుపోన్ చేయడం వంటివి చేసి వ్యవసాయదారులను ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా పశు సంపద చాలా నష్టపోయారు. వేలాది పశువులు చనిపోయాయి. మిగిలిన వాటికి రోగాలు రాకుండా వెటర్నరీ డాక్టర్సును, అసిస్టెంట్సును అపాయింట్ చేయాలని కోరుతున్నాను. అవసరమైతే రిటైర్ అయిన వెటర్నరీ డాక్టర్లను కాంట్రాక్టు బేసిస్ మీద తీసుకుని ఈ పరిస్థితిని అధిగమించి, వారిని ఆదుకోవాలని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

హరిబాబు గారు చెప్పినట్లు, రెండు రోజుల నుంచి ఎమ్మెల్యే క్వార్టర్సులో మంచినీరు త్రాగడానికి వీలు లేకుండా ఉంది. ట్యాప్ విప్పితే చిక్కగా టీ లాగానూ, కాఫీ లాగానూ వాటర్ వస్తోంది. అందువల్ల, తర్వాత ప్రాణాపాయం లేకుండా, ఇబ్బందులు లేకుండా నీటిని ఏ విధంగా వాడాలనేది ప్రజలకు టి.వి., రేడియోల ద్వారా ప్రికాషన్సు చెప్పి, సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి, ఇకమీదట ఎటువంటి ప్రమాదాలు రాకుండా చెప్పాలని కోరుతున్నాను.

రేపు 28వ తేదీన, ఇందాకా పెద్దలు చెప్పినట్లు, ఛలో అసెంబ్లీ పెట్టారు. నేను మనవి చేసేది, ఒక ప్రక్క రోమ్ తగలబడుతూ వుంటే ఫిడేలు వాయించినట్లు, హైదరాబాదు జంట నగరాలలో ఈ వరదల వల్ల భారీ నష్టం జరిగింది. అనేకమంది చనిపోయారు. చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలనే చిత్తశుద్ధి ఉంటే దయచేసి, 28వ తేదీన జరగబోయే కార్యక్రమాన్ని వాయిదా వేయమని నేను అప్పీల్ చేస్తున్నాను. దయచేసి, మీరు కూడా (ప్రతిపక్షాల నుద్దేశించి) సహాయ సహకారాలు అందించండి. అందరూ వారిని ఆదుకోవాలని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇదే కాకుండా, ముఖ్యమంత్రి గారు ప్రకటించారు, చనిపోయిన వారి కుటుంబానికి లక్ష రూపాయలు, బట్టలకు రూ.250, వంటపాత్రలకు రూ. 250 మరియు 20 కేజీల బియ్యం ఇస్తున్నట్లు . ఈ 20 కేజీల బియ్యం ఎన్ని రోజులకు వస్తాయో అన్ని రోజుల లోపల వారు మామూలు పరిస్థితులకు వస్తే పరవాలేదు. లేకపోతే ఆ బియ్యం సహాయాన్ని పొడిగించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మనం ఈ పరిస్థితులలో ఉన్నట్లు అందరికీ తెలుసు. కాని విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఈ పరిస్థితులు లేవని అనుకున్నాము. కాని ఈవేళ ఉదయం తెల్లవారు జామునుంచి వర్షాలు ప్రారంభమయ్యాయి. ఇవి ఏ పరిస్థితులకు దారి తీస్తాయో తెలియదు. భగవంతుడు చంద్రబాబునాయుడు గారిని పరీక్షిస్తున్నాడేమో సమర్థవంతుడా కాడా అని. ఇంతవరకూ సమర్థవంతుడుగానే ఎదుర్కొన్నారు. టీమ్సు వేసి, మంత్రులను, సీనియర్ అధికారులను వేసి, రాత్రింబగళ్లు నిద్రనేది లేకుండా 3 రోజుల నుంచి ఏ విధంగా పని చేస్తున్నారో అర్థం చేసుకోవాలని గౌరవ ప్రతిపక్షం వారిని కోరుతూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్ – కంటోన్మెంట్):- అధ్యక్షా, గడచిన 50 ఏళ్లలో హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలో ఎన్నడూ పడనంత వర్షం పడింది. అదే విధంగా రాష్ట్రమంతటా ఒక జిల్లా అని కాదు, ప్రతి జిల్లాలో భారీ వర్షాలు పడ్డాయి. ఎంతో ఆస్తి నష్టం, పశు నష్టం సంభవించింది. మనకు ప్రతి సంవత్సరం ఋతు పవనాల వల్ల వర్షాలు పడటం లేదు, కేవలం తుఫాను వల్లనే వర్షాలు పడుతున్నాయి. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో తుఫానుల వల్ల చాలా ఆస్తి నష్టం

కలుగుతోంది. మన హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలో ఒక ప్రాంతమని కాకుండా, అన్ని ప్రాంతాలలో దాదాపు 80 శాతం నీట మునిగిపోయాయి. మరి మా సికిందరాబాదు కంటోన్మెంటు ప్రాంతంలో రసూల్‌పురాలో దాదాపు 30 వేల మంది పేద ప్రజలు ఏర్‌పోర్టును ఆనుకుని ఉన ్న గోడ వద్ద కట్టుకున్న ఇళ్లు ఈ వర్షాల వల్ల పూర్తిగా కోల్పోయారు. పక్కా గృహాలు కాకపోయినా, సిమెంటుతో కట్టడాలు కట్టుకుని ఆ పేద ప్రజలు నివాసాలు ఏర్పరచుకున్నారు. వారు ఉంచుకున్న బియ్యం, వంటసామగ్రి, పప్పులు, కట్టుకునే బట్టలు, పట్టా సర్టిఫికెట్లు అన్ని నీటిలో కొట్టుకుపోయాయి. అల్వాల్ చెరువు, రామన్న చెరువు తెగిపోవడం వల్ల రసూల్‌పురా ప్రాంతమే కాకుండా చుట్టుప్రక్కల ప్రాంతాలైన ఇందిరమ్మనగర్, అన్ననగర్, అంబేద్కర్ నగర్, శ్రీలంక, బాలంరాయి, గన్‌పసర, సుభాష్‌నగర్; కూకట్‌పల్లిలోని ఫిరోజ్‌గూడ, గౌతంనగర్, నాగార్జుననగర్, మాధవీనగర్, కళ్యాణీనగర్; మల్కాజిగిరిలో బలరామ్‌నగర్, సర్దార్‌పటేల్ నగర్, అనంత సరస్వతీ నగర్, సీతారాంనగర్ , వసంతపురి -- ఈ ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఎవరూ కూడా అనుకోలేదు. ఒక రోజులో రావడం వల్ల జనం జాగ్రత్త పడే సమయం లేకపోయింది. కనీసం ఇద్దరు చనిపోయారు. ఈద్గా బాలంరాయి, ప్యారడైజు ప్రాంతంలో మహేందర్ అనే అబ్బాయి దాదాపు 30 మంది ప్రాణాలు రక్షించాడు. రక్షించి, చివరకు అతడు ప్రాణాలు కోల్పోయాడు. నిన్ననే అతని శవం దొరికింది. అక్కడి ప్రజలు కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్నారు. ఆరేడు అడుగుల లోతు నీళ్ల నుంచి 30 మందిని రక్షించాడీయన. అదే విధంగా రెండేళ్ల పసిపాప చనిపోయింది. ఇలా చెబుతూ పోతే జంటనగరాలలో అనేకచోట్ల ప్రాణ నష్టం కలిగింది. అనేక ప్రాంతాలలో పశువులు, కార్లు, వాహనాలు ఎన్నడూ లేని విధంగా నష్టపోవడం జరిగింది. అదే విధంగా ప్రజలు కట్టుబట్టలు లేకుండా ఉన్నవారికి, చనిపోయిన వారి కుటుంబాల వారికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. కట్టుకునే బట్టలు, బియ్యం, వంట పాత్రలకు వారు సహాయం ప్రకటించారు. వారికి మీ ద్వారా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా ప్రజలకు ఎలాంటి అంటువ్యాధుల వంటివి ప్రబలకుండా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. అవి ఇంకా ఎక్కువగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. నోడల్ ఆఫీసర్సు, ఎమ్మార్వోలు పని చేస్తున్నారు. మా ప్రాంతానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఫారెస్టు మినిస్టరు గారిని పంపించడం జరిగింది. వారి ఆధ్వర్యంలో పని చేస్తున్నాము. ఇందిరమ్మనగర్, రసూల్‌పురాలలో సహాయక చర్యలందించడానికి అక్కడకు పోవడానికి సాధ్యం కాలేదు. హెలికాప్టరు ద్వారా భోజనం పొట్లాలు వేసే సమయంలో హెలికాప్టరు క్రిందకు దిగినపుడు ఇళ్ల మీద రేకులు లేచిపోయి దెబ్బలు కూడా తగిలాయి.

మ . 12 .40

తరువాత బోట్ల ద్వారా కొంతమందిని బయటకు తేవడం జరిగింది . భవిష్యత్తులో ఇటువంటి వరద, తుపానులు వచ్చినపుడస, ప్రభుత్వం ఒక కార్యాచరణ ప్రణాళికను తయారుచేసి ఎక్కడయితే నాలాలు ఉన్నాయో వాటి ప్రక్కన ఉన్నవారిని తొలగించి రీటైనింగ్ వాల్స్ ఏర్పాటుచేస్తే కొంతవరకు ప్రమాదం నివారించవచ్చు . జంటనగరాలలో ఇప్పటికే జనాభా విపరీతంగా ఉంది . కాంగ్రెస్ వారు నిర్వహించే చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనడానికి హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలకు వేలాదిమంది తరలివస్తే ప్రజలకు చాలా నష్టం కలుగుతుంది . ఆరోగ్యం చెడిపోవడానికి అవకాశం ఉంది . అంటువ్యాధులు కలగడానికి కూడా అవకాశం ఉన్నందున కాంగ్రెస్ పెద్దలకు మనవిచేస్తున్నాను ప్రళయ సమయం తుఫాను వచ్చినపుడు సంయమనాన్ని పాటించి ప్రభుత్వానికి ఇబ్బంది కలుగకుండా మీ సహకారాన్ని కూడా అందించితే ప్రజలు మెచ్చుకుంటారని తెలియజేస్తూ ముగిస్తున్నాను .

శ్రీ ఎర్రా నారాయణ స్వామి (తాడేపల్లిగూడెం) : అధ్యక్షా, బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ వాయుగుండం వలన మన రాష్ట్రంలో జంటనగరాలతో పాటు 13 జిల్లాలలో అధికవర్షాల వలన తీవ్రమైన నష్టానికి గురైన సందర్భంలో, మన ఆంధ్రప్రదేశ్‌కు సుమారు 2000 కిలోమీటర్ల సముద్రతీరం ఉండడం వలన రెండు సంవత్సరాలకు ఒకసారి తుఫానులు, వాయుగుండాలు, అధికవర్షాలు వచ్చిన సందర్భంలో మన రాష్ట్రం చాలా తీవ్రమైన నష్టానికి గురవుతున్నది . 1996 సంవత్సరంలో తుఫాను వచ్చినపుడు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు అపారనష్టం వాటిల్లిన పరిస్థితిలో మన

ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి ఆ ప్రాంతాలు పర్యటించి, పర్యవేక్షించి అక్కడ ఉన్న ప్రజానీకాన్ని ఆనుకొని తాత్కాలిక సహాయ కార్యక్రమాలు చేసిన సందర్భం ఉంది ఈనాడు వచ్చిన ఈ ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా , తెలంగాణా ప్రాంతంలో గాన, రాయలసీమ ప్రాంతంలో గానీ విస్తారమైన వర్షాలు కురిసి మునుపెన్నడూ ఎరుగని విధంగా జంటనగరాలలో 24 సెంటిమీటర్ల వర్షం కురవడం వలన తీవ్రమైన నష్టం కలిగింది . గుంటూరు, ప్రకాశం, తూర్పు పశ్చిమ గోదావరి కృష్ణా జిల్లాలలో వాగులు పొంగడం వలన తీవ్రమైన నష్టానికి గురి కావలసి వచ్చింది ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వానికి రెండు సూచనలు చేస్తాను ఈ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడస ప్రభుత్వం కేవలం తాత్కాలిక సహాయక చర్యలు కాకుండా వీటి నివారణకు శాశ్వాత చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది . ముఖ్యంగా జంటనగరాలకు ప్రమాదం రావడానికి ముఖ్యకారణం హుస్సేన్ సాగర్, నగరం చుట్టుప్రక్కల వున్న మైనర్ ఇరిగేషన్ చెరువులు గండ్లు పడడం వలన జరిగింది . వీటిని నివారించడానికి భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా వుండాలంటే ఆయా చెరువుల గట్లను పటిష్ట పరచవలసిన అవసరం ఉంది తాత్కాలిక సహాయచర్యలు మన రాష్ప్రభుత్వం గతంలో గానీ ఇప్పుడు గానీ చాలా చక్కగా చేపట్టిన విషయం మనం చూసున్నాము . ముఖ్యమంత్రిగారు మోకాలి లోతునీటిలో అశోక్‌నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించడం మనం పేపర్లో చూచాము . ముఖ్యమంత్రిగారు ఏ విధంగా స్పందించారో, అధికార యంత్రాంగం కూడా అదే విధంగా స్పందించి ప్రజానీకానికి తాత్కాలిక సహాయచర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను . నా సూచన ఏమిటంటే, ఇటువంటి విపత్కర పరిస్థితి వచ్చినపుడు ముందు జాగ్రత్తచర్యలు, హెచ్చరికలు అందించేందుకు మెరుగైన పద్ధతులు అందుబాబులో వుండేలా చేయాలి . ఎక్కడయినా రిజర్వాయర్లు, డ్యాంలు పైనుండి వచ్చే నీరు ఎక్కువగా ఉన్నపుడు షట్టర్స్ తీసిరిలీజ్ చేసేప్పుడు ముందుగా వార్నింగ్ ఇవ్వాలి. ఎటువంటి వార్నింగ్ ఇచ్చినా ప్రజానీకం పట్టించుకోని పరిస్థితి వుంది ప్రజలు అవగాహన చేసుకొని ప్రభుత్వం ఇచ్చే సూచనలు, ముంపు వలన వచ్చే నష్టానికి ప్రజలు అప్రమత్తం అయి జాగ్రత్త తీసుకొనే అవకాశం ఉందని మనవిచేస్తున్నాను . మా పశ్చిమ గోదావరి జిల్లా వరకు గౌరవ మంత్రివర్యులతోనూ, జిల్లా కలక్టరుగారితోనూ మాట్లాడాము . దాదాపు ఒక లక్ష ఎకరాల పంట ముంపుకు గురైంది . రాత్రి నుండి విశాఖపట్టణం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అధికవర్షాలు కురిశాయి . పశ్చిమ గోదావరి జిల్లాలోని ఎర్రకాలువ నా నియోజకవర్గం తాడేపల్లిగూడెంలో ఉంది . దీనివలన జిల్లాలో పంటలుపూర్తిగా ముంపునకు గురికావడం జరిగింది. దీనికి మన ఫైనాన్స్‌మంత్రి గారిని కోరేది మనం పంటల బీమా పథకం క్రాప్ కోతకు వచ్చినపుడు అజమాయిషీ చేస్తారు . అలాకాకుండా చెరకు, ఇతర వాణిజ్య పంటలకు ఇప్పుడు జరిగిన నష్టాన్ని భర్తీ చేయడానికి పంటల బీమా పథకం క్రింద వర్తింపజేసే విధంగా ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో మాట్లాడి, ఇతర ఇన్సూరెన్స్ కంపెనీతో మాట్లాడి రైతాంగానికి సహాయం చేయాల్సిన అవసరం ఉంది తిరిగి పంట వేసుకోడానికి వారికి కావలసిన విత్తనాలు, ఎరువులు సబ్సిడీ మీద ఇవ్వాల్సిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను . మరొక ముఖ్యవిషయం ఏమిటంటే, 1996 లో పెద్ద గాలివాన వచ్చినపుడు కూడా కేంద్రప్రభుత్వం మనం ఆశించిన మేర నిధులు సమకూర్చలేదు . 6 మాసాలక్రింద వచ్చినపుడు కూడా కరువు ప్రాంతాలను ఆదుకోవడంలో కూడా మన ప్రభుత్వానికి నిధులు సమకూర్చలేదు ఇప్పుడుకూడా ప్రభుత్వం రు . 600 కోట్ల నష్ట జరిగినందున కనీసం రు 300 కోట్లయినా ఇచ్చి ఆదుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారు సూచించడం జరిగింది . ఆ మేరకు కేంద్రప్రభుతం రైతాంగాన్ని, జంటనగర వాసులను, సామాన్యప్రజలను ఆదుకొనేందుకు వెంటనే రు 300 కోట్లు రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను ఈ సందర్భంలో 13 జిల్లాలలో తీవ్రమైన నష్టం ప్రజానీకానికి, పంటలకు కలిగినందున, కాంగ్రెస్ శాసనసభ్యులు గానీ, సిపిఎం శాసనసభ్యులు గానీ, ఈ చర్చలో పాల్గొని ప్రభుత్వానికి తగు సూచనలు ఇచ్చి, ప్రభుత్వం తలపెట్టిన రిలీఫ్ కార్యక్రమాలలో మీరుకూడా పాల్గొని ప్రభుత్వానికి సహకరించవలసిందిగా కోరుకొంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవదాలు తెలుపుతున్నాను .

మ.12.50

డా. పి.మహేందర్ రెడ్డి (తాండూర్) : అధ్యక్షా, ఈనెల 22,23 తేదీలలో కురిసిన భారీ వర్షాలవల్ల ఆంధ్ర రాష్ట్రంలో ఎప్పుడూ కనీ వినీ ఎరుగని రీతిలో నష్టం సంభవించింది. ప్రాణ, ఆస్థి, పశు నష్టం సంభవించి, చెరువులు, కుంటలు తెగి,

విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. 13 జిల్లాలలో, ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో, ఎన్నడూ లేనంతగా నష్టం వాటిల్లింది. ఇంతకు ముందు కోస్తా ఆంధ్ర ప్రాంతంలో భారీ వర్షాలు, వరదలు రావడం గురించి వినడం జరిగింది కాని, రంగారెడ్డి జిల్లాలో, హైదరాబాదు పట్టణంలో అటువంటి పరిస్థితి రావడం ఇప్పుడు చూస్తున్నాం . నేను చిన్నప్పటినుంచి హైదరాబాలోనే చదువుకున్నాను, కాని ఈనాటి పరిస్థితిని ఎప్పుడూ చూడలేదు. జంట నగరాలకు భారీ నష్టం వాటిల్లింది. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి 9 మునిసిపాలిటీలున్నాయి. అన్నిటిలోనూ పెద్దఎత్తున నష్టం జరిగింది. ఇక్కడ పుత్లీబౌలినుంచి ఉప్పల్ వరకు మూసీ నది ప్రవహిస్తూంటుంది. ఈ నడుమునుండే ప్రాంతాలలో ఎవరైతే బీదవారు ఇళ్లు కట్టుకుని వున్నారో, వారికి చాలా నష్టం జరిగింది. వారి ఇళ్లన్నీ పోయాయి. ఇక్కడే కాకుండా సికింద్రాబాదు ప్రాంతంలో కూడా చాలా ఆస్థి నష్టం జరిగింది.

మూసీ నది మా రంగారెడ్డి జిల్లానుండి స్టార్ట్ అవుతుంది. హిమయత్ సాగర్, గండిపేట జలాశయాలకు రంగారెడ్డి జిల్లాలో వర్షం పడినపుడే నీరు వచ్చి చేరుతుంది. వికారాబాదు, తాండూరు లనుండి మూసీ నది హైదరాబాదు పట్టణానికి నీరు ప్రవహించే నడుమ ప్రదేశంలో వున్న పొలాలకు, ఇళ్లకు చాలా పెద్దఎత్తున నష్టం జరిగింది. రంగారెడ్డి జిల్లా నుంచి హైదరాబాదు పట్టణానికి రైతులు ఎక్కువగా కూరగాయలు, పాలు, పూలు తీసుకొచ్చి అమ్ముకునే వారున్నారు. వారికి చాలా నష్టం కలిగింది. మొన్న అసెంబ్లీని ఎడ్జర్న్ చేసి చూసి రమ్మని ముఖ్యమంత్రిగారు పంపించడం జరిగింది. మా తాండూరు మునిసిపాలిటీలో గొల్ల చెరువు వుంది. ఆ చెరువుకు ఎక్కువ వాటర్ రావడంతో, అక్కడ ఎక్కువగా వుండే పేదవారు నష్టపోవడం జరిగింది. వాగులకు గండ్లు పడడం, చెరువులు తెగిపోవడం జరిగింది.

దానికి మా ముఖ్యమంత్రిగారు స్పందించి చనిపోయిన వారు ఒక్కొక్కరికి రు.1.00 లక్ష చొప్పున వారి కుటుంబాలకు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం . అందరూ చూస్తుండగానే మల్యాల మండలానికి చెందిన ఒక వ్యక్తి చనిపోవడం జరిగింది. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే కాక మొత్తం ఆంధ్ర రాష్ట్రమంతటా కూడా 131 మంది వరకు ప్రాణాలను కోల్పోవడం జరిగింది. వారినందరినీ ఆదుకోవలసిన అవసరం వుంది. హైదరాబాదు పట్టణంలో గత 40 సంవత్సరాలనుంచీ ఎప్పుడూ లేని విధంగా భారీ వర్షాలు కురిసాయి కాబట్టి దాని ఎఫెక్ట్ ఇప్పుడు తెలుస్తోంది. ఉప్పల్ వరకు మూసీ నది ప్రవహించే మార్గంలో ఇల్లీగల్‌గా ఇళ్లు కట్టుకున్న వారున్నారు, పేదవారున్నారు. ఆ ఇళ్లన్నీ కొట్టుకుని పోయి ఆస్థి నష్టం, మనుషులు కొట్టుకునిపోయి ప్రాణ నష్టం జరిగింది. హైదరాబాదు పట్టణంలో గవర్నమెంట్ ల్యాండ్ చాలా వుంది. ఆ విధంగా ఇళ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వ స్థలాలలో ఇండ్లను నిర్మించి వారిని ఆదుకోవలసిందిగా కోరుకుంటూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం .ధర్మారావు ః అధ్యక్షా, యావదాంధ్ర రాష్ట్రం కరువు కోరల నుంచి బయట పడి, మంచి వర్షాలు కురిసిన నేపధ్యంలో రైతులు విత్తనాలు వేసుకున్న సంతోష సమయంలో ప్రకృతి భారీ వర్ష రూపంలో వికృత రూపం దాల్చడం, ఆ వర్షాల వల్ల ఆంధ్ర రాష్ట్రంలో తీవ్రమైన నష్టం సంభవించడం, ఆస్థి, ప్రాణ, పశు నష్టం అపారంగా కలగడం చాలా విచారించదగ్గ విషయం . మునుపెన్నడూ లేని విధంగా, బహుశ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇదే మొట్టమొదటిసారి కావచ్చు, హైదరాబాదు ప్రాంతం వరదలకు గురి కావడం, భారీ వర్షాలకు వచ్చిన వరదలకు ప్రజలు భయం గుప్పిట్లో వుండడం చాలా విచారించదగ్గ విషయం .

ప్రభుత్వం అప్రమత్తంగా ముందు జాగ్రత్త చర్యలు ఎన్ని తీసుకున్నప్పటికీ మనకు మనమే కొన్ని విషయాలపట్ల జాగ్రత్త వహించక పోవడం ఈ ప్రమాదానికి మరొక కారణం . హైదరాబాదు నగరంలో విచ్చలవిడిగా భూ ఆక్రమణలు, కాల్వలు, చెరువులు దురాక్రమణలు చేసి అపార్ట్‌మెంట్లు నిర్మించడం వల్ల, ఖాళీ ప్రదేశాలలో నీరు పోవలసిన ప్రదేశాలను

ఆక్రమించడం వల్ల ఈ విధంగా ప్రాణ నష్టం జరగడం చాలా విచారించదగ్గ విషయం . ఎం.సి.హెచ్.వారు మాస్టర్ ప్లాన్ ఇంప్లిమెంట్ చేయకపోవడంవల్ల, అధికారుల యొక్క నిర్లక్ష్యం వల్ల హైదరాబాదులో ఎక్కువ ప్రాణ నష్టం సంభవించింది. ఇంతకు ముందు 1971లో మూసీ నదికి వరదలు వచ్చిన సందర్భంలో గౌలిగూడా ప్రాంతం ముంపుకు గురైన సంఘటన వుంది. కాని ఈవాళ బంజారాహిల్స్ వంటి ఎత్తైన ప్రదేశాలలోకి కూడా నీళ్లు వచ్చాయి. మంత్రుల ఇళ్లల్లోకి కూడా నీళ్లు వచ్చాయి. హుసేన్‌సాగర్ లోతట్టు ప్రాంతాలు కూడా ముంపుకు గురి కావడం చూస్తున్నాము. ఇది చాలా దురదృష్టకరం . ప్రాణ నష్టంతోపాటు పశు నష్టం కూడా జరిగింది. ఇప్పుడే ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు, సుమారు రు.700.00 కోట్ల మేరకు నష్టం జరిగిందని చెప్పారు. ప్రాథమిక అంచనా ఏ విధంగా వున్నప్పటికీ కూడా పూర్తి అంచనాలు ఇంకొక వారం రోజుల తరువాత తెప్పించుకునే అవకాశం వుందని చెప్పడం జరిగింది.

ముఖ్యంగా ఈ సందర్భంగా రెండు విషయాలు మీద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. నిన్న కాక మొన్న కురిసిన వర్షాల కంటె ముందుగా వరంగల్లు జిల్లాలో గత నెల 9,10 వ తేదీలలో సుమారు 18 సెంటీమీటర్ల కుంభవృష్టి వర్షం కురిసింది. అందువల్ల అక్కడ ప్రధానమైన రహదారులకు నష్టం వాటిల్లింది. వరంగల్లు పట్టణమంతా జలమయమైపోయింది. ఆనాడు రోడ్లకు, చెరువులకు, కల్వర్ట్‌లకు జలాశయాలు మొత్తం తెగిపోయి డ్యామేజ్ జరగడంవల్ల రు.4.34 కోట్ల మేరకు నష్టం వచ్చిందని చెప్పడం జరిగింది. రిలీఫ్ కమీషనర్‌గారు వరంగల్లు రావడం, జరిగిన నష్టాన్ని పరిశీలించిన తరువాత రు.4.34 కోట్ల నష్టం వచ్చిందని నిర్ధారణ చేసిన తరువాత, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించిన తరువాత, ఈ రోజు వరకు ఆ సహాయం అందలేదు. రెండవ సారి కురిసిన వర్షాలలో 12 సెంటీ మీటర్ల వర్షం వచ్చి, ప్రధాన జలాశయాలు కొట్టుకుపోవడంవల్ల, సుమారు 2000 ఇళ్లలోకి నీరు రావడం జరిగింది. ఇప్పటికీ ఆ నష్టాన్ని పూడ్చకపోవడం చాలా విచారించదగ్గ విషయం .

వరంగల్లు మునిసిపల్ కార్పొరేషన్ చేతులెత్తేసిన పరిస్థితి వుంది. జీతాలకే డబ్బులు లేవు. మునిసిపాలిటీకి ఏ రకంగానూ ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేని దుస్థితి వున్నందువల్ల రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత తీసుకుని, తప్పనిసరిగా దీని మీద దృష్టి సారించి తక్షణమే రు.4.34 కోట్ల నష్టంలో కొంత భాగాన్ని వెంటనే రిలీజ్ చేయాలని ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మొన్న కురిసిన వర్షాల వల్ల తీవ్రమైన నష్టం వరంగల్లు పట్టణంలో మళ్లీ జరిగింది. హనుమకొండ నియోజక వర్గంలో వాగులు, చెరువులు తెగిపోవడంవల్ల లోతట్టు ప్రాంతాలలో వున్న 2000 గుడిసెలు మునిగిపోయాయి. వీరందరికీ పర్మనెంట్ హౌజింగ్ స్కీమ్ క్రింద ఇండ్లను నిర్మించి ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఐ.ఎ.వై. స్కీమ్‌ను కేవలం పల్లెటూర్లకే వర్తింపజేయడం జరుగుతోంది కాని పట్టణ ప్రాంతాలకు ఆ స్కీమ్‌ను వర్తింపజేయడం లేదు. అందువల్ల ఐ.ఎ.వై. స్కీమ్‌ను వరంగల్లు పట్టణానికి కూడా వర్తింపజేయాలని, పట్టణంలో జరిగిన నష్టాన్ని పూడ్చడానికి, సహాయక చర్యలను చేపట్టేందుకు తక్షణమే రు.2.00 కోట్ల నిధులను మంజూరు చేయాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు )

శ్రీ బి.దుర్గా ప్రసాద రావు (గూడూర్) ః అధ్యక్షా, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా చాలా జిల్లాలలో, ప్రధానంగా హైదరాబాదు పట్టణంలో తీవ్రమైన నష్టం వాటిల్లిన విషయం మీకు తెలుసు. తీవ్రమైన నష్టం వాటిల్లిన నేపధ్యంలో ఏ విధమైన చర్యలు తీసుకోవాలో సలహాలు ఇవ్వాల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారు కోరారు. రోడ్ వైడెనింగ్ విషయంలో ఎంత డేర్‌గా స్టెప్స్ ముఖ్య మంత్రిగారు తీసుకున్నారో, అదే పద్ధతిలో నదీ పరీవాహక ప్రాంతాలలో వున్న గుడిసెలను కాని, ఇళ్లను కాని తొలగించవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది. ఈ విషయంలో ప్రభుత్వం కఠినమైన

నిర్ణయం తీసుకోక తప్పదు. వరదలు వచ్చినపుడు వాటర్ ఫ్లో సరిగా పోకుండా అక్కడ వున్న అడ్డంకులు, ఆటంకాల వల్ల, ఆయా ప్రాంతాలు జలమయమయ్యే పరిస్థితి వుంది.

పెన్నా నదీ పరీవాహక ప్రాంతంలో, అక్కడ మధ్యలో ఇసుక మేట వేసిన ప్రదేశంలో సరుగు తోటలు వేసినందువల్ల అక్కడ ఫ్లో వెళ్లకుండా వాటర్ స్టాగ్‌నేట్ అవడం జరుగుతోంది. ఫలితంగా చుట్టు ప్రక్కల గ్రామాలకు నీరు వెళ్లడం జరుగుతోంది.

మ.1.00.

గతంలో 1996లో ఫ్లడ్స్ వచ్చినప్పుడు చెప్పాము బోట్లు వున్నా తీసుకురాకపోవడం వల్ల ప్రక్క గ్రామాలు తీవ్రమైన ఇబ్బంధులకు గురి అయ్యాయి . తిరిగి అదే పరిస్థితి ఈనాడు కొనసాగుతోంది . జిల్లా కలక్టర్ల అధ్వర్యంలో, మెకనైజ్డ్ బోట్స్ తెప్పిస్తే కలామిటీ వచ్చినప్పుడు శీఘ్రంగా ఇవ్వడానకి వీలుంటుంది . బోట్స్ తెప్పించినా, మెషిన్స్ పనిచేయులేదు . ఈ విధమైన పరిస్థింతినికూడా మనం దృష్టిలో పెట్టుకోవాలి . భవిష్యత్తులో తీసుకురావలసిన అవసర పరిస్థితి వుంది . పంటల నష్టం అంచనా వేయడంలో చాలా జాగ్రత్త వహించాలి . గతంలో మా జిల్లాను కరువు ప్రాంతంగా డిక్లేర్ చేశారు .లోన్సును రిషెడ్యూలు చేయాలని ‘ఆప్కాబ్ ’ కు లెటర్ పంపించారు . జాయింటు డైరెక్టరు, అగ్రికల్చరు డిపార్టుమెంటు – వారు పంపించిన నివేదిక కారణంగా నెల్లూరు జిల్లాలో అన్ని మండలాల్లో రిషెడ్యూలు జరగలేదు . పంటల నష్టం నివేదిక కారణంగానే రిషెడ్యూలు చేయలేని పరిస్థితి వుంది . కాబట్టి, పంటలకు జరిగిన నష్టాలను అంచనా వేయడానికి అగ్రికల్చరు డిపార్టుమెంటు,రెవిన్యూ డిపార్టుమెంటు ను కోఆర్డినేట్ చేయాలి . ఏకపక్షంగా అంచనాలు వేయకూడదు . అంచనాలు వేయడంలో జాగ్రత్త వహించాలి . ఇకపోతే, ప్రకృతి వైపరిత్యాలు వచ్చాయి – ఇబ్బంధి పడుతున్నాము . ఎక్కువ నష్టం జరిగిందని అందరూ చెపుతున్నా, మాపరిస్థితి వేరు విధంగా వుంది . దాదాపు , 29వ తాఖున జిల్లాలో మిటింగు పెట్టిన తరువత, ఆగస్టు 1 నుంచి కొంత వావటర్ సీడ్‌బెడ్ వేసుకోవడానికి . 63 టిఎంసిల వాటర్ సోమశిలలో వుంది . కాని 300 – 400 క్యూసెక్కుల నీరును మాత్రమే ఇచ్చారు . 15వ తారీఖున జిలా శాసనసభ్యులు, ముఖ్యమంత్రిగారిని కలిసి 2,500 క్యూసెక్కుల వాటర్ సీడ్‌బెడ్స్ వేసుకోవడానికి అందరికి ఇవ్వాలని చెపితే, మీనమేషాలు లెక్క వేశారు . ఈనాడు హఠాత్తుగా వరద వచ్చింది . కర్నూలు, కడప సోమసిల డ్యామ్‌కు క్యాచ్‌మెంటు ఏరియా కాబట్టి, అటువంటి పరిస్థితి వారికి వచ్చే పరిస్థితి వుంది కాబట్టి, జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం వుంది . మామూలుగా, క్రస్టు గేట్లు తీసేశారు . ఎప్పుడోగాని, హెడ్‌అప్ చేసేగాని, కావలి కెనాల్‌కు నీరు నీరు పోయే పరిస్థితి లేదు . తీవ్రమైన నీటి ఎద్దడి పరిస్థితిలో హెడ్‌అప్ చేసి వాటర్ ఇచ్చిన పరిస్థితులు వున్నా, సుమారు 30 టిఎంసిలనీరు సముద్రంలోకి వదిలారు . కెసి కెనాల్ ద్వారా చుట్టుప్రక్కల 6 మండలాలలో మంచినీరు, సేద్యపు నీరు అంధించే పరిస్థితి లేదు . 3 డివిజన్‌లలో మంచి నీటి ఎద్దడిని పరిశీలించాలి . కలక్టరుకు చెప్పాము . సముద్రంలోకి వదిలేశారు . కెసి కెనాల్ ద్వారా కండలేరుకు నీరు వస్తుంది . 6 – 7 మండాలలో మీరు వాటర్‌ను వదిలేసి, కెసి కెనాల్ ద్వారా స్వర్ణముఖిలో ఉసయోగపడుతుంది . రెండు సంవత్సరాల నుండి స్వర్ణముఖి, పెన్నాలో నుండి వాటర్ పోయింది . 20 మంచినీటి పథకాలు స్వర్ణముఖికి సంబంధించి వున్నాయి . సముద్రంలోకి పోతున్నాయి . ఈనాడు చేపట్టే కార్యక్రమం కూడా చెప్పాము . కలక్టరు మాట్లాడితే, సి . ఇ . తెలుగుగంగ – నేను రాష్ట్రప్రభుత్వం నుంచి పర్మిషన్ తీసుకోవాలి అన్నారు . ఇలాంటి పరిస్థితి గత రెండు సంవత్సరాల నుంచి ఎదుర్కొంటున్నాము . సి .ఇ . కాని ఇతర అధికారులు గాని ఎటువంటి డెసిషన్ తీసుకోకుండా మళ్లీ ప్రభుత్వం ద్వారా, సెక్రటరి ద్వారా – ఇరిగేషన్ మినిష్టరును అడగాలి అంటూ అనవసరంగా నీటిని సముద్రం పాలు చేస్తున్నారు . 2 టిఎంసిల వాటర్ స్వర్ణముఖిద్వారా ఇస్తే చుట్టుప్రక్కల మండలాలలో నీటి ఎద్దడి పోయే పరిస్థితి వుంది . కడప, కర్నూలు నుంచి వచ్చిన వర్షం నీరు సోమశిల నుంచి పోయిం ది . 16 మండలాల్లో – మెట్ట ప్రాంతంలో ఈరోజు తీవ్రమైన మంచినీటి ఎద్దడి వుందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను . ఫైనాన్సు మినిష్టరుగారున్నారు – వారికి తెలుసు . గతంలో కుడా ఒక ఎక్సుపర్టు కమిటి ఛైర్మన్‌గా శ్రీ సీతాపతిరావుగారు

చూశారు కృష్ణా , గుంటూరు కెనాలతోబాటు , పెన్నా, స్వర్ణముఖి నదికి సంబంధించి కేటాయింపులు జరగలేదు . నామమాత్రంగా వుంది. ఇప్పుడు అయినా సరె, స్వర్ణముఖి , పెన్నా, డెల్టా బండును స్ట్రెంతెన్ చేయవలసిన బాధ్యత అందరిపై వుంది .దీనివిషయంలో స్పంధించవలసిందిగా కోరుచున్నాను . తమద్వారా గౌరవ ఫైనాన్సు మినిస్టరుగారికి తెలియచేస్తున్నాను . గతంలో వారు ఒకసారి జోక్యం చేసుకున్న తరువాత ఎక్సపర్టు కమిటి రావడ జరిగింది . అది వచ్చిన తరువాత జరిగిన మేలు ఏమి లేదు . దానిని పునఃపరిశీలించాలని, వెంటనే సహాయం అందించాల్సిందిగా కోరుచున్నాను .

శ్రీ జి. జైపాల్ యాదవ్ (కల్వకుర్తి) :- అధ్యక్షా, ప్రకృతి కన్నెర్ర జేసింది . జరుగకూడని ఘటన జరిగిపోయింది . ఈరోజు రాష్ట్రం మొత్తం కూడా అతలాకుతలం అయిపోయింది . 13 జిల్లాల్లో జనజీవనం స్థంభించి పోయింది . ఈరోజు ఆస్థినష్టం, పంటనష్టం, పశునష్టం – అదేవిధంగా మనుష్యులు మరణించడం జరిగింది . రవాణా, కమ్యూనికేషన్ వ్యవస్థ మొత్తం కూడా దెబ్బతిన్నదా . ఈ విధంగా, రాష్ట్రంలో ఎప్పుడూ లేనివిధంగా పెద్దఎత్తున భారీ నష్టం జరిగిరాది . వరదలు వచ్చినా, వంపులు వచ్చినా,ప్రకృతి భీభత్సం జరిగినా, తుఫానులు వచ్చినా, అతివృతిష్టి , అనావృష్టి వచ్చినా ముఖ్యమంత్రిగారు గతంలో కూడా అనేకసార్లు, అనేక సందర్భాలలో ఈ రాష్ట్రాన్ని ఆదుకోడానికి వెంటనే స్పంధించడం జరిగింది . అదేవిధంగా ఈసారి కూడా, ముఖ్యమంత్రిగారు వెంటనే రాత్రింబవళ్లు 23 – 24వ తేదీలలో కుంభవృష్టి కురిసిన ప్రాంతాలలో వెంటనే పర్యటించి అన్నిజిల్లాలలో మరియు రాజధాని నగరం అయిన హైదరాబాదులో కూడా, అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది . ఈరోజు సుమారు 130 మంది మరణించడం జరిగింది . దానితోబాటు అనేక పశుసంపద కూడా చనిపోవడం జరిగింది . లక్షల ఎకరాలలో కూడా పంటనష్టం జరిగింది . అనేక ప్రాంతాలలో ఇళ్లు కూలిపోవడం జరిగింది . ఈరోజు తినడానికి తిండి లేకుండా కట్టుకోవడానికి బట్టలు లేకుండా వుంది . ఉండడానికి ఇళ్లులేకుండా చాలమంది నిరాశ్రయులు అయ్యారు . అందరం కుడా మానవతా దృక్పథంతో ఈరోజు రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి పౌరుడు స్పంధించి ఆదుకోవలసిన బాధ్యత వుంది . ముఖ్యమంత్రిగారి ఆదేశం మేరకు మంత్రులు గాని, శాసనసభ్యులుగాని, ప్రభుత్వం యంత్రాంగం వారితోపాటు పోలీసు వ్యవస్థ , మిలిటరి వ్యవస్థ అందరూ, ఈ రాష్ట్రంలో తుఫాను ప్రాంతంలో , జిల్లాలలో వెంటనే సహాయక చర్యలు చేపట్టి పని చేస్తున్న విధానాన్ని అభినంధించాలి .ఈరోజు అనేక హెలికాప్టర్లు, బోట్స్, ఏర్పాటు చేసి ప్రాణరక్షణ చేసిన సందర్భాలు , చాలా ప్రాంతాలలో జరిగాయి . మరణించిన వారి కుటుంబాలకు లక్షరూపాయల చొప్పున ఎక్సగ్రేషియా ప్రకటించి ఆపద్భందువుగా వున్నారు.. సిఎం . రిలీఫ్ ఫండు నుంచి గాని, కేంద్రప్రభుత్వం కూడా ప్రధానమంత్రి నిధుల నుండి 50 వేల రూపాయలు విడుదల చేస్తారని చెప్పడం చాల సంతోషం .

మ. 1.10

అదే విధంగా, పూర్తిగా కూలిపోయిన ఇంటికి వెయ్యి రూపాయలు, పాక్షికంగా కూలిపోయిన ఇళ్లకి ఐదు వందల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని, 20 కేజీల బియ్యం ఇచ్చి కనీసం రెండు మూడు రోజులైన భోజనాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం చాలా అభినందించదగ్గది. ఈ రోజు హైదరాబాద్‌లో **గ్రేహౌండ్స్‌కి** సంబంధించిన సిబ్బంది చెట్లపైన ఉన్న వారిని, ఇతరత్రా కొట్టుకు పోతున్న వారిని ఆదుకోవడం జరిగింది. ***' బతుకు ఛిద్రం భాగ్యనగరం '*** అని పేపర్లలో హెడ్ లైన్స్‌లొ రావడం జరిగింది. అలాగే రాష్ట్రంలో కూడా విధ్వంసం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందిస్తూ, ప్రజలను కాపాడు తున్నది. ఈ ఘనత ఈ ప్రభుత్వందేనని మనవి చేస్తున్నాను. రాష్ట్రములో ఉన్న ప్రజా ప్రతినిధులు పార్టీలకతీతంగా, రాజకీయాలకతీతంగా తప్పక సహాయ సహకారాలను అందించి ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం ఉన్నది. ఒరిస్సా రాష్ట్రములో తుఫాను సంభవించినప్పుడు ఒక్క భారతదేశములోనే కాకుండా ప్రపంచ దేశాలలో కూడా స్పందన వచ్చింది. మన రాష్ట్ర ముఖ్యమంత్రి తొలుతగా స్పందించి ఒరిస్సా వారిని ఆదుకోవడం జరిగింది. వారికి ఆహారధాన్యాలు, బట్టలు తదితరాలు అందించడం జరిగింది. ఆ విధంగా వెంటనే స్పందించి ఇక్కడ కూడా అనేక చర్యలు ఆయన తీసుకోవడం

జరిగిందని తెలియజేస్తున్నాను. ప్రభుత్వ ధనం సద్వినియోగమయ్యే లా కృషి చేయాలి. స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ రాష్ట్రములోని తుఫాను బాధితులను ఆదుకోడానికి సహకరించాలని కోరుతున్నాను.

**శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు :-** అధ్యక్షా, గత మూడు రోజులుగా రాష్ట్రములో కురుస్తున్న భారీ వర్షాలకు 13 జిల్లాలలో ప్రజా జీవనం స్థంభించిపోయింది. రవాణా, కమ్యునికేషన్స్, పౌర సంబంధాలు లేకుండా పోయాయి. నల్గొండ జిల్లాలో రవాణా సౌకర్యాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. 22వ తేదీ అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాలవల్ల వెయ్యికి పైగా ఇళ్లలో 7 నుండి 9 ఫీట్స్ వరకు వర్షపు నీరు రావడం జరిగింది. దాదాపు 250 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. కోదాడ, నల్గొండ లోని చండూరు గ్రామంలో 8 మంది పిల్లలు, వృద్ధులు చనిపోయారు. 23వ తేదీన ముఖ్యమంత్రి గారు నల్గొండ జిల్లాలోని మిర్యాలగుడ, కోదాడ వస్తామని చెప్పారు. కానీ రాలేక పోయారు. ఇన్‌ఛార్జ్ మంత్రి గారు ఇతర జిల్లా శాసన సభ్యులు రావడం జరిగింది. ముఖ్యమంత్రి గారు 24వ తేదీ మిర్యాల గుడా వచ్చారు. మిర్యాల గుడా పట్టణంలో వేముల శ్రీనివాస్, మరో బాలుడు చనిపోవడం జరిగింది. అక్కడ విద్యుత్ సరఫరా నిలిపివేశారు. గతంలో ఇక్కడే 250 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫారమ్‌లు కాలిపోవడం జరిగింది. వీటికి ఆయిల్ లేక రీపేర్స్ చేయలేదు. మిర్యాలగుడా, కోదాడలలో 415 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫారమ్‌లు కాలిపోవడం జరిగింది. ఈవిషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి ప్రజలు,అధికారులు కుడా తీసుకువెళ్లడం జరిగింది. వీటికి వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరుతున్నాను. మిర్యాలగుడాలో ఎక్కువగా సిమెంట్ పరిశ్రమలు ఉన్నాయి. చిల్లకల్లు లో 100 ఎం.వి.ఎ. పవర్ ట్రాన్స్‌ఫారమ్‌లు కాలిపోవడం జరిగింది. వీటిని బాగు చేయకపోతే పరిశ్రమలకు, వ్యవసాయానికి నష్టం వచ్చేపరిస్థితి ఉంది. పరిస్థితి ఆందోళనకరంగా తయారౌతుందని తెలియజేస్తున్నాను. నా నియోజకవర్గం అయిన తుంగతుర్తి లో ఆత్మకూరు రోడ్డు తెగిపోవడం జరిగింది. 12 పంచాయితీ శాఖ రోడ్లు తెగిపోయాయి. రిలీఫ్ కమీషనర్‌కి ఎస్టిమేట్స్ పంపించారు. ఇప్పటికీ నిధులు ఇవ్వలేదు. మైనర్ ఇరిగేషన్ మంత్రిగార్కి కుడా చెప్పడం జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రములో భారీ వర్షాలురావడం వల్ల రాష్ట్రం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. గతంలొ రాష్ట్ర ప్రభుత్వం మూడు వందల మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది. వ్యవసాయ రంగంలోని వారు, చిన్న చిన్న వ్యాపారస్థులు, ఏ ఆధారం లేకుండా నష్ట పోవడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినా, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు స్పందించి సహాయక చర్యలను ముమ్మరంగా చేపడుతున్నందుకు అభినందిస్తున్నాను. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రేస్ పార్టీ వారు విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని బయట నిరాహార దీక్షలు చేస్తున్నారు. నేను వీరిని రిక్వెస్ట్ చేసేదేమంటే, ఈ రోజు రాష్ట్రములో ఉన్న పరిస్థితిని గమనించి తక్షణమే భారీ వర్షాల వల్ల నష్టపోయిన ప్రజలను ఆదుకోడానికి సహకరించాలని కోరుతున్నాను.

**శ్రీ పి. బాబూమోహన్ (అందోల్):- అధ్యక్షా,** నా నియోజకవర్గమైన ఆంథోల్ మెదక్ జిల్లాలో ఉంది. సింగూరు ప్రాజక్టుద్వారానే హైదరాబాద్‌కి మంచి నీరు అందించడం జరుగుతోంది. ఈ ప్రాజక్టు నిర్మాణం జరిగినప్పుడు, వందలాది మంది రైతులు భూములను కోల్పోయారు. ఈ ప్రాజక్టులోకి మహారాష్ట్రా నుండి ఇతర రాష్ట్రాల నుండి వర్షపు నీరు రావడం వల్ల దీని చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాలన్నీ ముంపునకు గురౌతున్నాయి. నేను క్రొత్తగా ఎం.ఎల్.ఎ. అయినప్పుడు ఇదే సభలో ఈ అంశం ప్రస్తావించడం జరిగింది. ముఖ్యమంత్రి గార్కి కూడా చెప్పడం జరిగింది. చాలా మంది మంత్రులు వచ్చి చూసి వెళ్లడం కూడా జరిగింది. మొన్న కురిసిన వర్షాల వల్ల 3 మండలాల్లోని 10 గ్రామాలు ముంపునకు గురైనాయి. ఇళ్లు కూలిపోయాయి. కొంత మంది చనిపోవడం జరిగింది.

మ. 1.20

కలెక్టరుగారు నష్టపరిహారం యిస్తామన్నారు. మా నియోజక వర్గంలో సింగూరు అనే ఊరు వుంది. అక్కడ ఒక చెరువు వుంది. ఆ చెరువు కట్ట నేషనల్ హైవేలో వుంది. నాందేడు నుంచి, నా నియోజకవర్గంలో ఈ కట్టమీదుగా వందలాది లారీలు వెడతాయి . అయితే ఈ కట్ట ఒక వైపు బాగుంది. మరోవైపు బాగులేదు. ఒకవైపు మూడుసార్లు డ్యామేజ్ అయింది. మొన్న కూడా అది డ్యామేజ్ అయితే , మరమ్మత్తు పనులు మొదలు పెట్టారు. ఇది నేషనల్ హైవేలో వుంది కనుక సంబంధిత అధికారులు వెంటనే

దీనిని బాగుచేయించవలసి వుంది. దీనికి ఫ్రంట్ సైడ్ రోడ్, బ్యాక్ సైడ్ పొలాలు వున్నాయి. దీనిని రివిట్‌మెంట్ చేసి, రోడ్డును బలహీనపడకుండా చేస్తే బాగుంటుంది. అందుకుగాను తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఇది చాలా పెద్ద ట్యాంకు. దీనిని ఆనుకొని, వైనుక వైపు కొన్ని వందల ఎకరాల పొలాలు వున్నాయి. ఇటువైపు ఇళ్లు వున్నాయి. ఈ చెరువుకట్టమీద నుంచి వందలాది లారీలు వెడతాయి. ఈ కట్ట ఇప్పటికే మూడుసార్లు డ్యామేజ్ అయింది. ఇప్పుడు మళ్లీ ఇది దెబ్బతిన్నట్లయితే, వందలాది జనాలు ప్రాణాలు కోల్పోవలసిన పరిస్థితి వుంది. కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి, కట్టను కట్టుదిట్టం చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నా నియోజక వర్గం సదాశివ పేటలో కొన్ని వందల ఎకరాల భూమి ముంపుకు గురి అయింది. ఇక్కడ వున్న ప్రజలకు పునరావాసం కల్పించేందుకు, తగు విధంగా నష్టపరిహారం చెల్లించేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

సింగూరు ఊర్లో ప్రతి సంవత్సరం వర్షాకాలం, చలికాలాలలో తేమ ఎక్కువ కావడం మూలంగా , తేళ్లు, పాములు, గండుచీమలు ఎక్కువగా రావడం జరుగుతుంది. వీటి మూలంగా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతుంటారు. చీమలు కుట్టడం వల్ల అక్కడి ప్రజల ముఖాలు వాచిపోయి, ఎవ్వరూ వారిని చూడలేని విధంగా వుంటారు. వీటి నివారణకు తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు , ఈ ఇబ్బందులను తీర్చడానికి గాను అక్కడ రూ. మూడు కోట్లను 3 సంవత్సరాల క్రితమే యివ్వడం జరిగింది. ఇంతవరకూ అధికారులు ఎట్టి చర్యలూ తీసుకోలేదు. కనుక ఈ విషయమై తగు చర్యలు తీసుకోవలసిందిగాను, అక్కడి ప్రజలను ఆదుకోవలసింది గాను కోరుతూ, నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ప్రేమ్ సింగ్ రాథోర్(మహరాజ్‌గంజ్) :- అధ్యక్షా, 30 సంవత్సరాల క్రితం హైదరాబాదులో ఎక్కువగా వర్షాలు వచ్చి, నష్టపోవడం జరిగింది. నా నియోజక వర్గంలోని గౌలిగూడా చమాన్ ప్రాంతంలో 20 ఇళ్ల గోడలు కూలిపోయాయి. ఇందుకు కొన్ని కీలక కారణాలు వున్నాయి. అక్కడ ఎన్.ఐ.ఎస్.లేన్ వుంది. దానిని క్లియర్ చేయమని , సుమారు 8 సంవత్సరాల నుంచి, పదేపదే చెపుతున్నప్పటికీ, ఇంతవరకూ అధికారులు ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. క్లీన్ చేయలేదు. క్లియర్ చేయలేదు. ఇదివరలో మళ్లీ చెప్పినప్పుడు ' మే ' నెలలో చేస్తామన్నారు. కానీ చేయలేదు. ఇది కూడా ముంపు అధికమవడానికి కారణమయింది.

రెండవ విషయం, మునిసిపల్ శాఖలో ఒక అడిషనల్ మేనేజర్ ఉన్నారు. చాలా బాధతో నేను ఆయన పేరును ఇక్కడ సభలో చెపుతున్నాను. అయ్యంగారనే అడిషనల్ మేనేజర్‌ను నేను కలిసి, కిషన్ గంజ్, గౌలిగూడా నాలా వద్ద రిపేరింగ్ చేయమని చెప్పడం జరిగింది. చేశారు. అయితే అక్కడ ప్రభుత్వ భూములను ఎన్‌క్రోచ్ చేశారని, నాతోబాటు వచ్చి చూసినట్లయితే పరిస్థితులు అవగాహన అవుతాయనీ, అయ్యంగార్‌తో నేను చెప్పాను. అయితే ఈ విషయమై అతనికి మూడు సార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, అతను ఈ విషయాన్ని పట్టించుకోలేదు. తరువాత అతను 'నేను ఏ ఎం.ఎల్.ఏతోనూ రాను, తిరగను అన్నారు. ఇప్పుడు ఈ గౌలిగూడా, దానితోబాటు ఉస్మాన్ గంజ్ వ్యాపార కూడళ్లు. అక్కడ సుమారు కోటి రూపాయల నష్టం జరిగింది. షుగర్, బెల్లం, బియ్యం వ్యాపారులు మొత్తం నష్టపోయారు. ఉస్మాన్ గంజ్‌లోని అన్ని షాపులలోకీ నీళ్లు వచ్చాయి. కిషన్ గంజ్‌లోని ఈ గార్బేజ్‌ని తీసి వుంటే ఆయా ప్రాంతాలలో అంత నీరు నిలచేది కాదు. అలాగే ఉస్మాన్ గంజ్, ఎన్.ఐ.ఎస్ లైన్ క్లియర్ చేసి వుంటే ఇళ్లకు అంత ఎక్కువ నష్టం వాటిల్లేది కాదు. అయ్యంగార్ గారితో మేము ఈ విషయమై ఫిర్యాదు చేసి, మాతో వచ్చి చూడమన్నప్పుడు ఆయన రానని చెప్పడం చాలా బాధాకరమైన విషయం . అధికారులకు ఎం.ఎల్.ఏ . ల పట్ల గౌరవం వుండాలి . ఈ విషయాన్ని తమ దృష్టికి తెస్తున్నాను. నేను చెప్పిన విషయాలపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని, ఈ దెబ్బతిన్న ప్రాంతాల ప్రజలకు తగు సదుపాయాలు కల్పించాలని కోరుతూ, నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రెడ్డి సత్యనారాయణ(మాడుగుల):- అధ్యక్షా, ఇటీవల సంభవించిన ప్రకృతి వైపరీత్యాలకు అందరం విచారిస్తున్నాము. మొన్నటి వరకు కరువుతోను, అతివృష్టి, అనావృష్టులతోనూ ఆంధ్ర ప్రదేశ్ బాధపడుతున్నది . మన ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి అనేక విధాల, సత్వర చర్యలు తీసుకోవడం జరిగింది. ఆయన ఘనతను భారత దేశం మొత్తం మెచ్చుకుంటోంది. నాడు ఒరిస్సాలో ముప్పు సంభవించినప్పుడు, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కన్నా ముందు, మన ముఖ్యమంత్రిగారు స్పందించి , హుటాహుటిన అక్కడకు వెళ్లి వారిని ఆదుకొన్నారు. ఎన్నో ప్రాణాలను కాపాడారు. ఈనాడు కూడా ఆయన స్పందించి సత్వర చర్యలు తీసుకున్నారు. దురదృష్టవశాత్తూ, కొన్ని రాజకీయ పార్టీలు శవ రాజకీయాలు చేస్తున్నాయి.' ముందుగా ఎందుకు తెలుసుకోలేక పోయారు ? ఇలా ఎందుకు జరిగింది ' అంటున్నారు. రాత్రి పూట మన ముఖ్యమంత్రిగారు, అధికారులు అందరూ కష్టపడుతూ వుంటే, ఊరికే కూర్చుని ఉచిత సలహాలు యిచ్చే స్థితికి దిగజారడం చాలా విచారకరమైన విషయం. ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో రాకుండా వుండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వాతావరణాన్ని తెలుసుకునేందుకు లేటెస్ట్ ఎక్విప్‌మెంట్‌ను ఉపయోగించాలి. వాటి ద్వారా ఈ వాతావరణ పరిస్థితులు రెండు, మూడు రోజుల ముందుగా మనకు తెలిసినట్లయితే , ఆయా ప్రాంతాలలోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి అవకాశం వుంటుంది. విశాఖపట్నం జిల్లాలో కుండపోతగా వర్షం కురవడం జరిగింది. రహదారులు, ఇళ్లు, చెరువులు, కుంటలు నిండిపోయాయి. పాఠశాలలు అన్నీ కూడా అపారమైన నష్టానికి గురయ్యాయి. అందుచేత ప్రభుత్వం వెంటనే స్పందించి నా నియోజక వర్గంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు తగు విధంగా సదుపాయాలు కలుగజేయాలని కోరుతూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు, ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ రెడ్డి:-అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రంలో 13 జిల్లాలు వరదలకు గురి అయ్యాయి. మా జిల్లాలో ఇంతవరకూ వరదలు లేవు. మాకు తుంగభద్ర నుండి ఓవర్ ఫ్లో అవుతున్న ఒకటిన్నర, రెండు లక్షల క్యూసెక్స్ నీటిని వదులు తున్నారని తెలిసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా యిప్పుడు ఈ విధంగా నీరు వదలబడుతోంది. ఇది ప్రమాదం అవుతుందా? ప్రభుత్వం ఈ విషయంలో, ఈ సందర్భంలో ఎటువంటి చర్యలు తీసుకోబోతోంది? ఆ ప్రాంత ఎం .ఎల్.ఏ . గారు ఈ విషయమై ఇప్పుడే తెలియజేశారు. తుంగ భద్ర నదీ తీరంలో నా నియోజక వర్గానికి చెందినవి 20, 30 గ్రామాలు వున్నాయి. మరి వీటికి ప్రమాదం ఉందా? ప్రభుత్వం ఈవిషయమై సత్వర చర్యలు తీసుకుని, వాళ్లను ప్రమాదం నుంచి కాపాడాలని, ఆయా తీరప్రాంతాల నుంచి ఖాళీ చేయించాలని కోరుతున్నాను.

డా. జి. ఉమ(తెనాలి) :- అధ్యక్షా, రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల 13 జిల్లాలు వరద తాకిడికి గురయ్యాయి. అపార ఆస్తి నష్టం కలిగింది. ప్రత్యక్షంగా కనిపించే నష్టాలతోబాటు, పరోక్షంగానూ కొన్ని నష్టాలు జరిగాయి. జనజీవనం స్తంభించిపోవడం, ఇళ్లు, రోడ్లు , రవాణా, కమ్యూనికేషన్సు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బ తిన్నాయి. గుంటూరు జిల్లాలో రైతులు బాగా నష్టపోయారు. వేలాది ఎకరాల పంట నష్టపోయారు.

మ.1.30

ఈ రోజు రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. ఒక గ్రామం నుంచి ఇంకొ గ్రామానికి పోవడానికి కూడా వీలులేని పరిస్థితి ఏర్పడింది. మా తెనాలి పట్టణంలో మురుగు నీరు పొర్లి వీధులోకి, ఇళ్లలోకి పోయి ప్రజలందరూ నివసిస్తున్న పరిస్థితి చూసి చాలా బాధపడ్డాను. దీనివల్ల ఆరోగ్యంపై తీవ్ర చాలా ప్రభావం ఉంటుంది. వర్షం నిలచిపోయిన ప్పటికి ఇంటి కప్పుకూలి ఒక వ్యక్తి మరణించడం కూడా జరిగింది. ప్రభుత్వ యంత్రాంగం ముందుకు వచ్చి ప్రజలకు సహాయం అందిస్తునందుకు నేను అభినందిస్తున్నాను. సంబందిత గ్రామాలలోని వేలాది మంది ప్రజలు ఆకలి బాధను అనుభవిస్తున్నారు.ఈ నరకయాతన చూస్తే నాకు బాధాకరంగా వున్నది. ప్రభుత్వం ప్రకటించిన రిలీఫ్ కార్యక్రమాలలో మధ్యవర్తులు లాభం చెందాలని ఎంతో మంది ఆలోచిస్తూవుంటారు. అటువంటి దానికి ఆస్కారం ఇవ్వకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకొంటుందని నేను

భావిస్తున్నాను. ఈ రోజు రాజకీయాలకు అతీతంగా ప్రతిపక్షనాయకులు, రాష్ట్రప్రజానీకం, ప్రభుత్వం చేపడుతున్నటువంటి కార్యక్రమాలు అన్నింటిలోను సహాయసహ కారాలు అందించాలని కోరుతూ మీరు నాకు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి రామారావు(చీరాల): అధ్యక్షా, హైదరాబాదు నగరంతోబాటు రాష్ట్రంలో పడిన భారీ వర్షాల మూలంగా వచ్చినటువంటి వరదల వల్ల ప్రాణ, ఆస్థి నష్టం జరగడం చాలా బాధాకరం .రాష్ట్రంలో తుఫానులు, వరదలు వచ్చినప్పుడు వెంటనే స్పందించి ప్రజలకు అండగా ఉండడం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్ర చరిత్రలోనే ఒక నూతన ఒరవడి ప్రారంభమైనది. ఇప్పుడు హైదరాబాదు నగరంలోనే కాక అనేక ప్రాంతాలలో హెలీకాప్టర్ల ద్వారా సహాయం అందించడం, ప్రాణాలు రక్షించడం వంటి కార్యక్రమాలను చేపట్టి ప్రజలను ఆదుకొంటున్న విషయాలను నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆల్టర్‌నేటివ్ ఇయర్సు వరదలు, తుఫానులు రావడం ఆస్థి, ప్రాణ నష్టాలు జరుగుతున్నాయి. వరదలు, తుఫానులు వచ్చినప్పుడు కొన్ని కామన్ అంశాలను గుర్తించవలసిన అవసరం వుంది. స్టేటు హైవేస్, నేషనల్ హైవేస్ కాని మనం ఒకసారి గమనిస్తే లో లయింగ్ కాజ్‌వేస్ ఉన్నాయి. ప్రతిసారి కూడా ఉధృతమైన వరదలు రాకపోయినా ఒక మోస్తరు వర్షం వచ్చినా కూడా చాలా చోట్ల వాహనాలు ఆగిపోయి అసౌకర్యం కల్గుతుంది. చిన్న చిన్న వరదలకు కూడా సైకిల్, స్కూటర్ల మీద పోయేవాళ్ళకి బ్రిడ్జి ఎక్కడ వుందో అర్ధం కాక వరదల్లో కొట్టుకుపోయిన పరిస్థితులు చాలా సార్లు జరుగుతున్నాయి. కొన్ని వందల కోట్ల రూపాయలు రహదారుల నిర్మాణానికి ఉపయోగిస్తున్నాము. ప్రతి సంవత్సరం వరదలు వచ్చినప్పుడు ఇబ్బంది కల్గించే లో లయింగ్ కాజ్‌వేస్ 50 నుంచి 100 దాకా ఉంటాయి . వాటిని ఐడింటిఫై చేసి పెద్ద ఎత్తున అసౌకర్యాన్ని నివారించగలిగే పరిస్థితులు ఉన్నాయి. దాదపు గా 100 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ప్రతి సంవత్సరం కలిగే ఇబ్బందులను ఎవాయిడ్ చేయడానికి అవకాశం ఉంటుంది. లోలయింగ్ కాజ్‌వేస్ మీద వరదలు వచ్చినప్పుడు దాటి వెళ్లవచ్చును అనే ఉద్దేశ్యంతోటి వెళితే చిన్నచిన్న వాహనాలు బస్సులు కూడా కొట్టుకు పోయిన సందర్భాలు ఉన్నాయి. కడప, కర్నూలు, గుంటూరు జిల్లాలో లో లయింగ్ కాజ్‌వేస్ మీద ముందుకు వెళ్ల వచ్చునని వెళితే కొట్టుకు పోయిన పరిస్థితి మీరు గమనించారు. ఆర్ అండ్ బి సి.ఇ. ద్వారా లోలయింగ్ కాజ్‌వేస్‌ను ఐడింటిఫై చేయించి బ్రిడ్జీలు నిర్మాణం చేయాలని నేను ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. మా ప్రకాశం జిల్లాలో అనేక మీడియం ట్యాంక్సు ఉన్నాయి. కడప జిల్లాలో నీరు వదిలితే నెల్లూరు జిల్లాకు రావడం అక్కడ నీరు వదిలితే మోపాడు, రాళ్లపాడు రిజర్వాయర్లకు వస్తాయి. కమ్యునికేషన్ వ్యవస్థ సరిగా లేని కారణం చేత గత రెండు సంవత్సరాల క్రితం రిజర్వాయర్లు బ్రీచ్ అయిపోయి వందల మంది చనిపోవడం జరిగింది. చాలా ఆస్థి నష్టం, పంట నష్టం కూడా జరిగింది. చైన్ ఆఫ్ ట్యాంక్సు మీద ఎస్.సి. లేకపోతే ఇ .ఇ.ని పెట్టి కమ్యునికేషన్ వ్యవస్థ ద్వారా నీరు వదలినప్పుడు ముందుగా తెలియచేసినట్లయితే పెద్ద ప్రమాదాన్ని నివారించడానికి అవకాశం ఉంటుందని తెలియచేస్తున్నాను. ప్రకాశం జిల్లాలో చీరాల,బాపట్ల, పర్చూరు నియోజక వర్గాలలో చాలా వరుసగా మెయిన్ డ్రైన్సు ఉన్నాయి. నల్లమడ,రొంపేరు, ఆలేరు, పర్చూరివాగు, కప్పలవాగు ఇవి అన్నీ మెయిన్ డ్రైన్సు . నల్లమడ డ్రైన్ గుంటూరు జిల్లాలో ఎగువ ప్రాంతం వినుకొండ, నర్సరావుపేట నుంచి వరద నీటిని , అదే విధంగా నాగార్జునసాగర్ ఆయకట్టు నుంచి వచ్చినటువంటి మురుగు నీటిని మొత్తం సముద్రం లోకి తీసుకొని వెడుతుంటుంది. అది చాలా పెద్ద డ్రైన్. చాలా కాలంగా మరమత్తులు లేని కారణంగా భారీ వర్షాలు పడినప్పుడు ప్రతిసారి అది బ్రీచ్ అవడం ఆ వరద నీటికి మా చీరాల పట్టణం మునిపోవడం జరుగుతోంది. 1997లో వరదలు వచ్చినప్పుడు ఈ విషయం మీద అసెంబ్లీలో చర్చిండం జరిగింది. ఆ నాటి మేజర్ ఇరిగేషన్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ప్రకాశం జిల్లాలో ఉన్నటువంటి డ్రైన్సు మీద ఒక ఎక్స్‌పర్టు కమిటీని వేసి నివేదిక ఇవ్వమని చెప్పడం జరిగింది. ఆ నివేదిక 6 నెలల క్రితం ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ఆ నివేదిక మీద ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తిరిగి మరల వరదలు వచ్చాయి. ప్రభుత్వం వెంటనే నివేదికలోని అంశాలను పరిశీలించి డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపర్చాలని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.ఈ 2, 3 సార్లు వర్షాలు పడటంవల్ల మూడు సార్లు నార్లు పోయాయి. రైతుల దగ్గర విత్తనాలు లేవు. సీడ్ కార్పొరేషన్ ద్వారా మా రైతులకు సబ్సిడితో

నిత్తనాలు సరఫరా చేయాలని చెప్పి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

మ.1.40

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మొన్నటివరకు కరువుతో బాధపడుతున్న రాష్ట్రం పూర్తిగా కోలుకోకముందే ఇప్పుడు వరదలు ఉపద్రవంలా వచాయి. ఇంచుమించు రాష్ట్రంలో ఉన్న పలు ప్రదేశాలు వరదముంపుకు గురై చాలా చోట్ల చెరువులకు గండ్లుపడటం, రోడ్లుతెగిపోవటంవంటి సంఘటనలన్నీ జరిగాయి. అందుకనే గత మూడు రోజులుగా ముఖ్యమంత్రిగారు, మంత్రులు, అధికారులు, శాసనసభ్యులు కూడా ఈ కార్యక్రమాలన్నీ పర్యవేక్షిస్తున్నారు. మన హౌస్ మొదలైనప్పటినుండి నిమిషానికి ఒక ఇన్ఫర్మేషన్ రావటం, ఆ ఇన్ఫర్మేషన్ అప్ డేట్ చేసుకోవటం, దానికి అటెండ్ కావటం చేస్తున్నాము. ఆవిధంగా అన్ని ప్రదేశాల్లో ఎలర్ట్‌చేశాం. ముఖ్యమంత్రిగారు, హోంమంత్రిగారు కూడా అర్జంట్‌గా వెళ్లటం జరిగింది, అంతా వాచ్ చేస్తున్నాము. ఫ్లడ్ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఎక్కడ ఏ కార్యక్రమాలు చేపట్టాలి , రిలీఫ్ కార్యక్రమాలు ఏవిధంగా చేయాలి, వాటర్ సప్లై ఏవిధంగా చేయాలి మొదలగు విషయాలు కన్‌సిడరేషన్‌లో పెట్టుకుని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయటం జరుగుతోంది. రాత్రింబవళ్లు అధికారులు, అనధికారులు వీటిమీద శ్రద్ధ వహిస్తున్నారు. మొదట్లో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ అన్ని విషయాలు చెప్పారు. గత రోజుల్లో ఏవిధంగా జరిగింది, ఈరోజు ఏవిధంగా జరుగుతుంది చెప్పారు. నేను ఇప్పుడు వాటన్నింటి జోలికి పోదలచుకోలేదు.

రవీంద్రనాథరెడ్డిగారు మాట్లాడుతూ తుంగ భద్రలోకి నీరు ఎక్కువగా వస్తు న్న విషయం చెప్పారు. ఈ విషయం పర్యవేక్షించటానికి కర్నూలు జిల్లా కలెక్టర్‌ను, మిగిలిన జిల్లా అధికారులందరినీ ఎలర్ట్ చేశాము, వారు ఎలర్ట్‌గా ఉన్నారు. దాదాపు 75,000 క్యూసెక్కుల వాటర్ విడుదలచేయటం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని 'కుటుకనూర్' విలేజ్ నుంచి ప్రజలను ఎవాక్యుయేట్ చేయటం జరిగింది. కర్నూలులోని 'కౌతాలం' మండలంలోని ఒక విలేజ్ నుంచి కూడా జనాన్ని ఎవాక్యుయేట్ చేయటం జరిగింది. ఆవిధంగా ఎప్పటికప్పుడు పరిస్థితులు సమీక్షిస్తున్నాము. అధికారులందరూ ఎలర్ట్‌గా ఉన్నారు. జిల్లాకు సంబంధించిన మంత్రిగారు కూడా అక్కడ ఉన్నారు. ఎప్పటికప్పుడు ఇన్ఫర్మేషన్ తెప్పిస్తున్నాము. సంబంధిత ఎమ్.ఆర్.ఓ.లు, వి.ఎ.ఓ.లు కూడా ఎప్పటికప్పుడు స్పాట్‌లోనే పర్యవేక్షిస్తున్నారు. కోస్టల్ బెల్ట్‌లో విపరీతంగా వర్షాలు పడ్డాయి. నాకు తెలిసినంతవరకు, మనందరకు తెలిసినంతవరకు ప్రతి సంవత్సరం ఫ్లడ్స్ ఒకటి, రెండు జిల్లాల్లో వస్తాయి. అయితే ఇప్పుడు రాష్ట్రం మొత్తం భారీవర్షాలుపడి విపరీతంగా డామేజస్ జరిగిన సందర్భంలో, శాసనసభలో ఆ విషయమై చర్చ జరుగుతున్నప్పుడు ప్రధాన ప్రతిపక్షం సభలో లేకపోవటం దురదృష్టకరం. ఇప్పుడు మన శాసనసభలో ఇంత ప్రధానమైన సమస్య మీద చర్చ జరుగుతోంది. సైమల్‌టేనియస్‌గా అక్కడ రిలీఫ్ యాక్టివిటీస్ జరుగుతున్నాయి. మంత్రులు, ఎమ్.ఎల్.ఎ.లు ఏమిజరుగుతుందో ఏమోనన్న భయాందోళనలతో ఉన్నటువంటి సందర్భంలో శాసనసభలో జరుగుతున్న ఈ చర్చలో వారు పాల్గొనకపోవటం చాలా దురదృష్టకరం.

గౌరవసభ్యులు మరికొన్ని ప్రధాన సమస్యలగురించి చెప్పారు. క్రాప్ ఇన్సూరెన్స్‌గురించి చెప్పారు. క్రాప్ ఇన్సూరెన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పథకం. దాంట్లో కొన్ని లోపాలు ఉన్న మాట వాస్తవమే. ఈ లోపాలన్నీ సరిచేయటానికి కేంద్రప్రభుత్వంతో మాట్లాడతాము. హెల్త్ క్యాంప్స్‌గురించి కొంతమంది సభ్యులు చెప్పారు. ఇప్పటికే హెల్త్ టీమ్స్ అన్నీ పెట్టాము. అవసరమైతే ఇతర జిల్లాలనుండి కావలసిన డాక్టర్లను, నర్సింగ్ స్టాఫ్‌ను తీసుకువచ్చి హెల్త్ క్యాంప్స్ పెట్టమని చెప్పాము. మంచినీరు ఏవిధంగానూ పొల్యూట్ అవ్వకుండా అవసరమైన చర్యలు తీసుకుంటాము. శానిటేషన్ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నాము. హౌసెస్ డ్యామేజ్‌గురించి చెప్పారు. ఈరోజే ఎవాల్యుయేషన్ మొదలుపెట్టాము. ఎవాల్యుయేషన్ కార్యక్రమం పూర్తవగానే ఎన్ని హౌసెస్ కంప్లీట్‌గా డ్యామేజ్ అయ్యాయో, ఎన్ని హౌసెస్ పార్షియల్‌గా డ్యామేజ్ అయ్యాయో ఐడెంటిఫై

చేస్తాము. ఇంతకుముందే ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఎన్ని హౌసెస్ డ్యామేజ్ అయితే అన్ని శాంక్షన్ చేయటానికి ప్రభుత్వానికి ఏవిధమైన అభ్యంతరం లేదని చెప్పటం జరిగింది. ఇప్పటికి ఎన్ని హౌసెస్ డ్యామేజ్ అయ్యాయో తేలలేదు. ఎవాల్యుయేషన్ పూర్తయిన తరువాత తెలుస్తుంది కాబట్టి దాని ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. లోన్స్ రీషెడ్యూల్‌మెంట్ చేయమన్నారు. క్రాప్ ఇన్స్యూరెన్స్, లోన్స్ రీషెడ్యూల్‌మెంట్ ఇవన్నీ కూడా తరువాత చేసే కార్యక్రమాలు. ఎక్కడైతే క్రాప్ డ్యామేజ్ అయిందో అక్కడ ఆ క్రాప్‌ను ఐడెంటిఫై చేసి దాని ప్రకారం రీషెడ్యూల్‌మెంట్ కొరకు తగిన చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఈ విషయమై కేంద్రానికి ఒక రిపోర్ట్ పంపించదలచుకున్నాము. ప్రస్తుతం కేంద్రానికి తాత్కాలికంగా ఒక రిపోర్ట్ పంపుతున్నాము. ఫైనల్ రిపోర్ట్ పంపేప్పుడు ఎంత నష్టపోయామనేది తెలియచేసి ఆ నష్టాన్ని తిరిగి రాబట్టుకునేట్లు చేయాలని ఈ సభ ద్వారా నేను కోరుతున్నాను.

గత ఎక్స్‌పీరియన్స్‌తో చూస్తే కరువువల్ల రూ.2000 కోట్లు నష్టం జరిగిందంటే కేవలం కేంద్రంనుండి రూ.75 కోట్లు ఇచ్చారు. నష్టం భారీగా ఉంటుంది. ఆ మేరకు ఎస్టిమేట్స్ వెళ్లినప్పటికీ కేంద్రం పరిపూర్ణంగా ఆ నష్టాన్ని భర్తీచేయటంలేదు. కేంద్ర మంత్రిగారు కూడా వచ్చారు, వారు కూడా స్వయంగా ఇన్స్‌పెక్ట్ చేశారు. కేంద్ర మంత్రిగారు ఇక్కడకు రావటం సంతోషకరం. వారు పర్యవేక్షించటమే కాకుండా జరిగిన నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన ఎస్టిమేషన్స్ ఇచ్చిన తరువాత, రిపోర్ట్ కేంద్రానికి పంపిన తరువాత తగినటువంటి రీతిలో ఆదుకోవలసిన అవసరం ఉంది. ఎందుచేతనంటే ఇంతపెద్ద కెలామిటి వచ్చిన తరువాత కేంద్రం కూడా కొంత భారం భరించాలి. చాలామంది సభ్యులు సలహాలు ఇచ్చారు. అవన్నీ నోట్ చేసుకుంటున్నాము. ఎప్పటికప్పుడు సమస్య సీరియస్‌నెస్ పెరిగిపోతోంది, కనుక ముందుగా మనం ఆలోచించవలసినది టెంపరరీ రిలీఫ్ గురించే. ఫుడ్, వాటర్ సప్లై, హెల్త్ క్యాంప్స్‌గురించి ఆలోచిస్తున్నాము. అందుకొరకు ఎంత డబ్బు ఖర్చు అయినప్పటికీ భరించటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. లాంగ్ టర్మ్ ఇష్యూస్ ఏవిధంగా టేకప్ చేయాలనేది భవిష్యత్తులో ఆలోచిద్దాము. అందుకు అవసరమైన ఆలోచన చేస్తాము.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ కేంద్రం స్పందించాలని, మేము ఇంత కావాలని అడుగుతుంటే కేంద్రం స్పందించి అడిగిన మొత్తం ఇవ్వటంలేదని చెబుతున్నారు. మొత్తం అడిగినంత ఇవ్వటం గతంలో ఎప్పుడూ జరగలేదు. ఇప్పుడు కూడా మనం అడగటంలో తప్పులేదు. ఇది నేషనల్ కెలామిటి క్రింద డిక్లేర్‌చేస్తే తప్ప మనం అడిగినంత డబ్బు వారు ఇవ్వరు. కనుక మాన్యువల్ ఏదైతే ఉందో అందులో మార్పుచేయాలి. నేషనల్ కెలామిటి క్రింద దీనిని డిక్లేర్‌చేయాలంటే అన్ని రాష్ట్రాలనుండి పాజిటివ్ ప్రపోజల్స్ కేంద్రానికి వెళ్లాలి. అన్ని రాష్ట్రాలు సమన్వయంతో కేంద్రం మీద ఒత్తిడి తీసుకువచ్చినట్లయితే ఇది జరుగుతుంది. అప్పుడు మనకు జరిగిన నష్టాన్ని అంతటిని కేంద్రం భరిస్తుంది. గతంలో కూడా ఎన్నోసార్లు ఇటువంటి పరిస్థితులు ఎదుర్కొన్నప్పుడు మనం దానిని నేషనల్ కెలామిటిగా డిక్లేర్‌చేయమని అడగటం జరిగింది, కేంద్రప్రభుత్వం ఒప్పుకోలేదు. భారతదేశంలో ప్రతి సంవత్సరం కొన్ని రాష్ట్రాలు కరువుకు గురైతే, కొన్ని రాష్ట్రాలు అతివృష్టికి గురవుతున్నాయి. అంతా పరిగణనలోకి తీసుకుంటే కేంద్రం లక్షల కోట్ల రూపాయలు రాష్ట్రాలకు ఇవ్వవలసి వస్తుంది. దానిని కూడా గమనంలోకి తీసుకుని మనం కేంద్రానికి ఏమి సిఫారసు చేయాలనేది ఆలోచించాలి.

ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ మోడరేట్ రెయిన్స్, హెవీ రెయిన్స్ గురించి చెప్పారు. 1.3 సెంటి మీటర్స్ వర్షపాతం నమోదైతే మోడరేట్ రెయిన్స్ అని, 6 సెంటిమీటర్స్ మరియు అంతకంటే ఎక్కువ వర్షపాతం నమోదైతే హెవీ రెయిన్స్ అంటారని చెప్పారు. 24 సెంటి మీటర్స్ వర్షపాతం నమోదైతే దానిని ఏమంటారో వారు చెప్పలేకపోయారు. ఇండియన్ మెటి రియెలాజికల్ డిపార్ట్‌మెంట్ వచ్చే వాతావరణంగురించి ఎలర్ట్‌చేసి సూచనలు ఇస్తుంది. అది సరైన పద్ధతిలో సూచనలు ఇవ్వటంలేదు, మిగతా రాష్ట్రాలతో మరియు దేశాలతో పోలిస్తే ఇది చాలా వెనుకబడి ఉందని అంటున్నారు. మెటిరియెలాజికల్ డిపార్ట్‌మెంట్‌ను మోడ్రనైజ్ చేయాల్సిన అవసరం ఉంది కనుక కేంద్రప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుంది, వారికి కావాల్సిన ఎక్విప్‌మెంట్ ఇతర

దేశాలనుండి దిగుమతి చేసుకోవటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా లెటర్ వ్రాస్తుందా?

ము 1.50

ఇక మూడవ విషయమేమంటే, ఎక్కడైతే వర్షం వల్ల నష్టం జరిగిందో వాటిని ఇమ్మీడియేట్‌గా అంచనా వేస్తామన్నారు. లేటెస్ట్ అంచనాలు కూడా వుంటాయి. కొన్ని ఇళ్లు తడిసిపోయి, కూలిపోకుండా నిలబడి వుంటాయి, అయితే అవి ఎప్పుడైనా కూలిపోవడానికి సిద్ధంగా వుంటాయి. తడిసి కూలిపోకుండా వున్న ఇళ్లన్నీ కూడా ఒక వారం రోజుల తర్వాత కూలిపోయే అవకాశం వుంది, వీటి సంఖ్య ముందు కూలిపోయిన వాటికంటె రెండింతలు వుంటుంది. కావున అటువంటి వాటిని కూడా పరిగణలోకి తీసుకుని అంచనా వేసే యోచన ప్రభుత్వం చేస్తుందా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె.హరీశ్వరరెడ్డి(పరిగి):- అధ్యక్షా, గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల వల్ల రంగారెడ్డి, హైదరాబాదు లతోబాటు మరో 13 జిల్లాల్లో చాలా నష్టం జరిగింది. నేను మీద్వారా ప్రభుత్వానికి ఒక రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ అసెంబ్లీ సమావేశాలను నాలుగురోజుల పాటు వాయిదా వేసినట్లయితే, వర్షాల వల్ల నష్టపోయిన ప్రాంతాల్లో ప్రభుత్వం చేపడుతున్న సహాయ కార్యక్రమాలను ప్రజాప్రతినిధులమైన మేము మానీటర్ చేయడానికి అవకాశం వుంటుంది. మేమంతా ఇక్కడ వున్నాం, ఇక్కడ కూడా కొంత మంది మాట్లాడి తమతమ నియోజకవర్గాలకు వెళ్లిపోతున్నారు. అసెంబ్లీ జరుగుతున్నట్లుగా లేదు. వర్షాల వల్ల నష్టం జరిగిన ప్రాంతాల్లో ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు సక్రమంగా అమలు జరగాలంటే తప్పకుండా ప్రజాప్రతినిధులుండాలి. అక్కడ ప్రస్తుతం ప్రజాప్రతినిధులు లేరు. అధికారులు కూడా సరిగా చేయలేకపోతున్నారు, రాష్ట్ర వ్యాప్తంగా వారు తిరుగుతున్నారు. కావున ఈ శాసన సభా సమావేశాలకు నాలుగు రోజులు సెలవులిస్తే, అక్కడికి మేము వెళ్లి రిలీఫ్ వర్క్సును మానీటర్ చేయడానికి అవకాశం వుంటుంది.

గౌరవ సభ్యులు ఇంతకుముందు మాట్లాడుతూ, చాలా విషయాలు చెప్పారు. గత 60 సంవత్సరాలనుంచి కనీవినీ ఎరుగని రీతిలో ఒక్క రోజులోనే హైదరాబాదులో భారీ వర్షం పడడం వల్ల నగరంలో నష్టం జరగడమే గాకుండా ప్రక్కన వున్న రంగారెడ్డి జిల్లాలో కుంటలు తెగిపోయాయి, రోడ్లు పాడైయ్యాయి, బస్సులు తిరగడానికి వీలు లేకుండా పోయింది, చాలా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడింది. దీని గురించి మనమంతా ఆలోచించవలసిన అవసరం వుంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం చేపడుతున్న సహాయ కార్యక్రమాలు సరిగా అమలవుతున్నాయా? లేదా అనే విషయాన్ని ప్రజాప్రతినిధులు పర్యవేక్షణ చేయవలసిన అవసరం వుంది. సభలో ఎంతమంది ఉన్నారో, ఏవిధంగా నడుస్తున్నదో మీరు కూడా చూస్తున్నారు. శాసనసభకు నాలుగు రోజులపాటు సెలవులిస్తే మేము కూడా మా నియోజవర్గాలకు వెళ్లి ప్రభుత్వం చేపట్టే సహాయ కార్యక్రమాల్లో పాల్గొనడానికి అవకాశం వుంటుంది. కావున ప్రభుత్వం ఈ విషయంలో స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, రవీంద్రనాథ్‌రెడ్డిగారు మాట్లాడుతూ, కొన్ని టెక్నికాలిటీస్ గురించి చెప్పారు. టెక్నికాలిటీస్ గురించి మాట్లాడడానికి ఇది సమయం కాదు. టెంపొరరీ రిలీఫ్సును కూడా చాలా సీరియస్‌గా టేకప్ చేస్తున్నాం, అన్ని విధాలుగా అలెర్ట్‌గా వున్నాము. అందుచేత టెక్నికాలిటీస్ గురించి తరువాత పరిశీలించి, కేంద్రంతో మాట్లాడవలసింది కేంద్రంతో మాట్లాడతాం, రాష్ట్ర ప్రభుత్వం చేయవలసింది రాష్ట్ర ప్రభుత్వం వారు చేస్తారని మనవి చేస్తున్నాను.

హరీశ్వరరెడ్డిగారు మాట్లాడుతూ, శాసనసభ సమావేశాల వాయిదా గురించి అడిగారు. రేపు ఎలాగూ సెలవు, మీరు మీ నియోజకవర్గాలకు వెళ్లవచ్చు. బడ్జెట్ సమావేశాలు చాలా ముఖ్యమైనవి, మనకు ఇంకా చాలా బిజినెస్ వుంది. ఫర్‌దర్‌గా అవసరమైతే బి.ఎ.సి .ఆలోచిస్తుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

MADAM SPEAKER :- Now the House is adjourned to meet again at 8.30 A.M. on Monday i.e. 28th August, 2000 .

(The House then adjourned at 1.56 P.M. to meet again at 8.30 AM on Monday i.e. 28th August,2000)

***